*Issued 20—7—1956.*

2 2 AUG 1956
LEGISLATURE

# ANDHRA LEGISLATIVE ASSEMBLY

## DEBATES

# OFFICIAL REPORT

### TUESDAY, 19TH JULY 1955

### VOLUME III - No. 2

*CONTENTS*

| | | Pages. |
|---|---|---|
| I. | Questions and Answers | 103-127 |
| II. | Adjournment Motions: | |
| | (i) Re: Failure of water supply under Sayanna Channel in Palakonda Taluk. | 128 |
| | (ii) Re: Refund of water rates under Kurnool-Cuddapah Canal Localisation Scheme. | 129 |
| III. | Request for Half-hour debate on Kuppuswami Committee Report. | 129 |
| IV. | Announcements Re: | |
| | (i) Constitution of Committee on Public Accounts. | 129 |
| | (ii) Constitution of Committee of Privileges. | 130 |
| | (iii) Constitution of House Committee. | 131 |
| | (iv) Election of two persons to be Members of the Board of Industries (Andhra). | 131 |
| | (v) Election of a Member to the State Library Committee. | [illegible] |
| V. | Motion under Rule 22 of the Assembly Rules. | [illegible] |
| VI. | Budget for the year 1955-56 Voting of Demands for Grants (contd.) Demand No. I—Land Revenue. | [illegible] |

# THE ANDHRA LEGISLATIVE ASSEMBLY.

Tuesday, 19th July, 1955.

The House met in the Assembly Hall, Kurnool at eleven of the clock, Mr. Speaker (The Hon. Sri R. Lakshminarasimham Dora) in the Chair.

## I. QESTIONS AND ANSWERS.

## STARRED QUESTIONS.

*Sale of Forest Produce.*

164-

* 643. Q: Sri P. GOPALAKRISHNA REDDI :— (Put by Sri P. Ranga Reddi) Will the Hon the Chief Minister be pleased to State

(a) the system followed by the Government for the sale of forest produce including timber and firewood and

(b) the amount realised by the Government by sales of forest produce in the State during the years 1953-54 and 1954-55.

The Hon. Sri B. GOPALA REDDI :—

(a) The various systems followed by the Government for the sale of forest produce including timber and firewood are ,—

(1) by sale in open auction on specified dates and at specified places after wide publicity:

(2) by calling for tenders, and

(3) by negotiated sale, the prices of which are approved by Government based on adequate reasons given by the Chief Conservator of Forests.

(b) *1953-54 :—*

| | Rs. |
|---|---|
| Second 6 months, i.e. 1-10-53 to 31- 3-54 | 19,41,425-5-0 |
| *1954-55* :— | 38,82,106-4-1 |

Sri P. RANGA REDDI :— Public auction వేయడం ఒకటి, tenders system ఒకటి, negotiation ఒకటి అని చెప్పినారు. ఇందులో ఏది యిష్టమయితే అది అనుసరిస్తారా లేకపోతే public auction వేసి అది వీలు కాకపోతే tenders పిలిచి అది వీలుకాకపోతే negotiate చేస్తారా?

The Hon. Sri B GOPALA REDDI.— Co-operative Societyలు అటువంటివాటి విషయంలో negotiate చేస్తారు, చిన్నచిన్నవాట్లకు మాత్రమే. లేకపోతే auction వేయడమో లేక tender పిలువడమో జరుగుతుంది

Sri R. B. RAMAKRISHNA RAJU — చిత్తూరు జిల్లాలో యీ forest produce ను యిదివరకున్న జమీందారు వేలం వేసినపుడు 48 వేల రూపాయలు వచ్చిందనీ యిప్పుడు చిన్న చిన్న lots గా వేలం వేస్తే 6 వేలు వసూలు వచ్చిందని వింటున్నాం. దానిగురించి గవర్నమెంటువారికి ఏమయినా information వచ్చిందా? ఏమిచేయదలచుకొన్నారు?

The Hon. Sri B GOPALA REDDI·— తీవ్రమయిన పోటీవున్నపుడు ఎక్కువ రావడం, లేనపుడు తక్కువ రావడం, జరుగుతుంది ప్రత్యేకంగా యీ విషయంలో నాకు యేమీ తెలియదు.

Sri R. B RAMAKRISHNA RAJU.—తీవ్రమయిన పోటీవిషయం కాదండీ చిన్నచిన్న lots గా వేస్తే competition మరుగుగా ఉండదు ఆదాయం యిప్పటికే complete గా రాకుండాపుంది తగ్గిపోయింది అని నేను విన్నాను. దానినిగురించి ఏమయినా గవర్నమెంటువారు విచారిస్తారా?

The Hon. Sri B GOPALA REDDI:- నాకు తెలియదు. తప్పకుండా విచారిస్తాం.

Sri S VEMAYYA ·— ముఖ్య మంత్రిగారు చెప్పడంలో ఆఖరు preference ను cooparative societies కు ఇస్తాం అని తెలిపిచ్చారు. అట్లా కాకుండా లేబరు కూపు కాంట్రాక్టు సొసయిటీలకు ముఖ్యంగా preference యిచ్చేదానికి ప్రభుత్వం పూనుకుంటుందా ?

The Hon. Sri B. GOPALA REDDI ·— నేను చెప్పిందికూడా అదే. అటువంటి సొసయిటీలుంటే వాటికిస్తాం లేదమప్పుడు auction వేయడం, tenders పిలవడం చేస్తాం.

Sri C. V. SURYANARAYANA RAJU — ఈ auction వేయడంలో ఒక షెడ్యూలు fix up చేశారా ? అంతకుమించి ఎక్కువ వసూలుచేస్తే మాపుచేయడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తూందా ?

The Hon. Sri B. GOPALA REDDI :— అది తప్పకుండా చేస్తాం.

Sri P. KODANDARAMAYYA:–ఈ system వల్ల రైతులకు చిన్న చిన్న వర్తకులకు చాల నష్టం వస్తున్నది. పూర్వంలాగ చీట్లుయిచ్చి మామూలుగా చిన్నవర్తకులు, ప్రజలు పుచ్చుకోడానికి అవకాశంవుండే విధానం కూడా దీంటో ఆలోచిసారా

The Hon. Sri B. GOPALA REDDI:— ఆలోచిస్తాం.

Sri M. NAGI REDDI — వంటచెరుకు విషయంలో ఆ పరిసర గ్రామాలలో వున్నటువంటి పేదప్రజలకు, వ్యవసాయ కూలీలకు నెత్తిమోపులు తెచ్చుకోడానికి ప్రభుత్వం అవకాశం యిస్తుందా ?

The Hon. Sri B. GOPALA REDDI:—అది చాలా చిక్కుఅయిన ప్రశ్న అది అడవిని సంరక్షించవలసిన విషయం. అటువంటిది లేనపుడు కొన్ని చోట్లమాత్రం యిస్తాం.

Sri P. VENKATASUBBAYYA :— ఈ unreserved forestsలో తంగేడుచెక్క చర్మకారకుల కుపయోగపడుతుంది. అది వారికి ఉచితంగా యిచ్చే ఏర్పాటు చేస్తారా ?

The Hon. B. GOPALA REDDI :— అట్లేమీ ద్రవ్యం పోగొట్టుకోకుండా వుంటే నష్టంరాకుండావుంటే చూస్తాం.

Sri B SANKARAIAH :— సంప్రదింపులద్వారా యిచ్చేది కేవలం సొసయిటీలకేనని మంత్రిగారు చెప్పారు వ్యక్తులకుకూడా యివ్వడం కొన్నిచోట్ల జరిగింది అట్లాకాకుండా specific గా సొసయిటీలకు మాత్రం యివ్వాలని రూల్సు మార్చే ప్రయత్నం చేస్తారా ?

The Hon Sri B GOPALA REDDI — చెట్ల విధానాన్ని కూడా ఫారెస్టు డిమాండు పై చర్చలో చెప్పవచ్చు ఆ విధానాన్ని మనం అప్పుడు విచారించుకుంటాం

Sri S BRAHMAYYA — భద్రాచలం, కూనవరం ప్రాంతంలో Auction లో యివ్వబడిన అడవులు పర్మిట్లు రద్దుచేయబడినట్లు తెలిసినది. అది Chief Conservator of Forests ను సంప్రదించి చేశారా ? లేకపోతే ఎందుచేత రద్దుచేయబడిందో తెలుసుకోగోరుచున్నాను.

The Hon Sri B GOPALA REDDI —Chief Conservator of Forests ను సంప్రదించే చేసివుంటారు

Sri PRAGADA KOTAIAH — అధ్యక్షా, ఈ కూపులు అమ్మడంలో సహకార సంఘాలకు ప్రత్యేకవసతి కల్పిస్తున్నాం అని చెప్పారు అందుకోసం ఒక సంఘం నిర్మాణంచేసి ఆ సంఘానికి కూపు యివ్వకుండా వ్యక్తులకు యిస్తున్నటువంటి సందర్భాన్ని ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువస్తే అధికారులపై చర్యతీసుకుంటారా ?

The Hon Sri B GOPALA REDDI — రూల్సుకు వ్యతిరేకంగా ఏ ఉద్యోగస్తులు వర్తించి నప్పటికీ అది ప్రభుత్వానికి తెలిసినపుడు చర్య తీసుకోడానికి ప్రయత్నిస్తూనేవున్నాం చర్య తీసుకోడానికి సిద్ధంగావున్నాం

Sri P GUNNAYYA — అధ్యక్షా, జమీందారీలో వుండేటప్పుడు monopoly contract అనేది వుండేది ప్రభుత్వం ఈ అడవులన్నీ తీసుకొని monopoly contract లేకుండా ప్రయత్నం చేస్తారా? Monopoly contract అంటే గుత్తగా ఆ ప్రదేశం అంతా ఒకడే చేయడంవల్ల చాల యిబ్బందులు కలుగుతున్నాయి ఆ యిబ్బందులను తొలగించడానికి ప్రయత్నం చేస్తారా ?

The Hon Sri B. GOPALA REDDI —ఇబ్బందులు లేకుండా చేయడానికి ప్రయత్నం చేస్తాం

Sri P. RAJAGOPALA NAIDU —ప్రభుత్వం తీసుకున్న జమీందారీ అడవులలో ఎండుకట్టెలు తెచ్చుకోడానికి permission యివ్వడం లేదు. చిక్కుగావున్నది. రెండోది యేమిటంటే అక్కడున్నటువంటి కుమ్మర్లకు ఆవం కాల్చుకోడానికి యిబ్బందిగా వున్నది పర్మిషను యివ్వమని ముఖ్యమంత్రి శెలవు యిస్తారా ?

The Hon Sri B. GOPALA REDDI :— ఇంతకు ముందు జమీందారీ గ్రామాల్లో అడవులలో సంప్రదాయంగా వంటచెరకు తెచ్చుకునే పద్ధతి ఒకటివున్నది. సాంప్రదాయం వున్నచోట యింతకుముందు మాదిరిగానే యివ్వడానికి అవకాశం వుంటుంది.

Sri R. B. RAMAKRISHNA RAJU — సంప్రదాయాలే వున్నచోట్ల అట్లా యిస్తామని చెప్పారు సాంప్రదాయం వున్నచోటకూడా ఏంట చెరకు తెచ్చుకోడానికి అభ్యంతరం పెట్టడం జరుగుతున్న విషయం గవర్నమెంటు గమనిస్తారా?

The Hon Sri B. GOPALA REDDI — సాంప్రదాయం నిచోట వున్నచోట ఏదో పరిశీలన చేయవలసి వుంటుంది

Sri M. R APPA RAO — కూతినీడు ఫారెస్టులో ఉంచి పర్మిషను యివ్వడం లేదు దాని గురించి విచారిస్తారా?

The Hon Sri B. GOPALA REDDI.—అది మొన్నటనే మనవిచేశాను తరువాత డిపార్టుమెంటు విషయంలో ఏ రకంగా చేస్తే అడవులు సంరక్షించబడతాయో అదికూడా విచారిస్తాం

Sri V VISWESWARA RAO.—లోగడనే పశువులను మేపుకోనివ్వడం, గొర్రెలను మేపుకోనివ్వడం, కట్టె కంప తీసుకోనివ్వడం లేదు ఇక ముందయినా శ్రద్ధ తీసుకొని రైతులకు వీళ్లు కలిగిస్తారా ?

The Hon. Sri B. GOPALA REDDI — ప్రత్యేకమైన ప్రశ్న వేసే వివరాలు చెబుతాను.

Sri G. RAMI REDDI :—ఇటీవలనే merge అయిన states లో Forest Act ప్రకారం reserve line ఏర్పాటు చేయడంలో ఇబ్బంది కరంగా line ఏర్పాటు చేస్తున్నారు. దానినిగురించి చర్య తీసుకుని లైనులు సవరిస్తారా అని అడుగుతున్నాను?

The Hon Sri B. GOPALA REDDI :— రైతులకు, అడవులకు ఇబ్బంది లేకుండా అన్ని విధములైన ప్రయత్నాలు చేస్తున్నాం.

*District Munsiff Court at Sattenapalli.*

165—

* 597. Q · Sri G. RAMASWAMI REDDI .—Will the Hon. the Deputy Chief Minister be pleased to State :

(a) Whether there is any proposal to have a District Munsiff Court at Sattenapalli in Guntur District and

(b) If so, when ?

The Hon. Sri N. SANJEEVA REDDI :—

(a) No.

(b) Does not arise.

Sri G. RAMASWAMI REDDI:—అధ్యక్షా, అక్కడ ప్రత్యేకంగా మునసబు కోర్టును నెలకొల్పవలసిన అవసరం వున్నదా లేదా అనేది ప్రభుత్వానికి తెలియదా ?

The Hon. Sri N. SANJEEVA REDDI :- ప్రభుత్వం ఈ విషయాలు ఆలోచించి 56 వ సంవత్సరంలో అవసరం లేదని

Sri VAVILALA GOPALAKRISHNAYYA:— ఇపుడు గుంటూరులో additional కోర్టులు అని రెండు ఉన్నాయి, ఇప్పుడు ఉన్నది కాకుండాను అందులో దాదాపుగా సత్తెనపల్లి కేసులే ఉంటున్నాయి అక్కడ ఆ అడిషనల్ కోర్టుకు చోటులేకుండా జిల్లా కోర్టులో అవస్థ పడుతున్నారు కేసులు అన్ని సత్తెనపల్లెవే కాబట్టి సత్తెనపల్లెకే ఒక కోర్టు ఏర్పాటుచేస్తే బాగాఉంటుంది ఆ విషయాన్ని గమనిస్తారా అని మనవిచేస్తున్నాను

The Hon. Sri N. SANJEEVA REDDI —సత్తెనపల్లి సభ్యులైనటువంటి వారికి ఈ అభిప్రాయం సబబుగ ఉండవచ్చును కాని ప్రభుత్వము, హైకోర్టు ఈ విషయాలను గురించి ముందు ఆలోచించినాయి ఇపుడు మాత్రం ఆలోచనలో లేదని చెప్పాను ఇక మీదట ఆలోచించుటకు ఆక్షేపణ ఏమీ ఉండదు

Sri M BAPAIAH CHOWDARY —అధ్యక్షా, ఇప్పుడు సత్తెనపల్లెలో కోర్టు పెట్టవలసినదిగ జిల్లా జడ్జి నుంచి గాని హైకోర్టు నుంచి గాని ప్రభుత్వానికి శిఫార్సు వచ్చిందా?

The Hon. Sri N. SANJEEVA REDDI :—లేదు

*Ceramic Factory at Gudur.*

166—

* 475 Q. Sri P. GOPALAKRISHNA REDDI :—Will the Hon. the Minister for Planning and Industries be pleased to state the monthly expenditure of Ceramic Factory at Gudur and whether it is working on profit or loss now ?

The Hon. Sri K. VENKATA RAO .—

The average monthly expenditure of the Government Ceramic Factory Gudur is Rs. 9137/-. The factory is working at a profit.

Sri P RANGA REDDI :— ఈ గూడూరు సిరామిక్ ఫ్యాక్టరీని అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా? ఈ అభివృద్ధి వలన ఇంకా ఎంత అధికంగా లాభం వస్తుందని ప్రభుత్వం అనుకొంటుందో మనవిచేస్తారా?

The Hon Sri K. VENKATA RAO :— ఇప్పుడు గనుక అభివృద్ధి చేయకపోతే ఇకమీద లాభం ఉండదని ఆ ప్రయత్నం తలపెట్టాము

Sri K. V. S. PADMANABHA RAJU .—అధ్యక్షా, ఇప్పుడు ఈ ఫాక్టరీకి అనుబంధంగా కాలేజి ఏదైనా ఉందా? ఉంటే ఎంతమంది స్టూడెంట్సు ఉన్నారు? ఏ ఏ కోర్సులు చెబుతున్నారు?

The Hon. Sri K. VENKATA RAO :— ఇది ప్రొడక్షన్ సెంటరు. ప్రతి ప్రొడక్షను సెంటరులో కాలేజి పెట్టితే చాలబాధగా ఉంటుంది. అందువల్ల సిరామిక్ ఫాక్టరీలో ట్రైయినింగు మాత్రమే ఉన్నది. 10-15 మందిని ట్రెయినింగు చేస్తున్నాము పొడుగునా కూడ.

Sri R. B. RAMAKRISHNA RAJU :—ఈ ఫాక్టరీని ఉంచిన దాది ఇంతవరకు ఎప్పుడెప్పుడు, ఎంతెంత లాభం వచ్చింది చెప్పగలరా?

The Hon. Sri K. VENKATA RAO —

30-9-53 కు రూ 2169- 3-0
30-3-54 కు ,, 1314- 5 0
30-9-54 కు ,, 3769-11-0

31-3-55 కు ఇంకా ఆడిటు రిపోర్టు రాలేదు వచ్చినతరువాత ప్రశ్న వేస్తే మళ్లీ వారికి చెబుతాను

Sri S VEMAYYA — మంత్రిగారు 9 వేలకు పైగా monthly average ఖర్చు అవుతుందని చెప్పారు దానిలో establishment కు ఎంత ఖర్చు అవుతుంది తదితర ఖర్చులు ఎంత ?

The Hon Sri K. VENKATA RAO :— Establishment ఎంత ఉందో? హరిజనులు ఎందరు ఉన్నారో మళ్ళీ ప్రశ్న వేసినపుడు చెప్పుతాను

Sri M R APPA RAO — వాటిని manage చేయడానికి local కమిటీలు ఏమైనా ఉన్నాయా? లేక Industries Department వారు manage చేస్తారా?

The Hon. Sri K. VENKATA RAO — వచ్చే లాభంపోదు ఇంత సలహాలు పనికిరావు వీటికి వాటిని అభివృద్ధిచేసే సూచనలకై కమిటీ వేస్తే వేయ వచ్చును గాని నిత్యనైమిత్తికాలకు కమిటీలు అనవసరం

Sri PRAGADA KOTAIAH — అధ్యక్షా, గూడూరు ఫాక్టరీ వస్తువు లను చివరకు మన ప్రభుత్వం వారే తమ అవసరాలకు కొనడంలేదే, ఇతర ప్రజలు ఏలా కొంటారండి ?

The Hon. Sri K VENKATA RAO — చాల వరకు కొంటున్నాము ఒక చోట కొనకపోతే మిగతాచోట్ల కొనవలసినదిగ మా department లకు చెప్పాము.

Sri C. SUBBARAYUDU — అక్కడ నెలసరి ఉత్పత్తి ఎంత ఉంది ? Gross profit యొక్క percentage ఏమాత్రం ఉంటుంది ?

The Hon Sri K. VENKATA RAO —హఠాత్తుగ చెప్పడానికి నేను Mathematics లో fail అయ్యేవాణ్ణి తరువాతచెబుతాను

Sri P. VENKATASUBBAYYA — Ceramic factory ని కేవ లం శిక్షణాలయంగా పరిగణిస్తున్నారా ? వ్యాపార సంస్థగ పరిగణిస్తున్నారా? వ్యాపారసంస్థగ పరిగణిస్తే వచ్చేలాభం తక్కువ కాబట్టి దీనిని ఏమైనా lease కు ఇవ్వడానికి ప్రయత్నిస్తారా ?

The Hon. Sri K. VENKATA RAO.— లాభంవచ్చే సంస్థను lease కు ఇచ్చుకోవడం అనవసరమైన విషయం వడ్డీ తీర్చుకొని ఇంత లాభం వస్తుంటే వారికి ఎందుకు బాధో నాకు తెలియడంలేదు ఇంకా ఎక్కువ చేసి ఎక్కువ మందికి పని కల్పించాలని ప్రయత్నం చేస్తున్నాం. ఇక్కడ శిక్షణ కూడ కొద్ది పాటుఉంది.

Sri D. KONDAYYA CHOWDARY — విదేశాలనుంచివచ్చే పింగాణి [illegible] దేశంనుంచి వచ్చే పింగాణి కొంచెము quality తక్కువగ ఉంది. దానిని [illegible] చేయడానికి ఏదైనా పథకం లేదా?

The Hon. Sri K. VENKATA RAO :— దీనిలో తయారు అయ్యే sanitary-ware విదేశాల నుంచి వచ్చేదాని కన్న బాగా ఉందని northners వాండ్లు ఇచ్చిన ఆర్డరులకు సప్లై చేయలేక ఉన్నాము. అందుకోసం దీనిని extend చేసే యత్నం జరుగుతోంది

Sri N. VENKATAIAH .— ఆ institutionలో training అయిన students కు ఎక్కడ ఉద్యోగాలు చూపించుచున్నారు?

The Hon Sri K. VENKATA RAO — స్కూలులో pass అయిన వారందరికి Guarantee గా ఉద్యోగాలు చూపిస్తే ఈ Government కు ఉన్న ఆదాయం సరిపోదు ఎక్కడనుంచి అయినా సంపాదించు కోవాలి ఈ విష యంలో అక్కడ ఉన్నవారు ఎవరైనా స్వయంగా పెట్టుకో దలచుకుంటే గవర్న మెంటు సహాయం ఇస్తుంది ఇదివరకు కొంతమందికి ఇచ్చింది. ముందు ఇవ్వడానికి అభ్యంతరం ఉండదు.

Sri N. VENKATAIAH .- కొద్ది మందికైనా ఉద్యోగ అవకాశాలు మన ఆంధ్రరాష్ట్రంలో ఉన్నవా ?

The Hon Sri K. VENKATA RAO - ప్రశ్న నాకు అర్థం కాలేదు.

Sri N VENKATAIAH :— Training అయిన వాండ్లందరికి కాక పోయినా కొంతమందికైనా ఉద్యోగ అవకాశాలు ఉన్నాయా ?

The Hon. Sri K. VENKATA RAO - ఇప్పుడుఉత్పత్తిని ఎక్కువ చేయడంవల్ల కొంతమందికి అక్కడే పని దొరుకుతుంది తరువాత ఒక factory నెల్లూరులో ఉంది, భీమడోలులోనో, ఎక్కడో ఉన్నట్లు జ్ఞాపకం, ఇంకా నాలుగైదు చోట్లఉన్నాయి పాసైన వాండ్లకు ఇప్పటివరకుచోటు దొరుకుతున్నది.

Sri PRAGADA KOTAIAH - అధ్యక్షా, ఇప్పుడు ఈ factory లో ఎంత మందికి పనిచూపించు చున్నారు ? తరువాత ఇందులో ప్రధాన ఉద్యోగులు రాష్ట్రంలో కానివారు ఎవరైనా ఉన్నారా ? అలాంటి వారిని తీసివేసేదానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా ?

The Hon. Sri K. VENKATA RAO - ఇప్పుడున్న ఉద్యోగస్తులం దరు ఈ రాష్ట్రంవారే 16 అణాల తెలుగువారే

Sri T. JALAYYA :- Production జాస్తిచేసి లాభం ఎక్కువ వచ్చే పద్ధతి అవలంబించెదరా ?

The Hon. Sri K. VENKATA RAO .— ఎన్ని మాట్లు చెప్పినా జాలయ్యగారికి లాభంతప్ప మరివేరే ఏమి కలలోకూడ వచ్చేటట్లులేదు.

*Cases examined by Chemical Examiner.*

167-

* 166. Q : Sri S. VEMAYYA : Will the Hon. the Minister for Planning and Industries be pleased to state the number of cases examined by the Chemical Examiner (a) human poisoning cases; and (b) animal poisoning cases for the year ending 1954 ?

The Hon. Sri K. VENKATA RAO :—During the year 1954, 302 cases of human poisoning and 13 cases of animal poisoning were examined by the Chemical Examiner.

Sri S. VEMAYYA :— ఇప్పుడు ఈ కెమికల్ examination ఎక్కడ జరుగుతుంది ? మద్రాసులో జరుగుతుందా లేక ఆంధ్రరాష్ట్రంలో జరుగుతుందా? మద్రాసులో ఇంకా జరుగుతూ ఉన్నట్లైతే, ఆంధ్ర రాష్ట్రంలో అటువంటి laboratory ని పెట్టుకొని కేసులు త్వరగా జరిపే దానికి ప్రభుత్వం పూను కొంటుందా ?

The Hon. Sri K VENKATA RAO :— కేసులు త్వరగానే జరుగు తున్నాయి పోలీసు కేసులు ఎక్కువ అక్కడికి వెళ్ళుతాయి రెండో విషయం ఏమంటే ఇప్పటి వరకు ఆంధ్ర Act 60వ సెక్షను క్రింద మద్రాసులో చేయించు కునే హక్కుఉంది ఇపుడు Visakhapatnam లో తిరిగి chemical examiners నుorganize చేయడంకోసం special ఆఫీసరును వేశాము వాండ్లకు staff కూడsanction అయింది. అచిరకాలంలోనే అలాంటిది మనకు కూడా తయారుఅవుటకు సిద్ధంగాఉంది.

*Supply of electricity in rural areas for agricultural purposes :*

**168.-**

* 437. Q: Sri R. B. RAMAKRISHNA RAJU:— Will the Hon. the Minister for Electricity and Social Welfare be pleased to state :

(a) whether the Government are aware that there is a great and universal demand for immediate supply of electricity in rural areas for agricultural purposes,

(b) whether the Government propose to take up immediately the question of extending the supply lines all over the State, and

(c) whether the Government propose to extend the lines now under construction from Puttur to Karvetnagar and Nagari to Pallipat, further west up to Devalampet and Pathagunta?

The Hon. Sri G. LATCHANNA —

(a) The answer is in the affirmative.

(b) The Government are avowed to a policy of intensive rural electrification which includes supply for agricultural purposes. They have already sanctioned after formation of the Andhra State schemes spread over the State, the total cost of which amounts to Rs. 4.60 crores, for extension of supply of electricity to places where supply is feasible and remunerative.

(c) Extension of supply to Devalampet and Pathagunta is programmed to be investigated during 1955-56 and will be taken up for execution if found remunerative according to the accepted standards on investigation.

Sri R. B. RAMAKRISHNA RAJU :- ఇప్పుడు కార్వేటి నగరం, పళ్ళిపట్టు రెండు గ్రామాలకు lighting మాత్రం ఇవ్వవలెనని గవర్నమెంటువారి పథకం. దాని చుట్టుప్రక్కలఉండే agricultural lands కు కూడా ఈ సంవత్సరం ఇవ్వడానికి ఏమైనా ప్రయత్నం చేస్తారా?

The Hon. Sri G. LATCHANNA :- ఇప్పుడు investigation అవుతున్నది, మరొక ప్రశ్న వేస్తే వివరాలు చెపుతాను.

Sri A. C. SUBBA REDDI :- Electricity రైతులకు ఇవ్వడంలో ఏమైనా priority ఉన్నదా ?

The Hon. Sri G. LATCHANNA :- గ్రామీణ ప్రాంతాలకు electricity supply చేయడంలో priority విధానాన్ని ప్రభుత్వము ఏర్పడిన వెంటనే తీర్మానించడం, ప్రకటించడం కూడ జరిగింది

Sri P. GOPALU REDDI:- Composite Madras State లో sanction కాబడినటువంటి స్కీములు ఈ నాటికిన్ని 1955-56 స్కీములలో కూడ చేర్చక పోవడానికి కారణాలు చెప్పగలరా ?

The Hon. Sri G. LATCHANNA :- ఆ స్కీముల వివరాలు గౌరవ సభ్యులు తెలియజేస్తే విచారిస్తాను.

Sri P. SRIRAMULU :- ఈ rural electricity schemes sanction అయి 2, 3 సంవత్సరములైనప్పటికీకూడ, కెండర్లు పంచినందువల్ల వారు త్వరగా కార్యక్రమాన్ని సాగించలేదు. కనుక ప్రభుత్వము వెంటనే departmental గా వీటిని execute చేయించడానికి చర్యలు తీసుకుంటారా?

The Hon. Sri G. LATCHANNA :-Sanction అయిన స్కీములు అక్కడక్కడ అమలుకు రాలేదని generalగా అడిగితే సమాధానంచెప్పడంకష్టము. అటువంటిదేదైనా ఉంటే గౌరవసభ్యులు ఉత్తరము వ్రాస్తే తప్పకుండా విచారించి సమాధానం చెప్పతాను.

Sri Ch. S. R. V. P. MURTY RAJU :- Sanction అయిన స్కీములు సాగు అయిపోయిన తరువాత గాని వాటిని అమలుపరచడంలేదు దీనివల్ల రైతులకు చాలా నష్టము వస్తుంది కాబట్టి ఈ నెలాఖరులో sanction అయిన స్కీములన్నీ కూడ పూర్తిచేయడానికి ప్రభుత్వము ప్రయత్నంచేస్తుందా ?

The Hon. Sri G. LATCHANNA :- Sanction అయిన స్కీములన్నీ కూడా అమలులో పెట్టాలనే ప్రభుత్వము తమ బడ్జెటులో grant పెంచిందనే విషయము సభ్యులందరికి తెలిసినవిషయమే. Sanction అయిన స్కీములన్నీ ఈ ఏడాదిలోనే అమలుపెట్టాలని ప్రభుత్వము ప్రయత్నిస్తున్నది.

Sri P. RAMACHARLU :- వ్యవసాయదారులకు ఇచ్చినటువంటిదానికి horse powerకు ఇంత minimum charges అని రూ 50, 70లు పెట్టారు. ఇది చాలా ఎక్కువగా ఉన్నది. తగ్గించేదానికి ప్రభుత్వము ప్రయత్నంచేస్తారా?

The Hon. Sri G. LATCHANNA :- ఇదివేరే ప్రశ్న. *The matter is sub judice.*

Sri N. VENKAIAH – Sanction అయిన స్కీములను వెంటనే ప్రారంభించడానికి ఆటంకములు ఏమి ?

The Hon Sri G LATCHANNA – స్థంభాలురావాలి వస్తున్నాయి, అవి వచ్చినవెంటనే స్కీములు ప్రారంభిస్తాము.

Sri B SANKARAIAH ·– విద్యుచ్ఛక్తిని వ్యవసాయానికి రాష్ట్రమంతటాsupply చేస్తామని అన్నారు ఇంతవరకు estimate అయి పెండింగులోవున్న స్కీములు ఎన్ని ? అవి తొందరగా sanction చేస్తారా ?

The Hon Sri G. LATCHANNA .– వేరేప్రశ్న వేస్తే, వివరాలు చెప్పుతాను.

Sri R. NATHAMUNI REDDI –ప్రస్తుతము గవర్నమెంటు area లో యీ plans ఉన్నాయి లైసెన్సీ ఏరియాలో ఉండేవాళ్ళకు ఈ plans ఏమీ లేవు. కనుక వారికి ఏమి వసతి కలుగజేస్తారు ?

Sri G. LATCHANNA ·– ఈ లైసెన్సీ area లను కూడా ప్రభుత్వము స్వాధీనం చేయదలచుకొన్నదని ఇదివరకే మనవిచేశాను

Sri R. NATHAMUNI REDDI – గవర్నమెంటు areas లో ఉండే వాళ్ళకు, plans, extension schemes అని పథకాలు తయారుచేశారు. అవి తీసుకున్న తరువాత లైసెన్సీ areas లో ఉండేవాళ్ళకు ఏమైనా అటువంటి పథకం ఏర్పాటు చేస్తారా ?

The Hon. Sri G. LATCHANNA .— తప్పకుండా వారికి కూడ ఉంటుంది.

Sri T JALAYYA – రేటు విషయమై దావాలో ఉన్నదన్నారు· గవర్నమెంటు గనుక ఒక నిర్ధారణకు వచ్చినట్లైతే దావాలు పెట్టకుండా గవర్నమెంటుకు ప్లీడరు ఖర్చులు కూడ లేకుండా పోతాయిగదా ?

The Hon. Sri G LATCHANNA –గవర్నమెంటు నిర్ధారణకు వచ్చిన విషయం తెలియజేయడానికి దావా అడ్డుగా ఉన్నదండీ.

Sri P. BAPAYYA – కృష్ణాజిల్లాలో తిరువూరు తాలూకాలో electricity scheme sanction చేయబడింది కాని దాంట్లో విస్సన్నపేట ఫిర్కా లేదన్నారు దానికి ప్రత్యేకంగా స్కీములు తయారు చేయడానికి ప్రయత్నం జరుగుతుందా ?

The Hon Sri G. LATCHANNA –ఇప్పుడు చిత్తూరు జిల్లాకు సంబంధించిన ప్రశ్న గురించి మాట్లాడు తున్నాము. దానికి వేరే ప్రశ్న వేస్తే చెప్పుతాను.

Sri N.C.SESHADRI·–రాష్ట్రమంతటా కూడ విద్యుచ్ఛక్తి సరఫరా చేసే ప్రయత్నంలో ఉన్నది ప్రభుత్వమని అని చెప్పారు అయితే ప్రతి తాలూకాలోను well potentialities gather చేసి ఎక్కడైతే ఈ lift irrigation కు వీలు ఉన్నదో అక్కడ ఈ స్కీములు అమలు జరిపినా remunerative గా ఉంటుంది. కాబట్టి అటువంటి స్థలాలకు preference ఇచ్చేందుకు ప్రయత్నం చేస్తారా?

The Hon Sri G LATCHANNA – ఈ well-irrigated areas కు preference ఇచ్చేపద్ధతి ఇదివరకే ప్రభుత్వము అమలులో పెట్టి ఉన్నది ఇప్పుడు dry areas కు preference ఇవ్వడం మంచిదనే ఆలోచనకు ప్రభుత్వము వచ్చినది. ఆసంగతి ఇదివరకే మనవి చేశాను

Sri P NARASIMHAPPA RAO – అధ్యక్షా, 1950 లో pass చేసిన schemes ఇప్పటి వరకు అమలు పరచలేదు అంటే ఆ గవర్నమెంటు చేసిన policy ని ఈ గవర్నమెంటు మారుస్తున్నదా ? లేక ముందు ఉన్న దాన్ని pass చేసి అమలు జరుపుతారా ?

Sri R. B. RAMAKRISHNA RAJU — I want a clarification on the '*sub judice*' business that is going on So far as I know, there is a writ in the High Court contesting the right of the Government to enhance the rates of electricity charges. Whether the Government are prepared to go back to the old rates is the question we are putting If the Government are prepared to go back to the old rates, I don't think the question of '*sub judice*' will stand We are not questioning the right as such of the Government to enhance the rates. The only question in the High Court is whether the Government have a right to enhance the rates in the face of the agreements entered into.

The Hon. Sri B. GOPALA REDDI :—If they are not !

Sri R. B. RAMAKRISHNA RAJU :— Then, the Government can say that they are not prepared If the Government are not prepared to go back to the old rates, no doubt the Government are entitled to argue that matter in the High Court Here the Government can tell us whether they are prepared to go back to the old rates.

The Hon Sri B GOPALA REDDI — If we say we are prepared to go back to the old rates, it may prejudice the case that is pending before the High Court. That is what we are afraid of.

Mr SPEAKER — That is the Government's opinion. We cannot help it.

Sri R B. RAMAKRISHNA RAJU — If they are prepared to go back to the old rates, where is the question of 'prejudice' ?

The Hon Sri G LATCHANNA :— పాలసీలో ఏమి మార్పులేదు. ఈ electricity ని ఇవ్వడంలో మెట్టప్రాంతాలకు priority ఇవ్వవలెనని తప్ప మరేమి మార్పులేదు

The Hon Sri B GOPALA REDDI :— We may not be prepared to go back entirely to the old rates, if we want to go half way, that may prejudice the case, that means the Government themselves are admitting that they are prepared to go back.

Sri P. SUNDARAYYA — అధ్యక్షా, ఇప్పుడు కోర్టులోని వివాదం గురించి కోర్టుచేసిన నిర్ణయాన్నిగురించి దాని మంచిచెడ్డలు గురించి చర్చించడంలేదు రేట్లు విపరీతంగా ఎక్కువచేశారు దానివల్ల ప్రజలకు ఇబ్బంది కలుగుతున్నది కనుక వాటిని తగ్గిస్తారా లేక పూర్తిగామానివేస్తారా లేదా అని అడుగుతున్నాము దీనికి సమాధానం చెప్పడంలో కోర్టు వ్యవహారం తీసుకురావలసిన పనిలేదు

Mr SPEAKER — The Government says that it will prejudice their case.

Sri P. SUNDARAYYA :— దీనికి సమాధానంచెప్పడంలో అనవసరంగా కోర్టును తీసుకురావలసిన పనిలేదని చెప్పాను.

The Hon. Sri G. LATCHANNA .– సభ్యులు కొంత పక్కదారి వెళ్ళుతున్నట్లు తోస్తున్నది. అసలుప్రశ్న చిత్తూరుజిల్లాలో electricity supply గురించి ఉన్నది.

Mr. SPEAKER - కాదండీ, Electrification in rural areas అని ఉన్నది.

The Hon. Sri G. LATCHANNA·—ఇది genaral గా electricity supply చేసేదానికి సంబంధించిన విషయంగాని రేట్లకు సంబంధించింది కాదు.

*Leaving of certain porambokes to the Village Panchayats.*

169.–

*325. Q: Sri VAVILALA GOPALAKRISHNAYYA:—Will the Hon. the Minister for Local Administration and Prohibition be pleased to state:

(a) Whether it is a fact that certain porambokes were left to the village Panchayat, and

(b) If so, why the village officials are collecting penalties and credit them to the Government account instead of Panchayat accounts?

The Hon. Sri A. B. NAGESWARA RAO :—

(a) The attention of the Member is invited to Section 60 of Madras Village Panchayats Act, 1950.

(b) Government have no information in the matter.

Sri VAVILALA GOPALAKRISHNAYYA :—గ్రామాలలో పోరంబోకులు యిచ్చిన వారివద్ద నుంచి శిస్తు వసూళ్ళు చేయబోయేటప్పుడు, పంచాయితీ బోర్డు వారు వసూలు చేసేహక్కు ప్రభుత్వానిదని, డబ్బు వసూలు చేస్తామని అంటున్నారు. రివెన్యూ వారికి యిచ్చిన యీ హక్కు పంచాయితీ వారికి transfer చేసినట్లుగా ఆర్డరు వుంటున్నప్పుడు, ఆ విధంగా రివెన్యూ వారికి వసూలు హక్కు పోలేదా ? మా గుంటూరు జిల్లా వి[illegible] తెనపల్లి తాలూకాలో అట్లాంటివి నాలుగు, అయిదు instances వచ్చాయి...

ఈ సంగతి అధికార్ల దృష్టికి తీసుకొనిపోగా, యిది తాత్కాలికమే యిప్పుడప్పుడే యిది ఒప్పుకోటానికి వీలులేదని అన్నారు అటువంటప్పుడు యీహక్కు పోయి నట్లేనా, లేకపోతే యింకా రెవిన్యూ వారి చేతులలోనే వున్నదా ?

The Hon. Sri A B NAGESWARA RAO —ప్రస్తుతము ప్రభుత్వా నికి తెలిసినంత మటుకు concrete instances ఏమీరాలేదు ఆ విధంగా concrete instances ప్రభుత్వ దృష్టికి తీసుకొని వస్తే, ప్రభుత్వం తప్పకుండా చర్య తీసుకుంటుంది

Sri M. NAGI REDDI —పంచాయితీ బోర్డు యాక్టు 60(1) శెక్షను ప్రకారం పంచాయతీ బోర్డు వారికి వసూలు చేసే హక్కు యిచ్చారు మిగతావి ఎన్నోరకాల పోరంబోకులు వున్నవి వాటిని పంచాయితీలకు స్వాధీనం చేయ డానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా ?

The Hon. Sri A. B NAGESWARA RAO — పంచాయితీ బోర్డ్సు యాక్టు 60(1) శెక్షను ప్రకారం కొన్నిరకాల పోరంబోకులు మాత్రమే పంచా యితీల వశం చేయబడ్డాయి మిగతావి ప్రభుత్వం చేతులలోనే వున్నవి. ఆ పోరం బోకులు కూడా అవసరమైనప్పుడు ప్రభుత్వము యొక్క అనుమతికి లోబడి పంచా యితీలకు యివ్వబడుతాయి ఇంతవరకు పంచాయితీలకు యిచ్చినవి కూడా అవ సరమైతే కలెక్టరు యొక్క సలహా ప్రకారం కొన్ని పోరంబోకులు మినహా యించటానికి సావకాశం వున్నది

Sri V. VISWESWARA RAO.– 60(1) శెక్షను ప్రకారం పంచాయితీబోర్డు లకు స్వాధీనము చేసిన పోరంబోకుల లిస్టు గ్రామ కరణములు యివ్వకుండా వున్న చోట్లలో, అవి ప్రభుత్వ దృష్టికి తీసుకొనివస్తే, ప్రభుత్వం చర్యతీసుకుంటుందా ?

The Hon Sri A. B NAGESWARA RAO – అటువంటి కేసులు ప్రభుత్వము దృష్టికి తీసుకొనివస్తే, ప్రభుత్వము తప్పకుండా చర్య తీసుకుంటుంది.

An hon. MEMBER – ఇటువంటి కేసులు గత ప్రభుత్వపు దృష్టికి తీసుకొని రావడం జరిగింది. వాటి విషయములో యీ ప్రభుత్వము చర్యతీసు కున్నదా ?

The Hon. Sri A. B. NAGESWARA RAO – ఈ ప్రభుత్వము వచ్చిన తరువాత అటువంటి cases యేమీ రాలేదు. వస్తే, తప్పకుండా ప్రభుత్వం చర్య తీసుకుంటుంది.

Sri S. VEMAYYA – ఏఏ తరగతుల భూములు పంచాయితీ బోర్డుల అధీనంలో ఉన్నవి ? అవియేవో తెలియజేస్తారా ?

Mr. SPEAKER .– Section 60(1) of the Panchayat Boards Act defines it.

*District Forest Advisory Council.*

**170.**

* 754 Q · Sri · P. GOPALAKRISHNA REDDI (Put by Sri P. Ranga Reddi):– Will the Hon the Chief Minister be pleased to state whether there is a proposal to form the District Forest

Advisory Council consisting of officials and non-officials and members of the Legislature and if so, when?

The Hon Sri B GOPALA REDDI — No, Sir.

Sri P RANGA REDDI — Why not, Sir.

The Hon Sri B. GOPALA REDDI — For well-known reasons, Sir (Laughter)

Sri P SUNDARAYYA — ఆ కారణములు యేవో తెలియజేస్తారా? ఆ కారణాలు ఏమిటో మీకు తెలిసివుంటే, వుండవచ్చుగాని మాకు తెలియవు. అవియేమిటో తెలియజేస్తారా?

The Hon Sri B. GOPALA REDDI — జిల్లాలలో ప్రతి ఫారెస్టు రేంజికి ఒక Advisory Committee ఏర్పాటుచేశారు ప్రశ్నయేమిటంటే, ప్రతిజిల్లాకు Advisory Councils ను ఏర్పాటుచేస్తారా, అని అక్కరలేదు, అంటే అటువంటి ఆలోచన ప్రభుత్వానికిలేదు, అని చెప్పాను

Sri D. RAMABRAHMAM — ప్రస్తుతము Forest Departmentలో వున్న ఉద్యోగస్థులు Forest రక్షకులుగా వుండేబదులు ఫారెస్టు భక్షకులుగా వున్నారు కాబట్టి, Non-officials తో కూడిన ఒక Advisory body ని ఏర్పాటుచేసి, ఫారెస్టులుబాగు చేయటానికి ప్రభుత్వము పూనుకుంటుందా?

The Hon Sri B. GOPALA REDDI — భక్షకులుగా వున్నారో లేదో తెలియదుకాని యీ forests ను సంరక్షించటానికి, అభివృద్ధిపరచే దానికిమాత్రం ప్రతిరేంజికి ఒక Advisory Committee ని వేశారు అందువల్ల ప్రతిజిల్లాకు వేరే అక్కరలేదని ప్రభుత్వము యొక్క ఆలోచన అయియున్నది.

Sri VAVILALA GOPALAKRISHNAYYA — ఇప్పుడు రేంజి కమిటీలని అంటున్నారు ఇంతవరకూ వున్న కమిటీలు function చేస్తున్నవా?

The Hon. Sri B GOPALA REDDI — వేరేప్రశ్న వేస్తే, సమాధానం చెబుతాను

Sri N. SRINIVASA RAO. — Panchayat areas లో వున్నప్పుడే యీ forests భద్రంగా వున్నవనిన్నీ, యిప్పుడు ప్రభుత్వమువశము చేసుకున్న forests ఎక్కువగా భగ్నం అయినవనే విషయం ప్రభుత్వానికి తెలుసునా?

The Hon. Sri B. GOPALA REDDI — అది గౌరవసభ్యుని యొక్క అభిప్రాయమైతే, కావచ్చు

Sri V VISWESWARA RAO:— ప్రతి రేంజికి ఒక Advisory Committee వున్నదని అన్నారు అయితే, యిందులో ఎవరెవరున్నారు? ఆకమిటీలు చేసినపని ఏమైనాఉన్నదా?

Mr. SPEAKER:— Please put a separate question.

Sri A. C. SUBBA REDDI.— రేంజి, రేంజి అని అంటున్నారు ఆ రేంజి కమిటీకి ఒకస్థలమైనా వున్నదా? లేకపోతే, రెండు, మూడు, జిల్లాలైనా కలిపి వున్నాయా? అదియేమిటో [illegible] తెలుపుతారా? [illegible]

The Hon. Sri B. GOPALAREDDI —గౌరవ సభ్యుడు చెప్పిందే correct.

Sri A. VENKATARAMA RAJU —Range Advisory Committees లో స్థానిక M. L. A. లు ex-officio members గా వుంటున్నారా ?

The Hon. Sri B. GOPALA REDDI.— M. L. A. ల విషయం యిందులో లేదు.

Sri VAVILALA GOPALAKRISHNAYYA — ఈకమిటీలో నేను గూడా ఒక మెంబరునే, కాని యింతవరకూ ఒకసమావేశముఅయినా జరగలేదు. రెండుసంవత్సరముల నుంచి కమిటీ సమావేశము ఎందుకుకాలేదు, దానికి కారణమేమిటని నేను అక్కడ డిప్యూటీ కలెక్టరును అడిగితే, సమావేశపరచమని నాకు పైనుంచి యేమీరాలేదని అన్నారు అందువల్ల సమావేశమైన కమిటీలు ఎక్కడైనా వున్నవా?

The Hon Sri B GOPALA REDDI — బహుశ, గౌరవ సభ్యులు రాజీనామా పెట్టితే, ఆకమిటీ సమావేశమవుతుందేమో, తెలియదు అందుకు ప్రయత్నం చేయమని అంటున్నాను

Sri P. SUNDARAYYA.— అంటే, శాసనసభ్యు లున్నచోట కలెక్టరు ex-officio అధ్యక్షుడుగా వున్నారుగనక M L A లు ఆకమిటీలోవున్న కారణముచేత, వారికి భయపడి సమావేశపరచడం లేదేమోనని ముఖ్యమంత్రిగారి అభిప్రాయమా?

The Hon Sri B GOPALA REDDI·— కానే కాదు

Sri P. SUNDARAYYA — కాకపోతే శాసనసభ్యులున్న ఈ కమిటీలు, యీరేంజీలలో నెలకొకసారియో, లేక రెండు నెలలకొక పర్యాయమో సమావేశం అయేటట్లు ప్రభుత్వం orders జారీచేస్తారా?

The Hon. Sri B GOPALA REDDI —చూస్తాం ఎందువల్ల సమావేశం కాలేదో, తప్పకుండా పరిశీలనచేస్తాం (Interruption) M. L A. లకు యింకా రెండు సంవత్సరాలవరకూ టరము వుంటుంది. అది అయినతరువాత చూస్తాము.

Sri S VEMAYYA·— ఈరేంజి కమిటీలు ఎప్పుడు constitute అయినవి? ఏప్రాతిపదిక ననుసరించి యీ committee లను ఏర్పాటుచేశారు?

The Hon. Sri B. GOPALA REDDI:— Notice.

Sri M. BAPAIAH CHOWDARY — ఈ కమిటీలకు వుండవలసిన సభ్యులలో అయిదుమందిని కలెక్టరు nominate చేస్తున్నారని ప్రభుత్వానికి తెలుసునా?

The Hon. Sri B. GOPALA REDDI —ఇప్పుడు గోపాలకృష్ణయ్యగారు అడిగిన ప్రశ్నను బట్టి, అక్కడక్కడ వున్నారని తెలుసును.

*Lands acquired at Kurnool.*

171.
* 686 Q : Sri P GOPALAKRISHNA REDDI (Put by Sri P. Ranga Reddi):—Will the Hon. the Deputy Chief Minister be pleased to state :

(a) Whether the Government have acquired any ryotwari lands under the Land Acquisition Act at Kurnool; and

(b) If so, the amount of compensation paid to the ryots?

The Hon. Sri N. SANJEEVA REDDI.—

(a) YES.

(b) Rs. 3,79,161–4–8

Sri P. RANGA REDDI :- 3,79,161-4-8 లు చెల్లించడమయిందా ? లేకపోతే, ఆ land acquire చేసినప్పుడు compensation యివ్వటానికి allotment జరిగిందా ? లేకపోతే actual గా parties కు యివ్వడమైనా జరిగిందా ?

The Hon. Sri N. SANJEEVA REDDI :- Rs. 3,79,161-4-8 లు compensation యిచ్చారు. ఇంకను pay చేయవలసిన విషయము మీరు అడగ లేదు నేను చెప్పనూ లేదు.

Sri M. NAGI REDDI :- ఎన్ని ఎకరాల భూమిని acquire చేశారు ? దాన్ని ఏఏ పనులకొరకు acquire చేశారో చెబుతారా ?

The Hon. Sri N. SANJEEVA REDDI .- The extent of land already aquired is 161–32 acres. హాస్టలుకు బిల్డింగులకు అన్నిటికి కలిపి 161-32 acres acquire చేయబడ్డది దానికిగాను 3,79,000 రూపాయలకు పైగా compensation యిచ్చాము ఇది town యేరియాలో వున్న భూమి కాబట్టి యకరం ఒకటికి ఖరీదు రెండువేల రూపాయలు పైగా బడ్డది. ఇంకొకటి యీనాం భూమి, టౌను వెలుపల వున్నది. 90 ఎకరాలు acquire చేయబడ్డది. దీనికి లక్ష రూపాయలు అయింది. అంటే టౌను బయట వున్నది గన్క యిది ఎకరం వెయ్యి రూపాయలు పడ్డది. ఇది ఇక్కడికి చాలా చౌకఖరీదు అన్నమాటే.

Sri A. C. SUBBA REDDI :- ఇంకా ఎన్ని ఎకరాలు acquire చేయబోతారు ? దానికి ఎంత డబ్బు allot చేస్తున్నారు ?

The Hon. Sri N SANJEEVA REDDI :- అవసరమైనప్పుడు కావలసినంతవరకూ acquire చేస్తాము Extent to be acquired యింకా వుంది. ఇంకా 250 ఎకరాలవరకు acquire చేయాలని అనుకుంటున్నాము దానికి compensation ఎంత యిస్తామో ఇప్పుడు చెప్పటానికి వీలులేదు.

Sri P. RAJAGOPAL NAIDU :- ఇంకా కొంత acquire చేయాలని అంటున్నారు. ఏఏ buildings కు, ఎంతెంత ?

The Hon. Sri N. SANJEEVA REDDI :- ఫలానా బిల్డింగుకు యింత అని చెప్పలేను. కాని యిప్పుడు ఎసెంబ్లీ buildings కు, hostel కు కలిపి land acquire చేశాము. ఇవతల hostel కు కొంత acquire చేశాము. camps కు గాను కొంత చేశాము ఎక్కడ ఎన్ని ఎకరాలు అని అడిగితే చెప్పడం కష్టం. ఒక్కసారిగా acquire చేసినదాంట్లో అయిదు ఆరు రకాలు వుంటాయి.

An hon. MEMBER :- ఇంకా 250 ఎకరాలు acquire చేయాలని మంత్రిగారు అంటున్నారు. అది ఏఏ buildings కొరకో చెబుతారా ?

The Hon. Sri N. SANJEEVA REDDI :- చెప్పాను గదా ! ఎక్కడెక్కడ ఏఏ buildings కట్టుతారని వేరే ప్రశ్న వేస్తే చెబుతాను.

Sri N. VENKAIAH :— స్వాధీనము చేసుకోడానికి ఎకరము ఒకటికి ఎంతయిస్తున్నారు, ఏ బేసిస్ మీద యిస్తున్నారు?

The Hon. Sri N. SANJEEVA REDDI:— భూములధర చాలాతక్కువ, పట్టణానికి సమీపంలో అయితే రు2,000, 2,300 అవుతుంది, వెలుపల అయితే రు1,000, 1200లకు యిస్తారన్నారు అని చెప్పాను ఇందాక, వారు వినిపించుకొన్నట్లులేదు.

Sri S. BRAHMAYYA:— కర్నూలుపట్టణము తాత్కాలిక రాజధానిగావున్న కారణంచేత ఇంతవరకు ఇక్కడచేసినవి సమంజసంగానే వున్నాయి. విశాలాంధ్ర వచ్చేవరకు యిక్కడ యింకేపనులు చేయకుండా నిలుపుచేయాలనే సమస్య ఏమైనవున్నదా?

The Hon. Sri N. SANJEEVA REDDI:— అలాంటి సమస్యేలేదు.

Sri P VENKATASUBBAYYA:— విమానాశ్రయానికిగాను ఏమన్నా భూమి ఎక్వైరు చేశారా?

The Hon Sri N. SANJEEVA REDDI:— అది Government of India డబ్బుతోచేయాలి మరోప్రశ్న వేస్తే దానికికావలసిన వివరాలు తెప్పిస్తాను.

Sri N. C. SESHADRI — 90 ఎకరాలు ఈనాము భూమి acquire చేసామన్నారు, ఇదిఅంతా ఒక్క పట్టాదారుదేనా? లేక వేరువేరు వాళ్ళదా?

The Hon. Sri N. SANJEEVA REDDI: పట్టాదార్ల పేర్లు వగైరాలు వేరే ప్రశ్న వేస్తే చెబుతాను.

Sri VAVILALA GOPALAKRISHNAYYA — అయ్యా ఆసమస్య లేదన్నారు విశాలాంధ్ర వచ్చే సమస్యేలేదా? ఎక్వైర్ చేసే సమస్యేలేదా?

The Hon Sri N. SANJEEVA REDDI.—విశాంధ్రవచ్చే సమస్య కాదు. అయినా నాకన్నా ఈవిషయంలో గోపాలకృష్ణయ్యగారికి ఎక్కువగాతెలుసు మనము యిప్పుడు చర్చించుకునేది ఎక్వైర్ చేసే సమస్య.

Sri S. VEMAYYA.— డబ్బు ఎంత pay చేసినారో మంత్రిగారు సెలవిచ్చారు అవార్డు ప్యాసుఅయి డబ్బు pay చేయకుండా ఎంతవిస్తీర్ణము వుంది? ప్యారగ్రాఫ్ 4-(1) నోటిఫికేషను క్రింద ప్రకటించిన విస్తీర్ణం ఎంతవుంది? సెక్షన్ (6) నోటిఫికేషన్లో ప్రకటించిన విస్తీర్ణం ఎంతవుంది?

The Hon. Sri N. SANJEEVA REDDI.— నేను pay చేసింది మాత్రమే చెప్పాను, యింకాకొంత pay చేయవలసివుంది, ఎక్వైర్ చేయవలసి వున్నది 250 ఎకరాలకు యింకా అవార్డులు యివ్వలేదు అవార్డులు యిచ్చినతరువాత దానికి ఎప్పుడు ఎంత pay చేసేది చెబుతాను అయినా మీరు details అన్ని, ఆ సెక్షనుక్రింద ఎంతో, యీ సెక్షనుక్రింద ఎంతో కావాలంటే తలోకప్రశ్న వేసే చెబుతాను.

Sri A. KALESWARA RAO·— ఇప్పుడు కర్నూలులోని డేరాల్లో ఎంత మంది నివసిస్తున్నారు ? వాళ్ళందరినీ బిల్డింగులలో వుంచడానికి ఎంతస్థలం కావాలి? బిల్డింగులలో వాళ్ళకు నివాసము ఏర్పాటుచేయడానికి ఎంతకాలము పడుతుంది?

The Hon Sri N SANJEEVA REDDI — మీరు మరొకప్రశ్న వేసి యుండవలసింది అయినా మరొకప్రశ్న వస్తున్నది. దానికి ముఖ్యమంత్రిగారు జవాబు చెబుతారు.

*Levy of water rates.*

172.

*518. Q : Sri P. BASI REDDI — Will the Hon. the Minister for Revenue be pleased to state

(a) Whether the Government have taken a decision in 1954 exempting land holders under spring and river channels from the levy of water rates, and

(b) If so, the reasons for which it has not been given effect to so far?

The Hon. Sri K. CHANDRAMOULI :—

(a) "The previous Ministry had examined a proposal to exempt spring channel irrigation from the levy of watercess, but no final decision was taken by them before they demitted office. The matter is under consideration of the Government now.

(b) Does not arise.

Sri P. BASI REDDI ·—How do the water rates under spring channels compare with those for the lands under Government channels ?

The Hon. Sri K. CHANDRAMOULI —రేట్లలో తేడాలుంటాయి.

Sri P. BASI REDDI ·—Are the rates under the spring channels higher than those for the lands under the Government ?

The Hon Sri K. CHANDRAMOULI —Notice, Sir,

Sri PRAGADA KOTAIAH .—అధ్యక్షా, ఈ స్ప్రింగు చానల్సు అనే వాటిని ఆసాములు తమ స్వంత భూముల్లో త్రవ్వుకొని వాటివల్ల వచ్చేటటువంటి

వూటవల్ల పొలాలు సేద్యము చేసుకొంటున్నారు వాటిమీద నీటి తీరువా తొలగించే దానికి ప్రభుత్వం పూనుకుంటుందా? ఇప్పటికే చాలా ఆలస్యము అయింది

The Hon Sri K CHANDRAMOULI — ఆలోచిస్తున్నామని చెప్పాను

Sri T RAMACHANDRA REDDI — ఈ గ్రామంలో రైతు స్వంత కష్టముమీద కాలువలు త్రవ్వుకొని నీరు పారించుకుంటూ వుంటే, నీటితీరువా వేయడము సమంజసమేనా?

The Hon. Sri K. CHANDRAMOULI — ఇందాక ఇదే ప్రశ్న అడిగారు

Sri P BASI REDDI — యేటి వూటకాల్వలకు అనంతపురం జిల్లాలో నీటి తీరువా మినహాయించారా?

The Hon Sri K CHANDRAMOULI — దీనికి వేరే ప్రశ్న వేయాలి

Sri PRAGADA KOTAIAH — ఈ విషయాన్ని 2 సం॥ల నుంచి ఆలోచిస్తున్నారు. వచ్చే ఫసలీకి అయినా ఒక నిర్ణయము జరుగుతుందా?

The Hon Sri K CHANDRAMOULI — సాధ్యమైనంత త్వరలో చేయడానికి ప్రయత్నం చేస్తాము

Sri M NAGI REDDI — నదుల్లో నీటికి ఆనకట్టలు ప్రభుత్వము కట్టించక పోయినా, స్వంతంగా రైతులు కట్టించుకుండే వాటికికూడా రెమిషనుయివ్వడానికి నీటితీరువా లేకుండా చేయడానికి ప్రభుత్వము ఆలోచిస్తూందా?

The Hon. Sri K. CHANDRAMOULI — ఆ ఆలోచనే లేదు.

Sri V VISWESWARA RAO — గత ప్రభుత్వము రైతులకు నీటి సౌకర్యాలు చేయాలని తీసుకున్న నిర్ణయాలన్నింటినీ పునరాలోచన చేయడానికి ఈ ప్రభుత్వము ప్రయత్నిస్తుందా?

The Hon. Sri K CHANDRAMOULI — నిర్ణయాలు యిదివరకు జరుగలేదని చెప్పాను

Sri V. VISWESWARA RAO — నీటి తీరువా వూటకాల్వలవల్ల సాగు అయ్యే భూములమీద అనంతపురం జిల్లాలో తీసివేశారన్న సంగతి తెలుసును ఇతర జిల్లాల్లోకూడా తీసివేయాలని ఇంతవరకు కూడ పోరాడినా కూడా ప్రభుత్వము ఏవిధమైనటువంటి చర్య తీసుకోలేదు కారణం ఏమిటి?

The Hon. Sri K CHANDRAMOULI.— పన్నులు ఎంతవరకు తీసివేయాలో ఆలోచిస్తున్నాము

Sri P. SUNDARAYYA.— అనంతపురం జిల్లాలో ఈ వూటకాల్వల క్రింది భూములకు పన్ను మినహాయించినప్పుడు మిగిలిన వాటిల్లో ఎందుకు మినహాయించ కూడదు?

The Hon. Sri K CHANDRAMOULI.— ఆలోచిస్తున్నాను అండి. ఇదివర ఎందుకు చేయలేదు అంటే ఏమి సమాధానము చెప్పమంటారు.

Sri P. SUNDARAYYA —అప్పుడు ఏ ఆలోచనలతో అనంతపురంజిల్లాలో మినహాయించారు? మిగిలిన జిల్లాల్లోకి వచ్చేటప్పటికి కొత్తఆలోచనలు ఎందుకు కావలసివచ్చింది? ప్రభుత్వానికి ఒక విధానము అనేది వుందా? జిల్లా జిల్లాకు, గ్రామగ్రామానికి, డాముడాముకు విధానాలు మారుస్తూవుంటారా?

The Hon. Sri K VENKATA RAO — అనంతపురం జిల్లాలోని రైతులందరూ సభలు జరిపి, పెద్దలందరూ రైతులందరూవచ్చి దానిని గురించి పిటీషనులు పెట్టారు దానిమీద అప్పటికప్పుడు ఆర్డరు వేశారు మిగిలిన విషయాలు గురించి అప్పుడు రాలేదు ఇప్పుడు వస్తే విచారిస్తాము

Sri P. SUNDARAYYA :—ఈ ప్రశ్న రివెన్యూ మంత్రిగారిని అడుగుతున్నాను. గత పర్యాయముకూడ రెవెన్యూ మంత్రిగారు లేరనుకొంటాను

The Hon Sri K. VENKATA RAO — సంజాయిషి కోసం ఆర్డరు వేసింది నేనుకాబట్టి చెబుతున్నాను

Sri C. SUBBARAYUDU —ఒక్క అనంతపురం జిల్లాలోనేకాకుండా రాష్ట్రం మొత్తముపైన అక్కడక్కడ యేటివూట కాలువలు వున్నాయన్న సంగతి అప్పుడు రెవెన్యూమంత్రిగారు అయిన వెంకట్రావుగారికి తెలుసునుగదా? అనంతపురంజిల్లాలో మినహాయిస్తూ యిచ్చిన ఆర్డరు అప్పుడే మిగిలిన జిల్లాలకు ఎందుకు అన్వయించేటట్లు చేయలేదు?

The Hon. Sri K VENKATA RAO .— అప్పుడు రిప్రజెంటేషను యిచ్చేదానికి సుబ్బారాయుడుగారివంటి మెంబరు లేకపోయారు.

Sri P. BASI REDDI.— గత మంత్రివర్గంలో రెవెన్యూ మంత్రిగా వున్నటువంటి కోటిరెడ్డిగారు పోయిన మార్చిలో ఈరాష్ట్రంలోని మిగతాజిల్లాలలో యావత్తు ఈ భూములపైన water rate మినహాయించే విషయం ఈ ఫసలీలో అమలుచేస్తామని హామీ యిచ్చినారు. ప్రభుత్వానికి ఈవిషయం తెలుసునా?

The Hon. Sri K. VENKATA RAO :— అటువంటి నిర్ణయం ఏమీ కాలేదు.

The Hon. Sri K. CHANDRAMOULI :— ప్రశ్నలో ఏమివున్నదో తెలియదు. కానీ ప్రభుత్వము ఆలోచన చేసిందని మాత్రం మనవిచేస్తున్నాను.

Sri S VEMAYYA.— ఇప్పుడు ఈకాలువలక్రింద ప్రభుత్వమువారు నీటి తీరువ వసూలుచేస్తున్నారుగదా! ఆ కాల్వలను మరమ్మతులు చేయడానికి గవర్నమెంటు ఏదైనా చర్య తీసుకుని డబ్బు యివ్వడము కాని, తవ్వించడము కాని చేస్తుందా?

The Hon. Sri K. CHANDRAMOULI :— ఈ కాల్వలు ప్రైవేటు రైతులక్రింద యున్నవి. తక్కిన కాల్వల మరమ్మతులకు ఇదివరకే చాలా పనులు చేస్తున్నాం.

Sri P. SUNDARAYYA :— రైతులు స్వంతఖర్చులతో భూముల్లో [illegible] కాలువలమీద నీటితీరువ వేయడమునేదని ప్రభుత్వానికి [illegible],

అదేవిధముగా వూటకాలువలను రైతులు త్రవ్వుకొన్నట్లయితే వాటికి నీటితీరువా మినహాయించడానికి ప్రభుత్వం వెంటనే నిర్ణయిస్తుందా ?

The Hon Sri K CHANDRAMOULI — భూమిని నీటితో సాగు చేస్తున్నారు ప్రభుత్వానికి నీటిమీద హక్కు వున్నది పన్నులు వేయడానికి హక్కు లేదనడానికి వీల్లేదు

The Hon Sri K. VENKATA RAO — గాలిమీద వేయడము లేదా ? కిటికీలు పెట్టుకోడానికి కొన్నిచోట్ల వీల్లేదు

*Representation submitted by the Andhra State Handloom Weavers' Congress, Nidubrolu*

173.

* 720 Q Sri PRAGADA KOTAIAH —Will the Hon the Minister for Planning and Industries be pleased to state the action taken on the representation submitted in the year 1954 by the Andhra State Handloom Weavers' Congress, Nidubrolu, requesting the Government to take steps·

(a) to bring into being a Financial Corporation for handlooms in Andhra with the help of cess fund to provide working capital to the weavers' co-operatives, and

(b) to introduce small scale improved spinning units with a view to enable the handloom industry to secure yarn at reasonable prices?

The Hon. Sri K. VENKATA RAO ·—

(a) & (b) — The matter is under consideration of the Government.

Sri PRAGADA KOTAIAH ·— అధ్యక్షా, ఈ సమస్య పూర్తిఅయి దాదాపు 8 సంవత్సరములు అయింది రాష్ట్రంలో వున్నటువంటి ఈ 650 ప్రాథమిక చేనేత సహకార సంఘాలలో పెట్టుబడి సౌకర్యములు లేక 250 సంఘాలు పనిచేయడము లేదు సెస్సునిధినుంచి ధనసహాయము చేయడానికి, కార్పొరేషను ఏర్పాటు చేయడానికి త్వరగా ప్రభుత్వము పూనుకుంటుందా?

The Hon. Sri K. VENKATA RAO — కార్పొరేషనులు పెట్టడానికి వీల్లేదని ప్రభుత్వం యిదివరకే నిర్ణయించింది రిజిస్ట్రారును వారి వుద్దేశ్యం ప్రభుత్వం పంపమన్నది. ఈ మధ్యన కోటయ్యగారు చేసిన కృషి వల్ల వారు సూచించిన విషయాలు గురించి విచారణ జరుగుతోంది ఈ విచారణ పూర్తి అయిన వెంటనే ఈ సహకార సంఘాలకు సహాయము చేసే విషయం గురించి ఆలోచన చేయడానికి వీలవుతుంది

Sri B. SANKARAIAH :—వాళ్లు కోరిన కోర్కెలలో 2వది నూలును వాళ్లకు సరసమైన ధరలకు supply చేయాలని. కనీసము millers కి ఇచ్చే ధరకైనా supply చేయడానికి ప్రయత్నం చేస్తారా?

The Hon Sri K VENKATA RAO —ప్రభుత్వము ఎక్కడా మిల్లు పెట్టి నూలు తయారు చేయడము లేదు యీ విషయమై ఇక్కడ ఉన్న labour కొంచెము వేతనము తగ్గించుకుంటే నూలు ధర కూడా తగ్గించడాని

Sri PRAGADA KOTAIAH —అభివృద్ధికరమైన వడుకు సాధనములను, గ్రామములలో artisans నిర్వహించడానికి వీలైనట్టివి, ప్రవేశపెట్టవలసినదని చాలా కాలముగా కోరుచున్నాము దాని విషయమై ప్రభుత్వము వారు ఏమి చేస్తున్నారు ?

The Hon. Sri K. VENKATA RAO —అంబర్ చరఖా అనేది ఒకటి ఉన్నదని, దానివల్ల 4 spindles తో ఒకేసారి నూలు వడుక వచ్చునని ప్రభుత్వమునకు తెలుసు కోటయ్యగారికి కూడా తెలుసు ఈ చరఖా ఎక్కడ ఉన్నదోగాని కొనడానికి మాత్రము దొరకడములేదు అందరికి ఉపయోగకరంగా ఉంటే దానిని ప్రవేశపెట్టడానికి ప్రయత్నిస్తాము మన కోటయ్యగారు వున్న స 2 చరఖాలు కావలయునని orders కూడ pass చేశానని వారికి తెలుసు.

Sri P SUNDARAYYA — మిల్లుకార్మికుల జీతాలు తగ్గించుకోనవలెనని మంత్రిగారు సలహాయిచ్చేదానికి బదులు మిల్లుయజమానులు తమలాభాలను తగ్గించుకోమని సలహాయిస్తారా?

The Hon Sri K VENKATA RAO - -మిల్లుయజమానులను తమలాభాలను తగ్గించమనే కాకుండా వారివద్ద లాభాలలో 100కి 37 రూ॥ income tax కూడా చెల్లించమని సలహాయిస్తాను.

Sri P. SUNDARAYYA —మీరు తగ్గించమనేలోపల, మీసలహాను మిల్లుయజమానులు పాటించరు. ఈలోపల ప్రభుత్వమే తనస్వంతడబ్బుతో subsidy గానైనా యీచేనేత పారిశ్రామికులకు నూలు ఇచ్చేందుకు ప్రయత్నిస్తారా?

The Hon Sri K. VENKATA RAO –ప్రభుత్వము అనేక విషయాలలో పూనుకుంటోంది ఇంకా పూనుకోవలసిన విషయాలు చాలా వున్నవి. యీ విషయమై లోగడ కొంత సహాయము చేసినది సం॥పొడుగునా చేయడానికి డబ్బులేక చేయలేదు. కనీసము సుందరయ్యగారు నూతనమైన ఆలోచన చేసి డబ్బు ఎక్కువగా మాకు వచ్చే సదుపాయము చెప్పితే తప్పకుండా ఆలోచిస్తాము.

Sri S. NARAYANAPPA –యీ నెం॥ నూలుధరలు తగ్గించు విషయములో రాష్ట్రప్రభుత్వానికి అధికారము లేదు అది Central Government కు సంబంధించినది రాష్ట్రప్రభుత్వము కేంద్ర ప్రభుత్వమునకు ధరలు తగ్గించమని సిఫార్సుచేసినదా ? అక్కడనుండి ఏమైనా ఉత్తరువులు వచ్చినవా? వచ్చివుండినచో వివరములు తెలియజేస్తారా ?

The Hon. Sri K. VENKATA RAO.–ఇంకా వివరములు రాలేదు.

Sri P. RAMACHARLU·–యీcess fund ను central board నుండి societies రాబట్టుకోవడము, productive కాకుండా, protective కాకుండా ఉన్నది. Central board ను తప్పించి ఒక corporation ను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వము పరిశీలిస్తుందా ? [illegible]

19th July 1955]

The Hon. Sri K. VENKATA RAO .– రామాచార్యులగారి లాగానే నేను ఒక సొసైటీకి president గా వుండి బాధపడ్డాను ఆ విషయమై ఈ నెల 29,30 తేదీలలో ఢిల్లీలో సభజరుగుచున్నది మా రిజిష్ట్రారు గారికి తగిన అధికారాలు ఇచ్చి పంపిస్తున్నాము

*Harijan Hostels in the Visakhapatnam Town.*

**174.-**

*593. Q Sri P GUNNAYYA:- Will the Hon. the Minister for Electricity and Social Welfare be pleased to State

(a) the number of Harijan Hostels in the Visakhapatnam Town now, and

(b) the number of boys and girls therein ?

The Hon. Sri G. LATCHANNA -

(a) (1) Private hostels subsidised by Government—Nil.

(2) Government hostel - One.

(b) *Number of Boarders.-*

Boys - 40

Girls - Nil.

విశాఖపట్నంలో ఒక హాస్టలు ఉన్నది అది Government boys hostel. Boys hostel కాబట్టి ఆడపిల్లలు లేరు మగపిల్లలు 40 మంది ఉన్నారు.

Mr. SPEAKER.— QUESTIONS Nos. 175 and 176 may be taken together.

*Introduction of Telugu as Official Language.*

**175.-**

* 737 Q Sri P GOPALAKRISHNA REDDI (Put by Sri P. Ranga Reddi) - Will the Hon the Chief Minister be pleased to state whether the Government are contemplating to have Telugu as the official language in all the Departments?

The Hon Sri B. GOPALA REDDI —

Government are examining all preliminary measures such as standardising the key board of Telugu typewriters and training sufficient number of Telugu Typists and Short-hand writers etc. to popularise official use of Telugu.

*Extension of the system of Telugu correspondence.*

**176.**

గతప్రభుత్వము మా Socialist party ఒత్తిడివల్ల అయితేనేమి, యింకను ప్రతిపక్షమువారి ఒత్తిడివల్లనైతేనేమి, యీపదిరూపాయలశిస్తు మాఫీచేయవలెనని వారు తీర్మానించారు. కనుక ఆ విధంగా తగ్గించటానికి ప్రభుత్వము ప్రయ త్నించాలి. కాని, అది మాఫీచేయకుండా నిర్దాక్షిణ్యంగా, ఈ ప్రభుత్వము అధిక పన్నులువేసి వసూలుచేయ జూస్తున్నది ఒక గవర్నమెంటు పోయి, కొత్త గవర్నమెంటు ఏర్పడినా, ఒక ప్రభుత్వము చేసిన తీర్మానాన్ని యింకొక గవర్నమెంటు గౌరవించడం, ఆ బాధ్యత, ప్రభుత్వంపైన వున్నదని, అది సాంప్రదాయమని గుర్తించాలి. అందుకు గోపాలరెడ్డిగారు చెప్పిందేమిటంటే

యీ పదిరూపాయల శిస్తు మినహాయింపువల్ల ఎక్కువ ప్రయోజనములేదు, దీనివల్ల గవర్నమెంటుకు సుమారు 150 లక్షలదాకా రెవిన్యూ తగ్గిపోవడం అవుతుంది కాబట్టి, యిప్పుడు యీ పన్నులువేసి వసూలుచేస్తున్నాము అని అన్నారు అయితే నేను యీ సందర్భములో ఒక విషయము చెప్పదలచాను ఈ విమర్శలుచేసిన సభ్యులందరు కలసి యీ నీటితీరువ, భూమిశిస్తు హెచ్చింపు అనేది ఎంతమాత్రము కూడదు, ధరలు తగ్గిపోతున్నవి గనుక, ప్రస్తుతము యివివద్దు అని అందరు విమర్శించారు కాబట్టి, యీ కొత్తతీర్మానం క్రింద ప్రస్తుతానికి యీ పదిరూపాయలుశిస్తు తగ్గించటానికి ప్రభుత్వం సమ్మతించకపోయినను, కనీసము యీ పదిరూపాయలుశిస్తు అంతకులోపల శిస్తు యిచ్చేవారికైనా, యీ నీటితీరువ, యీ అదనపు పన్ను తగలకుండా చూడమని కోరుతున్నాను సభ్యులలో ఎంతోమంది యీ పన్నులు ప్రస్తుతానికి పనికిరావు, వద్దు అనేసూచన చేశారు కాబట్టి మీరందరు ఈ కొత్తతీర్మానమును బలపరచి, ఓటుచేయాలని కోరుతున్నాను

(At this stage Mr. Deputy Speaker occupied the Chair.)

Sri PILLALAMARRI VENKATESWARLU —ఉపాధ్యక్షా, నేను కొత్త తీర్మానాన్ని బలపరుస్తూ కొన్ని ముఖ్యమైన సూచనలు మంత్రిగారి దృష్టికి తేదలచుకున్నాను వారుకూడా, ఏవో ప్రతిపక్షమువద్దనుంచి ఈవిమర్శలువస్తున్నవి, అవి, వారు మామూలుగా ఎప్పుడూచేసే విమర్శలేనని, నా యీ సూచనలను త్రోసివేయకుండా వాటిలోవున్న బాగుఓగులు పూర్తిగా విచారించి ఆచరణలో పెట్టవలెనని కోరుతున్నాను. ఒకవేళ మా cut motions ను అంగీకరిస్తే, ప్రభుత్వముయొక్క ప్రతిష్టకు భంగకరమని వాటిని అంగీకరించక పోయినప్పటికినీ, అందులో వున్నసారాంశము అయినను స్వీకరించినట్లైతే చాలా సంతోషిస్తామని మంత్రిగారికి విన్నవించు కుంటున్నాను.

మొట్టమొదట, రెవిన్యూ డిపార్టుమెంటు క్రింద వ్యయపరచబడేది అంతయు కొంతవరకు ప్రభుత్వము పరిశీలించవలసిన అవసరమున్నది

ఈ Revenue Department క్రింద అయితేనేమి, Revenue Board క్రింద అయితేనేమి, Revenue Secretariat క్రింద అయితేనేమి అంతా కలిసి మనము 79 లక్షల వరకు ఖర్చుపెట్టుతున్నాము వాటిలో 68 మంది ఆఫీసర్లు వున్నారు. సుమారు 5 వేల వరకు establishment వున్నది. Revenue Board, Revenue Secrarteriat వేరు వేరుగా వుండటమువల్ల మనకూ చాలా చిక్కులు వస్తున్నవి. ఈ రెంటిని కలిపి ఒకటిగా చేయవలసిన అవసరము ఎంతైనాయున్నది. అనేక పర్యాయములు, అనుభవజ్ఞులైన administrators, మంత్రులు, కూడా ఈ Revenue Board ను రద్దుచేయాలని సూచించారు. ఇంతవరకు ఆపని జరుగలేదు వాటిలో యిప్పుడువుండే పనుల విభజన సక్రమంగాలేదు ఈరెంటిలోకి కాగితాలుపోయి రావాలంటే చాలాకాలయాపన జరుగుతోంది. ప్రభుత్వానికి అధికధనము కూడా వ్యయమౌతోంది ఈరెంటిని ఒక head క్రిందకు తీసుకొనివచ్చినట్లయితే, రిటైరు అయిపోయిన వుద్యోగస్తులను పంపించి క్రొత్తవుద్యోగస్తులను వేస్తూ [illegible] ఖర్చును

తగ్గించుకోవడం విషయంలోను ఎంతవరకు అవసరం వుంటుందో చూచుకో వచ్చును. Revenue Department లోను, general గా ప్రభుత్వ administration లో redtapism ను యింకా ఎక్కువగా తగ్గించుకోవచ్చును. మేము యిదివరకు redtapism ను వదిలించుకోవడానికి కొన్నిమార్గాలు ఆలోచించి కొన్నిసూచనలు శాసనసభ ముందుపెట్టాము. వాటిని చర్చించి మనము ఒకనిర్ణయానికి రావలసిన అవసరమున్నది దీనిని మనము ఎంతత్వరగాచేస్తే అంతబాగుంటుందని అభిప్రాయపడుతున్నాను. ఈసందర్భంలోLand Reforms Committee అని ఒకటివేశారు. ఇంతవరకు ఆ కమిటీ report యివ్వలేదు. ఆనాటి మంత్రివర్గంలోగాని, ఈనాటి మంత్రివర్గంలోగాని ఈ Land Reforms మీద అనుభవము వున్నటువంటి వాళ్ళులేరు ఆమాటకు ఎవ్వరూ ఒప్పుకోరు కాంగ్రెసు Agrarian Reforms కమిటీవచ్చింది Subramanyam కమిటీ Report వచ్చింది Planing Commission Recommendation లు వున్నాయి. ఇది కొత్తసమస్య-కాదు. 1927 సం॥ము నుంచికూడా తర్జనభర్జనలు జరుగుతూవున్న విషయమే ఎంతో ఆలోచనచేసిన విషయము. భూమిమీదవచ్చే ఫలసాయము పూర్తిగాకష్టపడి పనిచేసిన రైతుకు రావాలని 1927 సం॥లో జరిగిన A. I. C. C సమావేశంలో గాంధీ, నెహ్రూగార్ల సమక్షంలో తీర్మానం ప్యాసుఅయింది కమిటీరిపోర్టులు వస్తున్నాయిగాని అవి అమలుజరగడం లేదు, కారణం ఏమిటో ఇంతవరకు తెలియడములేదు వాటిని అమలుజరపడానికి లగుపుబిగుపులు, లోటుపాటులు చాలా వున్నాయి. Land Reforms వల్ల ప్రజలు చాలా ఇబ్బంది పడుతారు అనడము చాలాపొరపాటు దానిని సవరించి అమలుజరిపితే ప్రజలు చాలా ఆనందిస్తారు. ఈ land reforms విషయంలో ఇంతవరకు కమిటీలు వేశాము, చేస్తాము అన్నదానితోనే సరిపోయింది మిగిలిన కమిటీలు ఎట్లా యున్నప్పటికి కూడా సుబ్రమణ్యాం కమిటీ report ను అనేక పర్యాయములు చర్చించివున్నాము. ఇటీవలనే ప్లానింగు కమీషను recommendations కూడా వచ్చాయి. గవర్నమెంటువారిచే నియమింపబడిన ప్లానింగు కమీషను కొన్నిసూచనలు చేసింది వచ్చే మార్చినెలతో పంచవర్ష ప్రణాళికకాలం పూర్తిఅవుతుంది మార్చినెలలోపల మీకుతోచిన land reforms ప్రజలముందు, శాసనసభముందు పెట్టడానికి సిద్ధంగా వున్నారా? మీరు ఏదో కమిటీవేశారు అది report పంపిస్తుంది. మంత్రివర్గం దానిని పరిశీలించాలి మంత్రివర్గానికి అది నచ్చుతుందో లేదో! నచ్చకపోతే యింకో కమిటీవేస్తారో, ఏమిచేస్తారో తెలియకుండా వున్నది వెనువెంటనే భూసంస్కరణలు అమలుజరగాలనే సిద్ధాంతాన్ని ఆమోదించి ఆ సూచనలు ప్రభుత్వం అమలుపరుస్తుందని ప్రజలు అభిప్రాయపడ్డారు. అప్పుడు వుండేటటువంటి మంత్రివర్గము అయినాసరే ఒకఖచ్చితమైన నిర్ణయానికి వచ్చి ఒక బిల్లుపెట్టడం జరుగలేదు మరల ఆందోళన జరిగినప్పుడు అయినా దాని విషయం ఏమీ తీసుకొనకపోవడము సరిగాదు ఈ కమిటీవేయడం కుప్పదండుగ గత ప్రభుత్వంవేసిన కమిటీ అంతదండుగమారి కమిటీ యింకొకటి యుండదు. మీముందు కొన్ని సూచనలు వున్నాయి. స్కీమును ఎట్లాపెట్టాలి, tenancy ఎట్లా నిర్ణయించాలి అనేవివున్నవి వ్యవసాయ కూలీలకు కనీస వేతనాలు ఎట్లానిర్ణయించాలి అనే విషయంకూడావున్నది ఇన్ని సూచనలు మీముందు

VOTING OF DEMANDS FOR GRANTS—(Contd.)

DEMAND NO. I – LAND REVENUE.

(Sri Pillalamarri Venkateswarlu) [19th July 1955

వున్నప్పటికి కూడా ప్రత్యేకంగా ఈకమిటీ చేయాల్సిన సిఫార్సులు ఏమిటి? శాసనము తయారుచేయడానికి Law Department ఉంది. లేకపోతే మీలో చాలామంది లాయర్సువున్నారు శాసనము సవరించడానికి. Law department మీచేతుల్లోవుండి అంతమంది లాయర్సు వున్నప్పటికి కూడా ఈకమిటీలు వేయడం కాలయాపన చేయడానికి కాకపోతే నిజంగా ఖచ్చితంగా, భూసంస్కరణలు కావాలనా? ఆకోరికే మీకు వున్నట్లయితే యిదివరకే మీరు దానిని ప్రవేశపెట్టేవారు. ఆనాడే ప్రవేశపెట్టేవారు కాని యింతవరకు ప్రవేశపెట్టలేదు ఆరిపోర్టు ఎప్పుడో వస్తుంది అందాకా మేము కనిపెట్టుకొని కూర్చుంటామంటున్నారు అదేవిధంగా మమ్మల్ని, ఈప్రజానీకాన్ని కూడా నోరుతెరచుకొని చూస్తూ కూర్చోమన్నారు. అందుకు మేము మాత్రం సిద్ధంగాలేము ఈనాడు ఎంతోక్లిష్టమైన పరిస్థితులు వున్నాయి ఉదాహరణ చెప్పాలంటే అనేకమంది భూస్వాములు కౌలుదార్లను వెళ్ళగొట్టుతున్నారు కాదని ఎవరైనా చెప్పగలరా?

ప్రక్కనవున్న బంజరు భూములను వ్యవసాయ కూలీలు ఆక్రమించుకుంటే తమకు నష్టమువస్తుందని వారిని తుపాకులు పెట్టి బెదిరించి తరిమివేయడము కూడా జరుగుతున్నది వారికి ప్రభుత్వం రక్షణ ఏమైనా చేకూర్చగలిగిందా? ఏమియు చేకూర్చలేదు. Abolition Act క్రింద వచ్చేటటువంటివి అనేక ఎస్టేట్లు వున్నాయి కళా వెంకట్రావుగారు ఎస్టేటులలో వున్నటువంటి స్వంతకమతముల క్రింద, home farm lands క్రింద పెద్దపెద్దభూస్వాములకు భూములు దానముచేయడమువల్ల వచ్చినఫలితంచూడండి. ఎప్పుడోభూసంస్కరణలు వస్తున్నాయని యిప్పుడే జమీందార్లు భూములు అమ్మివేయడము జరుగుతోంది నిర్బంధంగాడబ్బు వసూలు చేయడం జరుగుతోంది ప్రత్యేకంగా ముత్యాలపల్లి ఎస్టేటు, మనగాల ఎస్టేటులో వుండిన ఖర్చును ఖచ్చితంగా చెప్పగలను ముత్యాల రాజాగారు కొన్నివూళ్ళకు వూళ్ళు నాస్వంతము అని చెబుతున్నాడు. చెఱువులు, స్మశానాలు నావి అంటున్నాడు ఒక్కమనిషికూడా బయట కాలుపెట్టేందుకు వీలులేదని ప్రజానీకాన్ని నిర్బంధము చేయడము జరుగుతున్నది అటువంటి దానిని మీరు ఏమైనా పరిష్కారము చేయగలరా? ఈవిషయంలో మీకుతెలిసిందేమిటి? మీకు తెలిసినప్పటికి కూడా వాటినికదిల్చి ఎందుకు పరిష్కారము చేయలేదో చెబుతారా? ఇదివరకు 1943లో చట్టంచేశారు 'రిపోర్టువచ్చి 7సం॥లు అయింది అవిమీదృష్టికికూడా తీసుకు రాబడినాయి. ఆవిషయంలో అనేకమంది వుపన్యాసాలు యిచ్చారు కాని, అవి ఆచరణలో అమలు జరుగడములేదు ఈనాడు ముఖ్యంగా అవన్నీ అమలు జరుపవలసిన అవసరంవుంది. 1936లో వున్నటువంటి కాంగ్రెసు ఎన్నికల మాన్యుఫెస్టోలో యింకా తీవ్రమైన ప్రశ్న వేశారు ఇప్పటికి 20 సంవత్సరాలు కావస్తుంది. యింకా ఎన్నిసంవత్సరాలు మీకు కావాలి? 30 సంవత్సరాలు కావాలా లేక ఎంతకావాలో స్పష్టంగా చెప్పాలి. కాంగ్రెస్‌వారు ఫరవాలేదు మనలను కాపాడేందుకు యిన్ని సంవత్సరములు హామీయిచ్చిందని భూస్వాములైనా తృప్తిపడుతారు తృప్తిపడి యింకా కొంతకాలము కౌలుదార్లను పొలాలనుంచి వెళ్ళగొట్టకుండావుంటారు మీరు కౌలుదారి చట్టం తెస్తామన్నప్పటినుంచి, కౌలుదార్లను భూములనుంచి వెళ్ళగొట్టడం జరుగుతున్నది. వాళ్ళకు ఏవిధమైనటువంటి రక్షణ [illegible] మీరు వారిని [illegible] కారు[illegible]తులవుతారు?

ప్లానింగు కమీషను కౌలుదార్ల సమస్యవచ్చినప్పుడు 4 వంతో, 5 వంతో రేటు భూస్వాములకు వుండాలని సూచించారు. సుబ్రమణ్యం కమిటీ ఒక రిపోర్టు యిచ్చింది. ఏదో ఒకటి వెంటనే ఆర్డినెన్సు రూపంలో తీసుకురావాలి కాంగ్రెసు పార్టీ వారి అందరితో కూడా సంప్రదించకుండా బిల్లులు ప్రవేశపెట్టారు మీరు ఆభూసంస్కరణలు తీసికొని వచ్చినతరువాత ఎవరికి ఎంతపట్టాభూమి వుంటుందో, ఎంతవరకు పన్నులు వేయవచ్చునో అన్నివిషయాలు సాకల్యంగా పరిశీలనలు జరిపి పన్నులు ఏవిధంగావుండాలి అని నిర్ణయించుకోవచ్చు మీరు ముందు ఏది, తరువాత ఏది అనే వివక్షత కూడా లేకుండా బండిని ముందుపెట్టి గుఱ్ఱాన్ని వెనుకపెట్టడం జరుగుతున్నది.

అదేవిధముగా ceiling విషయం చూడండి. మొన్న Tamilnad Congress Committee 22½ ఎకరములు (మాగాణి) ఉంటే చాలునని చెప్పినది కనీసము అది అయినా చేయగలిగినారా? మీ Election ప్రణాళికను ప్రజలు అంగీకరించి మమ్ములను అధికారములో కూర్చోపెట్టారు ఏదీ అమలు జరపరేమి? Tamilnad Congress Committee తీసుకు వచ్చిన 22½ ఎకరముల విషయం ప్రస్తావించరేమి? ఈ మంత్రివర్గము దానిని గురించి ఏమైనా చేయడానికి సిద్ధముగా ఉన్నదా? ఎంతకాలమని మీరు యీ పరిపాలన చేయదలచుకున్నారో నాకు బోధపడడములేదు. దానిమీద ఖచ్చితమైన అభిప్రాయము యీ session పూర్తి అయ్యేలోగానైనా "మేముచేస్తాము లేకచెయ్యము" అని నిర్ణయించి చెప్పవలసిన అవసరము ఉన్నదని మంత్రిగారి దృష్టికి తీసుకొని వచ్చుచుంటిని ఈనాడు భూసంస్కరణలనిన ఏదో కమిటీ వేసినాము అని తప్పించుకొని తిరుగుచుంటిరి జమిందారీ ప్రాంతాలలో ఉండే రైతాంగము బాధపడుచున్న విషయం మీకుతెలుసును. Act ను amend చేస్తే సరిపోయే విషయము ఇది బిల్లులు కావలసినచో మేము తయారుచేసి మీ డిపార్టుమెంటుకు పంపిస్తాము మీ పార్టీవారు అంతాకూడా కూర్చొని చర్చించుకున్నారా ఎంతమంది వ్యతిరేకిస్తారో ఎంతమంది అనుకూలిస్తారో అయినా తెలుకొని మా ముందుపెట్టినచో మేముసంతోషించెదము. Settlement Officer తీర్పుఇచ్చినప్పటికి దానిమీద land holder appeal చేసినట్లయిన ఆభూమి అతనిక్రిందకుపోవును. దానిని amend చేయవలెనని కోరుచున్నాము. భూమిమీదZamindarకు హక్కు లేదని settlement officer తీర్పు ఇచ్చినప్పటికీ, దానినిగురించి High Courtకు వెళ్ళినంత మాత్రాన మరల ఆ భూమి Zamindar కు స్వాధీనమై పోవుచున్నది. దానిని amend చేయుట ఏమికష్టము? అదేవిధముగా బినామీ పట్టాల విషయం కూడా 1908 సం॥ వచ్చేసరికి జమిందారులు చెప్పుచేతలలో ప్రభుత్వోద్యోగులు ఉండి, వారికి (జమిందారులకు) పట్టాలు సృష్టించారు ఈనాడు ముత్యాల estate లో బినామీ పట్టాలు ఏ విధముగా transfer అవుచున్నవో చూచినప్పుడు ఆ రోజులలో ఇంకా ఎంతఘోరము జరిగినదో తెలికగా బోదపడుతుంది మొట్టమొదటి జమిందారు వ్యవసాయ కూలీకి విక్రయించినట్లు వ్రాస్తాడు తరువాత అతనిచేత యింకొకరికి అమ్మిస్తాడు తరువాత తనపేరున transfer చేయించుకుంటున్నాడు ఈ విధముగా కొన్నివేలు, లక్షలు ఎకరములు పెద్ద పెద్ద estates క్రింద ఉన్నవి. ఆ సెక్షన్‌ను amend చేసి, జమీందారులు స్వంతంగా

సాగుచేసినప్పుడే పట్టాలు ఇచ్చుటకు వీలుండును అనినచో యీనాడు జమిందారుల దగ్గర ఇన్ని వేల ఎకరములు ఉండుటకు వీలుండదు. ఈనాడు ఏ జమిందారునకు ఎంతపొలము స్వంతకమతము క్రింద ఉన్నదో చెప్పగలరా లేకపోతే నిజముచెప్పెద రని మీకు నమ్మకమున్నచో మీ ప్రక్కనున్న జమీందారును అడిగి అయినను తెలుసుకొని చెప్పమని కోరుచున్నాను. అసలు స్వంత కమతముక్రింద (ఆ నాడు తను యిచ్చిన రిపోర్టు ప్రకారం ముత్యాల estate లో 40 ఎకరములకంటే ఎక్కువలేదు ఆ ప్రకారము చూచినట్లయిన ఈ రోజున 4 వేల ఎకరములు స్వంత కమతము క్రింద తయారైనది. అవన్నీ హైకోర్టుకుపోతే జమీందారు పక్షమే అవుతవి అటువంటి భూములకు పట్టాలు లేకుండా amend చేయాలని మీదృష్టికి తీసుకువస్తున్నాము అంతేకాదు ఈ సందర్భములోనే personal cultivation గురించి ఇంకొక హైకోర్టు తీర్పు ఉన్నది. దానిలో పొలము మీద supervise చేస్తూ భూమితనదని తృప్తిపడి lease కు యిచ్చినప్పటికి అది personal cultivation క్రిందకు వచ్చును.'' అని ఉన్నది. అలాంటితీర్పు ఉండగా జమీందారు దగ్గర ఒక సెంటు భూమినైనా ఏవిధముగా వసూలు చేయగలుగు తారు. దానిని మార్చమని మేము ఆందోళన చేస్తున్నాము అదేవిధముగా XXIII(a) ఉన్నది. ఇది ముఖ్యముగా విశాఖపట్టణంజిల్లా యీనాము రైతులకు వర్తించును. అక్కడ యీ land holders కు notify చేసినప్పుడు వాళ్ళు High Court లో writ petition పెట్టినప్పటికి శిస్తు వసూలుచేశారు. శిస్తు వసూలు చేయకూడదని వాళ్ళు చెప్పినప్పటికి తుపాకులుతో భయపెట్టి శిస్తు వసూలు చేసి నారు ఆ విధముగా కట్టిన శిస్తు రసీదులు ఉన్నవి. కనుక అటువంటి వారినుంచి మరల శిస్తు వసూలు చేయవద్దని మనవి చేసుకుంటున్నాను Land reforms ను తొందరగా తీసుకు రావలసిన అవుసరము ఉన్నది. వెంటనే ceiling పెట్టి వచ్చే భూములను వ్యవసాయ కూలీలకు పేద ప్రజానీకమునకు ఇవ్వవలసిన అవుసరము ఎంతైనా ఉన్నది అది జరిగినప్పుడే పంచవర్ష ప్రణాళికలుగాని ఏ ప్రణాళిక అయినా అమలు జరుగుతుందికాని లేకపోతే ఏ ప్రణాళిక అయినా అమలు జరుగ దనే విషయమును ప్రతివాళ్ళు తెలుసుకోవాలి. ఆ విధముగా జరిగినప్పుడే ప్రజల యొక్క purchasing power (కొనుగోలుశక్తి) పెరిగి ప్రభుత్వమునకు డబ్బు రావడానికి వీలుంటుంది లేకపోతే అసలే ఆంధ్రదేశము వెనుకబడి ఉన్నదని చెప్పుతూ పన్నులు ఎక్కువవేసి ఎంతకాలము వసూలు చేస్తారు. ప్రజల ఆదా యము, ప్రజల కొనుగోలుశక్తి యీ రెంటిని పెంచనంత కాలము మరీ పన్నులు ఎక్కువ వేసిన ప్రజలు బాధపడుతూ యివ్వవలసినదే. ఆ విధముగా బాధపడుతూ యిచ్చిన డబ్బుతో మనలోటు పూడుతుందా ? కనుక నేను కోరునది ప్రజల ఆదాయము, కొనుగోలుశక్తి పెంచండి. పెద్ద పెద్ద భూస్వాముల దగ్గర భూమిని లాగుకొని వ్యవసాయ కూలీలకు పేద ప్రజానీకమునకు పంచినప్పుడే అది సాధ్య పడుతుంది తరువాత పన్నుల విషయమునకు వచ్చేముందు religious endowments భూములను గురించి చెప్పవలసి ఉన్నది ముఖ్యముగా మంత్రిగారు నిన్న ఇచ్చిన సమాధానములు ఏమీ తృప్తికరంగా లేదని వారికి చెప్పుచున్నాను. వారా విధముగా సమాధానములు చెప్పుట న్యాయమని చెప్పిన అది సబబుకాదు మంత్రి గారు విచారణ చేసినట్లయిన ఈనాడు ఎంతమంది పేద ప్రజానీకమునకు

భూములు లేకుండా ముఖ్యముగా దేవుడి భూములు పెద్ద పెద్ద భూస్వాములు ఉపయోగించు కుంటున్నారో తేలికగా బోధపడుతుంది భూములను వేలము వేస్తాము అంటున్నారు వేలము వేయునది ఎవరు ? ట్రస్టీలో ఎవరో కూర్చొని ఏ ప్రభుత్వ ఉద్యోగస్తునో అడ్డము పెట్టుకొని అతని నోటు మూయించి వేలము వేయించి అతనిపేర transfer చేయించుకుంటున్నారు ఈ విషయాలు ప్రభుత్వము విచారణ చేస్తున్నరా ? దేవుడు ప్రధానముగా ప్రజల కోసము అందులోనూ పేదలకొరకు ఉన్నాడు అంటారుగా ! అటువంటప్పుడు దేవుడి భూములమీద పేదలకు హక్కు లేదా? ఈ దేవుని భూములను సాగు చేసుకొనే అవకాశము ఎందువల్ల పేదప్రజానీకమునకు యివ్వరు ? వేలము వేస్తే ఆ వేలము సక్రమంగా జరుగటము లేదుసరికదా వేలము వేసినప్పుడువచ్చేలాభముకొరకు పెద్ద పెద్ద భూస్వాములు పాటపాడుచున్నారు కనీసము ఏవిధముగా వ్యవసాయ కూలీలు పాటపాడుకొని భూమిని సాగుచేయడానికి అవకాశము ఉంటుందో ఆలోచించారా? కనుక వేలము వేసినందువల్ల ప్రయోజనము లేదు అని నేను మీ దృష్టికి తీసుకువస్తున్నాను కనుక దేవుని భూములను Field Labour Co-operative Society లకు ఇచ్చేందుకు నిర్ణయించి, వ్యవసాయ కూలీలకు కౌలుకు యివ్వడానికి order pass చేయవలయునని నేను కోరుచున్నాను కనుక పై 2 orders ను pass చేయవలసిన అవుసరము ఎంతైనా ఉన్నది అయితే దేవుడికి డబ్బు ఎట్లావస్తుంది అంటారు నిజమే చంద్రమౌళిగారికి దేవుడంటే భక్తి ఉన్నది. సంతోషించదగ్గ విషయమే ఏమైనామీరీ విషయంలో శ్రద్ధ తీసుకోదలచిన నేను మిమ్ములను ప్రతిదేవాలయమునకు తీసికొనివెళ్ళి అక్కడజరిగే దురంతాలు చూపిస్తాను.

(At this stage Mr. Speaker resumed the Chair)

బంజరుభూముల విషయంలో — ప్రశ్నోత్తర సమయంలో కూడా తీవ్రమైన వాదోపవాదాలు వచ్చినవి మాకు పూర్తిగా వ్యతిరేకమైన కోటయ్యగారు కూడా చెప్పారు పొలంలేని బీదప్రజానీకానికి పొలములు యివ్వకుండా రాజకీయ బాధితులకు పొలములు ఇస్తున్నారు Application పెట్టుకుంటేచాలు పొలము ఇస్తాము అంటున్నారు దీనిలో న్యాయం ఏమిటి ? రాజకీయబాధితులు దేశము కొరకు సేవచేశారు అంటే దానికి డబ్బులేనివారికి డబ్బు ఇవ్వండి తిండిలేనివారికి తిండి ఇవ్వండి, లేకపోతే గోపాలరెడ్డిగారిచేత యిప్పించండి, మాకు అభ్యంతరము లేదు అదీఇదీ కాకుండా పేదప్రజలు సాగుచేసుకొనే భూముల నుంచి వారిని వెళ్ళగొట్టి ఇంకొకరికి యిచ్చుటకు పూనుకుంటారా? అది సమంజసంకాదని నేను చెప్పుచున్నాను మొన్న గోపాలరెడ్డిగారు ఉపన్యశిస్తూ దానిని సమర్ధించడానికి ఏ ఏ కారణాలు చెప్పడానికి ఏ ఏ వాదనలు చేయడానికి వీలుంటుందో అవన్నీ చెప్పారు అయితే ముఖ్యమైన విషయములను వదిలేసి ఆవాదనలను చెప్పడము వారికి ఆత్మసంతృప్తి కలిగి ఉంటే కలుగవచ్చుకాని కొన్నివిషయాలను base గా తీసుకున్నప్పుడు ఆవాదన హేతువాదనే అని నేను చెప్పుచున్నాను. వారు చెప్పినది మెట్టప్రాంతానికి పన్ను వేయలేదని చెప్పారు కొద్దో గొప్పో అనుభవించే మాగాణి ప్రాంతానికిపన్ను వేస్తామన్నారు నిజమే. మాగాణి ప్రాంతాలవారు శిస్తుఎక్కువ చెల్లించటములేదు. కనుక ఇంకా కొంచెము ఎక్కువ యివ్వమన్నారు. కాని

కృష్ణా, గోదావరి డెల్టాలలో వచ్చే return చూపుచున్నాను గోదావరి డెల్టాలో 18 22 వస్తుంది కృష్ణా డెల్టాలో 12 66 వస్తున్నది కృష్ణా డెల్టాక్రింద 16 2 return వస్తుంది ఎక్కడైనా ఇంతలాభం వచ్చే ప్రాజెక్టువున్నదా? ఆవిధంగా ఎంతవస్తున్నప్పటికి దానిమీద ఇంకాపన్నులు పెంచాలనడం ఏవిధంగా సరి అని నేను అడుగుతున్నాను దానిమీద ఎంతపెట్టుబడి పెట్టాం, ఎంత return వస్తున్నదో చెప్పకుండా, ఎంత లాభం వస్తోందనేది చెప్పకుండా, ఆదాయంలో తగ్గుతున్నందుకు ఈపెళపన్నులు పెంచుతున్నాను అంటున్నారు ఆదాయం తగ్గడానికిగాని రాకుండా వుండడానికిగాని కారణాలు ఏమిటో చూడవలసి యున్నది లెక్కలను తీసిచూస్తే cultivation లో వుండే భూములు తగ్గాయి ఇది Tobacco cultivation క్రిందకు, garden క్రిందకు పోయిందో చూడాలి ఆదాయం [illegible] వేస్తున్నాం అంటున్నారు గోదావరి, కృష్ణా, డెల్టాల వల్ల ప్రభుత్వానికి మొత్తం 30 కోట్లు రూపాయలకు పైగా వచ్చిందనిలెక్కలబట్టి తెలుస్తోంది దీనిని చూడకుండా అదనంగా రేట్లు పెంచడం సబబు. ఎట్లాగో నాకు బోధపడడంలేదు మోయగలిగిన వాళ్ళమీద పన్నులువేయండి మాగాణి ప్రాంతంలోవున్న వారందరూ మోయగలిగిన వాళ్ళని మీ అభిప్రాయమా? అది సరికాదు ఇప్పటికివాళ్ళు పన్ను భరిస్తారు, ఇస్తున్నారు. ఈరోజున ధరలు ఏవిధంగా మారుతాయో తెలియని స్థితిలో, వెంటనే తీసుకువచ్చి మూడు అణాలు, నాలుగుఅణాల చొప్పున పెంచితే, ధరలు పడిపోయిన తరువాత తగ్గిస్తారని ఏమైనాహామీ వున్నదా? అసలు ఈ taxation system మారాలని అనేకమంది చెప్పారు మేము సూచించుచూ వచ్చాము Taxation పద్ధతి మార్చి భూసంస్కరణలు పెట్టి, ceiling నిర్ణయించి, అదనంగావుండే భూములను పేదలకు వ్యవసాయకూలీలకు పంచినతరువాత పన్నులవిధానం ఏవిధంగా వుండాలి అనేది ఆలోచించి నిర్ణయానికి రావడానికి అవకాశం వుంటుంది అదీకాదు ఇదీ కాదు బడ్జెటు లోటువచ్చింది, మేము అడిగేది 40 లక్షలేకదా అంటున్నారు అందులో 30 లక్షలు నీవు జమీందారులకు ఇస్తున్న compensation ఎగేయాలి అని మేము చెబుతాం నిర్మొహమాటంగా చెబుతాం అందులో న్యాయంలేదని చెబుతాం ఎగేయాలని మీరు చెప్పరు మనంకూడా పరిశ్రమలు పెట్టుకునేవరకు మనకుకూడా బాగా లాభాలు వచ్చేవరకు, మనఆదాయం పెరిగేవరకు 30 లక్షల రూపాయలను వాయిదా వేయడానికి ఎందుకు అంగీకరించరు? ఈ 30 లక్షల రూపాయలు వాయిదా వేయడానికి అవకాశం వున్నది Constitution లో కూడా amendment వచ్చింది మనంకూడా పరిశ్రమలను బెట్టుకొని ఆదాయం పెంచుకునేవరకు ఈభారం ప్రజలనెత్తిన పడకుండా చూడాలి అందుచేత మీపార్టీవారిని ఒప్పించి జమీందారులకు ఇతరులకు నచ్చచెప్పి ఆవిధంగా తీర్మానం చేయించాలి. అట్లాకాకుండా మొదట taxation వేస్తున్నాను, డబ్బులేనివాళ్ళమీద ముందుగా వేస్తాను అంటున్నారు అంతకన్న తలకాయకు ఒకరూపాయి చొప్పున పన్ను వేస్తే రెండుకోట్ల రూపాయలు ఆదాయంవస్తుంది గోపాలరెడ్డిగారి దగ్గర నుంచి సంజీవయ్యగారి వరకు అందరూ ఒక్కొక్కరూపాయి ఇస్తారు ఇదేనా social justice అంటే? ఇదికాదు నీదగ్గర డబ్బులేకపోతే ప్రభుత్వం నడవకపోతే దేశాన్ని అభివృద్ధిచేయడానికి పేదవారిమీద పన్నులు వేయవలసివస్తే అందరూ

త్యాగంచేద్దాం, కాని ఈత్యాగం ఎక్కడ ప్రారంభించాలి? గోపాలరెడ్డిగారి దగ్గరనుంచి ప్రారంభిస్తారా? లేక తిండిలేక మలమల మాడేవారి దగ్గరనుంచి ప్రారంభిస్తారా? నీవు ఎంతత్యాగం చేయడానికి సిద్ధంగావున్నావు? ఎంతపన్ను వేసుకోడానికి సిద్ధంగావున్నావు? నీవు Planning Commission రిపోర్టులో చేసిన recommendations ఏమిటి? పేదవాళ్ళమీద పన్నులు వేయడానికి ఇప్పుడు తయారు అవుతున్నారు దీనిలోవుండే social justice ఏమిటి?

An hon. Member —On a point of order, Sir, నీవు నీవు అంటున్నారు అల్లా అనడం చాలా అన్యాయం

Mr. SPEAKER —'నీవు' అనేది ఎవరినీ ఉద్దేశించినది కాదు అది indefinite person.

Sri PILLALAMARRI VENKATESWARLU —అవునండి మీకు విన్నవించుకునేదిఇదే ఈనాడువుండే పరిస్థితులు తీసుకోండి మనం వ్యవసాయ సంస్కరణలు అమలుచేయకుండా taxation తీసుకువస్తున్నాము. పెద్దవాళ్ళమీద పన్నులు వేయకుండా పేదవాళ్ళమీద పన్నులు వేయడానికి చూస్తున్నాము ముందు పెద్దవాళ్ళమీద పన్నులు వేసి తరువాత పేదవాళ్ళమీద proceed అయితే బాగుంటుంది. అట్లాకాకుండా మీపార్టీ సభ్యులు అంగీకారం లేకపోయినా అమాయికులమీద taxation తీసుకురావడానికి పూనుకుంటారా? నేను అందరి సభ్యులకు appeal చేస్తున్నాను ఇదిపార్టీ question క్రింద తీసుకోకుండా మన taxation system ఏవిధంగా వుండాలనేది విచారణచేయించండి 15 రోజులలో అందరికి ఉపయోగకరమైన, అంగీకారమైన—భూస్వాములకు జమీందారులకు తప్ప మిగిలినవారందరికి అంగీకారమయిన—రిపోర్టు తీసుకువస్తాము ఈ రివెన్యూ డిమాండు చూస్తే ప్రజలకు నష్టంకలిగించేదిగా వుందని ఖచ్చితంగా రుజువు అవుతుంది దీనినిమార్చి మేము చెప్పినవిధంగా సంస్కరించాలని మంత్రివర్గాన్ని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను

* Sri P. NARASIMHAPPA RAO — అధ్యక్షా, ఈ డిమాండుపై కొంతవరకు నేను discuss చేయడానికి నిశ్చయించుకున్నాను ఇదివరకు బ్రిటిషు ప్రభుత్వము వుంటున్నప్పుడు ప్రజలందరూ కూడా కాంగ్రెసు పరిపాలన వస్తుంది, చాలా సుఖపడతాము అని అందరూ కూడా చాలా సంతోషించారు. ప్రతివాళ్ళు కూడా కాంగ్రెసు వస్తే ఏదో మేము సుఖిస్తాము, అనుభవిస్తాము అనుకున్నారు నాకు కూడా చిన్నతనంలో అదే ఉద్దేశంగా వుంటూ ఉండేది. ప్రస్తుత పరిస్థితులు చూస్తే రాను రాను పడి పోతున్నాయి స్వరాజ్యం వస్తుంది, ఇతర దేశాల మాదిరిగా మనంసుఖించుతాం, ఇతర దేశాలలో మోటారు కారు రు. 200 లకు దొరుకుతుంది మనదేశంలో రు. 20,000 లు అవుతుంది మనం ఈ రకంగా సుఖంగా వుండాలంటే వుండలేము. మన దేశములో పన్నుల భారం ఎక్కువ అవుతోంది, ప్రతివారికి చాలా కష్టంగావుంది అసలు ఖజానాలో డబ్బు లేని పక్షంలో పనిసాగదు అని నేను తలుస్తాను మన ముఖ్యమంత్రిగారు చెప్పారు. వారు ఖజానా విషయంలో చాలా నిష్కర్షగా వుంటారు కాబట్టి దానిని గురించి శిస్తు వేయడం మంచిపనే. అయితే తారతమ్యాలు కొద్దిగా తీసుకోవాలి.

VOTING OF DEMANDS FOR GRANTS—(Contd.)

DEMAND NO. I – LAND REVENUE

(Sri P Narasimhappa Rao) [19th July 1955

Electricity ఉపమానం మీద తీసుకువచ్చి, చిన్నవారు పెద్దవారు నీరును కూడా ఒకే విధంగా అనుభవిస్తున్నారు గనుక అందరికి ఒకే విధంగా శిస్తు వుండాలి అన్నారు Income tax తీసుకోండి రు 3000 లు పై రాబడి వారికే పన్ను వున్నది, ఈ లోపువాళ్లకు ఎందుకు tax లేదు? కనుక తక్కువ వున్నవాళ్లకు, 10, 15ఎకరాలు వున్నవాళ్లకు తగ్గించి హెచ్చుగా వున్నవాళ్లకు ఎందుకు వేయకూడదు? దానిని గురించి ఆలోచించాలని నేను ముఖ్యంగా కోరుచున్నాను మన సిబ్బందిని కంట్రోల్సు వచ్చిన తరువాత చాలా వరకు పెంచేసారు పెంచినవారంద రిని తీయాలంటే చాలాకష్టం వారి ఉద్యోగాలకోసం ఒకటొకటిగా పెంచు కుంటూ వచ్చారు ఖర్చుతగ్గించుకొని కాపురం చేయాలని వారి కెంతమాత్రం లేదు అరవరాష్ట్రంతో మనం కలిసి వున్నాం మొన్న మొన్నటివరకు విడిపోయి రెండు సంవత్సరాలైనది విడిపోయి క్రొత్తగా కాపురం పెట్టేటప్పుడు అనేక కష్టాలు వుంటాయి రెండవ ఇంటికి వచ్చేటప్పుడు సరిగ్గా సామానులు మొదలైనవి ఏర్పాటు చేసుకోవాలి ఇందు నిమిత్తంమై మన రాష్ట్రంకూడా కొంత ఖర్చు చేయవలసి వున్నది ఇది పేద ప్రజానీకానికి తగలకుండా చేయాలని నేను కోరుచున్నాను.

ఇప్పుడు ఎస్టేటు అబాలిషన్ ట్రిబ్యునల్ అని ఒకటి ఉన్నది ఎస్టేటులు అన్నీకూడా అబాలిష్అయి 6, 7 సంవత్సరాలైనా యీ ట్రిబ్యునల్‌లో త్రిమూర్తుల్లా ముగ్గురు జడ్జీలను వేశారు. వారు ఆ చివరనుంచి యీ చివర వరకు తిరిగారుగాని చేసేపని కనిపించదు పనిచేసేది ఒక జడ్జి, కాని మిగతా యిద్దరు జడ్జీలు సంతకాలు పెట్టనిదేకాదు. ఎందుకీ యిద్దరు జడ్జీలు? ఈచివరనుంచి ఆచివరవరకు తిరిగారుగాని ఒక కేసుఅయినా సెటిల్‌మెంటుచేసినట్టు కనిపించదు ఇది లాయర్లకోసము వారికోసము యీ ట్రిబ్యూనలుపెట్టారుగాని ఇదిఅనవసరం. ఒకజడ్జివుంటేచాలు ఖర్చు మిగులుతుంది అది ఒకపాయింటు చెబు తున్నాను. రెండోది సర్వేసెటల్మెంటు ప్రారంభించారు. ప్రారంభించి సుమారు ఆరుసంవత్సరములైనది ఎస్టేటులు తీసుకునికూడా 6, 7 సంవత్సరములైనది. ఈ ఆరు సంవత్సరాలనుంచీకూడా సర్వేసెటిల్మెంటు ఎంతవరకు జరిగిందో తెలి యదు. ఇది రైతులు బ్రతికుండగా జరుగుతుందని నమ్మకం కనిపించదు. పాలకొండ తాలూకాలో బొబ్బిలి ఎస్టేటు తీసుకున్నాను ½ ఎకరము నకు రెవిన్యూశిస్తు తగ్గడంలేదు. సర్వేసెటిల్మెంటు ఎప్పటికి చేస్తారు? ఈ సర్వే సెటిల్మెంటు ఎంతవేగిరంచేస్తే అంతమంచిది. శిస్తు పెంచడం తగ్గలేదు. ఇది రైతుల జీవితకాలంలో సెటిల్ చేస్తారా అనిపిస్తున్నది సర్వేకు ఎంతకాలం పడుతుంది? ఇప్పుడు సుమారు ఆరు సంవత్సరాలైనా ఏమీ సెటిల్‌మెంటుకాలేదు. ఇంక ఎన్ని దశావతారాలు ఎత్తుతారో అదికూడా చెప్పవలసినదని ప్రార్థిస్తున్నాను. ఇప్పుడు staff వున్నది రెవిన్యూస్టాఫ్ వున్నది పద్మనాభరాజుగారు చెప్పినట్టు కలక్టరుని తీసివేయమని చెప్పడంలేదు. ఏమంటే వారులేనిదే పరిపాలన జరగడం కష్టం. మనం అమెరికాలాగ ఏఏ గవర్నమెంటువస్తే ఆ గవర్నమెంటు staff మారుతూ వుంటే పరిపాలన వ్యవహరించలేమని అనుకుంటాను అయినా staff ను పెంచడం ఎక్కువ అయిపోయింది. సాధారణంగా ఏ డిపార్టుమెంటుకు ఆ డిపార్టుమెంటు వుద్దేశం

ఉంటుంది తహసీల్దారున్నా రనుకోండి. ఒక తహసీల్దా రుండగా ఎలక్షను తహసీల్దారును, పోరంబోకు తహసీల్దారును వేశారు. ఇలా ఈతహసీల్దారు, ఆతహసీల్దారు అని అనేక తహసీల్దార్లను వేశారుగాని staff ను తగ్గించలేదు. పోరంబోకు తహసీల్దారు ఎందుకు? మామూలు తహసీల్దారు ఆపని చెయ్యలేడా? లోన్సుతహసీల్దారును వేశారు అదిఎందుకు? మామూలుతహసీల్దారు చాలడా? ప్రతి 300applications పైనవచ్చినపుడు యింకొకతహసీల్దారును వేయాలట అయినా యీపోరంబోకుతహసీల్దారులు ఏమీ సెటిల్ చెయ్యలేదు Staffను పెంచారుగాని పనిఏమీ జరగలేదు కాబట్టి స్టాఫును తగ్గించవలసినదిగా మనవిచేస్తున్నాను Minor irrigation works వున్నాయి మైనరు యిరిగేషను వర్కుస అంటే ఏమిటి? P W. D. ఉండగా తహసీల్దారుకు ఎందుకు అప్పచెప్పారీ మైనరు యిరిగేషను? తహసీల్దారుకు టెక్నికలుగా ఏమితెలుసు? ఆతహసీల్దారు రెవిన్యూటెస్టులు పాసు కావచ్చుగాని మైనరు యిరిగేషనుగురించి ఏమితెలుసు? ఈమైనరు యిరిగేషనుపనిని ఎందుకు P W D కి అప్పచెప్పకూడదు? ఎందుచేతనంటే Grow More Food డిపార్టుమెంటు వున్నదనుకోండి, అది ఏమి వర్కుచేస్తున్నదో తెలియదు అది వట్టివేస్టుక్రింద కనుపిస్తున్నది అందుచేత యీ అనవసర డిపార్టుమెంటులను తగ్గించి దుబారా ఖర్చు తగ్గించాలని రెవిన్యూమంత్రిగారికి ముఖ్యమంత్రిగారికికూడా మనవి చేస్తున్నాను

Sri M. R. APPA RAO :—Mr. Speaker, Sir, I rise to support the Demand moved by the Hon Revenue Minister, and in supporting I want to make a few observations. Last year there was some agitation about inams and the Andhra Provincial Congress Committee passed a resolution on inam lands asking the Government to pass inam legislation. There are cases of inam ryots in many places who are being evicted after 15 or 20 years or sometimes 30 years of occupation of lands by ryots. So I request the Government to bring this inam legislation immediately, and if there is necessity, inams, where services are still being rendered, they may be exempted. But in cases where services are not being one, impose some taxation. As in Madras we also require the Tenants Protection Act, or something like that on the lines of the Tanjore Tenants and Pannayals Protection Act. There are many cases of hardships, and the tenants are not given rights though they have been cultivating the land for a long time. So this anomaly should be set right immediately or as soon as possible by the Government.

Coming now to Survey and Settlement operations I think there should be some increase of staff to enable these operations being done more expeditiously. As it is, the Survey and Settle-

ment officers say that it would not be possible to finish the work within the next five or six years So I request Government to go into this question immediately and see that some more Survey and Settlement officers are appointed so that that work may be completed as soon as possible.

Then coming to the taxation measures I think the Hon. Minister was referring to some taxation in dry areas. I feel the dry areas should be entirely left out, and no taxes should be imposed on them Last year we promised at the time of the elections that land revenue of ten rupees and below would be exempted from taxation. Now on reconsideration we feel that it is not possible to do so, for if we exempted them we would be running into a deficit of one crore of rupees. Now, by not giving that concession to the small ryots the State is not in deficit to that one crore. Now this additional water tax, on the top of the present low prices and on the top of the fact that we have not given exemption of land revenue on pattas paying a kist of Rs. 10 and below, will affect the ryots very hard. Therefore we should reconsider and postpone, if not abolish, this water tax for some time If necessary we can levy a betterment tax on the projects to come, because those people who are benefited by them, should pay, otherwise it is not possible for us to do any more developmental work. Also, last year, in the Congress Legislature Party we decided to impose a surcharge on income. So if we stop this 25 per cent uniform regressive taxation we can make good the amount by levying in its stead the tax suggested by me.

Now, about banjar lands, in some areas, the forest area is not in proportion to the forest area suggested by the Forest Commission. If we take some taluks, like Nuzvid taluk, there are no banjar lands there except forest area. So when you come to the question of allotment of banjars to the poor people I suggest that exemption should be given to taluks like Nuzvid, where there is overwhelming forest area and the banjars should be allotted to the landless poor Last year, I presented many applications, nearly 2,000 or 2,500, to the Hon. Revenue Minister, and I told him about this matter, and he was kind enough to say that special consideration should be shown to the taluks where the forest area is more than what is necessary. So I request the Hon. Revenue Minister through you, Sir, to make special exemption in the case of those

tracts where the forest area is more than what is necessary. Finally I come to the case of village officers. They are doing a lot of work. Their salary should be increased so that they may do satisfactory work They are at present doing work very much more than what they were doing five or six years ago. With these few remarks I close my spech, and I hope Government will attend to these matters.

The House rose for lunch, to meet again at 3-00 P.M.

## (After Lunch)

*Sri C. V. SOMAYAJULU – అధ్యక్షా, ఈ రోజున తీసుకొని రాబడినటువంటి demand చాలా justified అని దానిని ఆమోదించ వలసి నదిగ గౌరవనీయులగు మంత్రిగారుకోరారు కాని అదిఏమాత్రం ఆ రకంగా కనబడలేదు దానిని ఆమోదించలేమని తెలియజేస్తున్నాను కారణం ఏమంటే ఏ డిమాండు తీసుకొని వచ్చినప్పటికీ, ప్రస్తుత ప్రభుత్వ వైఖరిచూస్తే దీనికి వెనుక ఒక కాంగ్రెసుపార్టీ, భూస్వామ్యవిధానం అనేటటువంటిది, పెట్టుబడి దారి విధానం అనేటటువంటిది, ఉంటూనే ఉంటుంది. అదేఉద్దేశాలతోనే అన్ని తీసుకొని రాబడుతున్నాయి అని మేమందరం అభిప్రాయ పడుతున్నాము. అందుమూ లంగా దానిని ఆమోదించడానికి వెనుకకు జంకవలసివస్తుంది ప్రస్తుతం బంజర్ల విషయం తీసుకుంటే బంజర్లు పేదరైతులకు ఇచ్చేముందు first preference రాజ కీయబాధితులకు అని చెప్పబడింది. ఇది ఏ constitution లో ఉందో మాకుబోధ పడడంలేదు. పోతే Planning Committee లను ప్రతిదానికి తీసుకొనివచ్చి చూపిస్తూవుంటారు దేశాన్ని అంతటిని బాగుచేయుటకు, దేశాన్ని అన్ని విధ ములుగ ముందుకు తీసుకొని వచ్చుటకు Planning Committee లు పెద్ద పెద్ద plan లు వేసినవి అని చెప్పుతూ ఉంటారు కాని Planning Committee లో ఉన్నటువంటి సలహా ఇక్కడ ఉన్నట్లు కనపడుట లేదు. పైగా ఎక్కడ కూడ ఇదివరకు occupy చేసిన రైతులను, సాగుచేసుకొంటూ ఉన్న రైతులను ఆభూములనుంచి ఎట్టిపరిస్థితులలోనూతొలగించుటకువీలు లేదని,ఇదిసాంఘికసంస్కా రము కాబట్టి, సంఘంలో చేయవలసిన మార్పు కాబట్టి, సంఘం అంతా సమానం కాబట్టి దీనిలో preference అనే విషయం లేదని Planning Committee వారు సూచించినట్లు విశదంగా కనబడుతుంది అటువంటి పరిస్థితులలో దానిని తీసుకొని రావడం అంటే అది కేవలం పార్టీదృక్పథం ఏదోపార్టీ ప్రియత్వమో లేక బంధు ప్రియత్వమో ఏదోవాండ్లకు దగ్గరఉండే వాండ్లకు ఉపకారము చేసుకొనేటటు వంటి ఉద్దేశమో అని అనిపించకతప్పదు అది clear గా కనబడుతున్న విషయం. అయితే దేశసేవకోసం ఇదివరకు త్యాగాలుచేసిన వాండ్లకోసం పాటుపడ్డ వాండ్ల కోసం బహుమతులు ఇవ్వడం అనేటటువంటిది మేము కాదనిచెప్పలేదు. కాని ఇది ప్రత్యేకంగా వారినిధిలోనుంచి, ఇదివరకు కొంతమందికి ఏదో ఇటువంటి విష యాలు వచ్చినప్పుడు పార్టీనిధిలో నుంచి ఇవ్వడానికి కొన్ని సూచనలు కూడ ఈమధ్య పేపరులో చూస్తూఉన్నాం. ఆ విధంగా బహుమతులు ఇవ్వ

వచ్చును. Pension లు ఇవ్వవచ్చును ఎన్ని ఇచ్చినా వామపక్షీయులకు ప్రతిపక్షంవాండ్లకు వ్యతిరేకభావములేదు. కాని ఈ విధంగా వాండ్లదే first preference అని చెప్పుతూ తక్కిన పేదప్రజానీకాన్ని వెనుకకుత్రోసి వాండ్లను ముందుకు తీసుకొనిరావడం సమంజసంగా లేదు అనేటటువంటి విషయంమాత్రం సామ్యవాదసిద్ధాంతానికిగాని, దాని అనుసరిస్తున్న పార్టీప్రభుత్వానికిగాని సబబుగ లేదని మాత్రం చెప్పదలచుకొంటున్నాను పోతే project area ల క్రింద auction పద్ధతి అనేటటువంటిది, రెండో విషయం project area. Project area అనగానే ముఖ్యంగా అందరికీ ఆకర్షవంతమైన విశేషం. ఎందుచేతనంటే తతిమ్మా బంజర్లలాగ కాకుండా project area క్రింద మున్ముందు అభివృద్ధికరమైనటువంటి నీటిపారుదల వగైరాలు అన్నీ వస్తాయి అనే విషయం అందరికి తెలుసు కాబట్టి ఆకర్షవంతముగా ఉంటుంది దానిక్రిందికి ఒక్కుమ్మడిగ అందరు రావడం అనేటటువంటిది సంభవిస్తుంది విధిగా అక్కడ competition ఉంటుంది Competition అంటే మనకందరకు తెలుసు. Socialist pattern of society తయారు చేసేవారికి ముఖ్యంగా తెలుస్తుంది Competition లో పెద్దవాండ్లముందు బీదవాండ్లు ఆగలేరు అనేటటువంటిది అందరికి తెలిసినవిషయమే అటువంటప్పుడు పెద్దవానితో బీదవానిని పోటీపెట్టడం అనేటటువంటిది కేవలం డబ్బు గుంజుకోవడమో లేకపోతే ఇంకొక విధానమో నాకు అర్థంకాలేదు. అయితే ప్రభుత్వానికి Revenue కావలెనంటే revenue తీసుకో డానికి అనేక మార్గాలు ఉన్నాయి. ఆ మార్గాలన్ని అవలంబిస్తే చాలాబాగా ఉంటుంది కాని ఇక్కడమాత్రం విశాలదృక్పథంతోటి Planning Committee వారు ఇచ్చేటటువంటి సూచనలతోటి ఏకీభవించడం చాలామంచిది మీరుచెప్పుతూ ఉన్నటువంటి Planning Committee లోనే ముఖ్యంగా వారుచెప్పినటువంటిది, శాసనసభలో ప్రశ్నల కాలంలో ముఖ్యంగా వచ్చింది Consider చేస్తారా, తిరిగి ఆలోచిస్తారా అని అడిగినప్పుడు కూడా అటువంటిది ఏమీలేదన్నారు. కాని Planning Committee సూచనమాత్రం ఇందుకు విరుద్ధంగా ఉందని మనవిచేయదలచుకొన్నాను

ఇదివరకు కొన్ని States లో ఈ రకంగా తీసుకొన్నట్లుగాను, Planning Committee సూచన ప్రకారం అమలుచేస్తున్నట్లుకూడా నిదర్శనాలు మీరుఇచ్చారు.

Radical land reforms have been carried out in Uttar Pradesh. They enable all persons in cultivating possession to retain their lands and to acquire ownership rights. The policy underlying the legislation is that none in cultivating possession should be dispossessed of his land. A similar provision has been made in the Delhi Land Reforms Act అనిఉన్నది ఈ రకముగ చెప్పుతూ ఉన్నపుడు మన Planning Committee వారు పైనుంచి సూచిస్తున్నపుడు Central Government ఆదేశం అయినపుడు, దానిని ఏ విధంగా మనము ఎందుకు మార్పు చేసికొనవలసి వచ్చిందో నాకు బోధ పడడంలేదు. అందుచేత ప్రస్తుతం ముఖ్యంగా ఈ బంజరు భూములనుంచి రైతులను తొలగించడం అనేటటువంటిది ఎంత

మాత్రం justified demand కాదు ఆరకంగా మేము చేస్తాం అంటే ...కం దీనికి ఆమోదం దొరకడం దుర్లభం అని మనవి చేస్తున్నాను ఇదేవిషయం ఉమ్మడిరాష్ట్ర Assembly లో కూడ వచ్చింది అప్పుడు కాంగ్రెసు ప్రభుత్వం అక్కడ బలంగా ఉండేది ఇటువంటి motions వస్తే దానిని త్రోసివేయడం జరిగింది కాని inevitable గా తరువాత, మన పోయినప్రభుత్వంలో, ప్రభుత్వానికి బలముచాలక, దానిని అంగీకరించడం జరిగింది తప్పకుండా దానిని పంచిపెట్టుతామని చెప్పడంకూడ జరిగింది కాని ఈ శాసనసభ మొట్టమొదట ప్రారంభమైనపుడు, ఆనాటి అందరి ప్రసంగాలు చూస్తే వీరి తత్వం ఆనాడే బోధపడింది ఆనాడుకాంగ్రెసు ఐక్య—కాంగ్రెసు అనిచెప్పి ఏదోవిజయాలు సాధించామని వారి విజయాలు పెద్దగాచెప్పారు నిజమే ఈ నాడు ఉన్నటువంటి అ...బిలో పూర్తిగాబలం ఉంది ఏకారణంచేతనో ఇదివరకు చేసినటువంటి వాగ్దానములను వమ్ముచేస్తూ, పెదరైతులకు పంచిపెట్టుతామని చెప్పినటువంటి బంజర్లను వెనుకకు త్రోసిపెట్టుతూ ఈరకముగ కాలక్షేపము చేయడం జరుగుతుంది అందుచేత ముఖ్యంగా దీనిలోఉన్న principles socialist society అయినపుడు, society లో అడుగుభాగములోనున్న వాండ్లకు ముందు సదుపాయములు చూడవలసిన బాధ్యత ఉన్నది పోతే మనలోఉండే upper classes వాండ్లకు first preference ఇస్తామనడం సమంజసంకాదు అది ఒక పాయింటు. తరువాత ఈప్రాజెక్టు area క్రింద auction పెట్టితే అందరు అక్కడ మూగి, పెద్దలైన ఏకొద్దిమందికో ఎక్కువ ఎకరాలు సంపాదించుకునే అవకాశం వస్తుంది తన్మూలంగా మీస్వంత సిద్ధాంతమైనటువంటి, "ceiling fixation" అనే సిద్ధాంతానికే భంగం కలుగుతుంది అందుచేత ఇది ఎంతమాత్రం సమర్థనీయంగా లేదనిచెప్పి విరమిస్తున్నాను.

Sri T. RAMACHANDRA REDDI .—అధ్యక్షా, రివిన్యూశాఖా మంత్రికై చంద్రమౌళిగారు ప్రతిపాదించిన ఈ డిమాండు తీర్మానాన్ని బలపరుస్తూ అందులో కొన్ని సవరణలు గురించి మాట్లాడదలచుకొన్నాను ముఖ్యంగా మన ఆంధ్రదేశములో సన్నకారు రైతులు ఎక్కువమంది ఉన్నారనే అభిప్రాయముతో గత మంత్రివర్గము పదిరూపాయల శిస్తు మినహాయింపుచేస్తామని చెప్పిన తరువాత ప్రతి రైతుకూడ చాలా ఆశతో ఉండేవాడు కాని తలవని తలంపుగా మార్పులు రావడంవల్ల ఈ పదిరూపాయల శిస్తు మినహాయింపు యివ్వటానికి వీలులేదని ఈ ప్రభుత్వమువారు చెప్పుతున్నారు ఈ సందర్భములో ఇటీవలనే, సర్వేపల్లి నియోజక వర్గంనుంచి వచ్చిన కోదండ రామరెడ్డిగారు, మాట్లాడుతూ తమ నియోజక వర్గములో ఎవరు ఈపదిరూపాయలశిస్తు మినహాయింపు కోరడంలేదు అనిచెప్పడంమాకు చాలాఆశ్చర్యంగాఉన్నది అందులో ముఖ్యంగా శిస్తుతగ్గిస్తామంటే ఏరైతు అయినా వద్దు అంటాడా? ఈ విధంగా ఎవరూ చెప్పలేదు. ప్రతిరైతుకూడ ఈ నూతన ప్రభుత్వము రైతుకు సహాకరిస్తుందని చాలా ఆశతో ఉంటున్నాడు ఇటువంటి పరిస్థితులలో మనం ఈ పదిరూపాయలశిస్తు మినహాయింపు చేయకుండా, దానికి తోడు, ఇంకా 14 రూపాయలు వారివద్దనుంచి మనం వసూలుచేయడం అంటే మాత్రం ఇది చాలా శోచనీయంగా ఉన్నది. అందులో ముఖ్యంగా ఇప్పుడు ధాన్యంధర పడిపోయిందనియు వేరుశనగ, ప్రత్తిధరలుకూడా పడిపోయిందని

సమా ... ఆలోచన చేసినప్పటికి ఒక్క మంత్రికూడ వారి ఎంత మాత్రం సహాకరించలేదు అన్న విషయంగూడ ప్రభుత్వదృష్టికి తెస్తున్నాను పోయిన మంత్రివర్గములో వ్యవసాయ శాఖామంత్రి తిమ్మారెడ్డిగారు కూడ వేరుశనగకు కొంతవరకు ఒక **steady price** పెట్టాలని ప్రయత్నం చేశారు కాని, వారు ఏలాటిఫలితము మాత్రము పొందలేకుండాపోయారు ఈనాడు వేరుశనగకు మాత్రం చాలాస్వల్పధర అవుతూఉండే విషయం అందరికి తెలిసిన విషయమే ధాన్యం ధరలుకూడ చాలా హీనంగా ఉంటూన్నవని కూడ అందరికి తెలుసును ఇటువంటి పరిస్థితులలో మనము ఈనీటితీరువ హెచ్చింపు చేస్తేమాత్రం రైతులకు చాలా అన్యాయం చేసినవాళ్ళమవుతామని మరచిపోకూడదు అందులో మనము ఇప్పుడే ఎన్నికై వచ్చాము, 5, 6 మాసాలుకూడ కాలేదు అప్పుడే ఈరైతాంగాన్ని మరచిపోయామంటె, మరల రైతాంగం వద్దకు మనంపోవలసి యుంటుందనేది మనం మరచిపోకూడదు ఏపని మనం చేయవచ్చు, ఏపని చేయకూడదు అని ఆలోచించి చేసినట్లయితే మనం రైతాంగానికి ఎక్కువ సేవచేసిన వాళ్ళమవుతామనేది జ్ఞప్తి ఉంచుకొంటారని ఆశిస్తున్నాను మాప్రాంతములో ఏటికాలువలు నుంచి 3, 4 మైళ్ళ దూరము 2, 3 వందల ప్రజలు తెల్లవారుజామున 4 గంటల నుంచి 9 గంటలవరకు కాలువలు త్రవ్వుకొంటూ నీళ్ళు పారించుకొంటూ ఉంటారు. అటువంటి వాటికికూడ నీటితీరువ వేయుడమంటె అంతకంటె ఘోరం లేదు. ఏదో ఇక్కడ మంత్రివర్గము కూర్చొని ఎవరో ఇదిచేయవచ్చునని చెప్పినంత మాత్రాన ఆలోచన లేకుండాచేస్తే మరల మనం గ్రామాలలోకిపోతే చాలాకష్టంగా ఉంటుందనే విషయం జ్ఞప్తి చేస్తున్నాను.

తరువాత ఈపోరంబోకు భూములు, ఇవన్నీ పేదలకు ఉచితంగా ఇస్తామని మొదటఅన్నాము కాని ఈనాడు శివాయిజమా భూములుగాని, పోరంబోకులుగాని ద్రవ్యానికి అమ్మకం జరుగుతున్నది ఇందులో చాలాపొరబాటు చేస్తున్నాము. అందులో ముఖ్యంగా సన్నకారు రైతులు ఎన్నో సంవత్సరములనుంచి కష్టపడి చేసుకొంటున్నటువంటి భూములను రాజకీయబాధితులకు ఇవ్వడమనేది చాలా ఘోరంగా కనిపిస్తున్నది కావలసివస్తే రాజకీయబాధితులకు వేరే భూములు ఇవ్వవచ్చుగాని బీదప్రజలు ఎంతో పెట్టుబడిపెట్టి చేసుకొంటున్నవి ఇవ్వడం ఏమాత్రం న్యాయంగాదు అని మీద్వారా విన్నవించుకొంటున్నాను

ఇక, రివిన్యూ డిపార్టుమెంటులో ఏవిధంగా పరిపాలన జరుగుతున్నదో దాన్నిగురించి ఒక విషయం మనవిచేస్తాను. ఆ డిపార్టుమెంటులో వ్యవహారం చాలా మందబడి ఉంటుంది. ఒక చిన్న ఉదాహరణం చెప్పుతున్నాను. ఒక చిన్న కాలువ విషయంలో మార్చి 24 వ తేది ఒక **estimate** తయారు అయింది. అది **sanction** అయిపోయింది కాని ఆ పనిని 31-3-1955 లోపల ముగింపుచేయాలని రివిన్యూ అఫీసరు మార్చి 28వ తేదీన తాకీదు పంపిస్తారు ఆ విధంగా 1½ మాసముల క్రింద చేసిన ఉత్తరువును, రెండు రోజులు గడువుఇస్తూ అంతలోపల చేయాలని చెప్పి పంపడం ఎంత అసందర్భంగాఉందో గమనించవలసిందని, ఇటువంటివి జరుగకుండా తగుచర్య తీసుకుంటారని రివిన్యూ శాఖామాత్యులు చంద్రమౌళిగారికి మీ ద్వారా మనవిచేసుకొంటున్నాను. ఈ అవకాశం యిచ్చినందుకు మీకు నా ధన్యవాదాలు అర్పిస్తున్నాను.

* Sri PRAGADA KOTAIAH — అధ్యక్షా, తమరు ఇచ్చిన ఈ అవకాశాన్ని పురస్కరించుకొని ఒకటి, రెండు విషయాలు ప్రభుత్వ దృష్టికి తీసుకొని రావడానికి ప్రయత్నంచేస్తాను

ముఖ్యంగా, యుద్ధానంతరం ఆహార ధాన్యాల ధరలు విపరీతంగా పెరిగిపోయిన తరువాత, దేశంలో చాలామంది ప్రజలకు చేసుకోడానికి వృత్తి లేకపోనందున భూమిమీద వొత్తడి చాలా పెరిగింది ఈ వొత్తడి పెరిగినందు వల్లనే, బంజర్లు కానివ్వండి, పోరంబోకులు కానివ్వండి, గొంకలు కానివ్వండి, పేటలో ఎక్కడ ఖాళీ కనపడితే అక్కడ పేదలు ఆక్రమించు కోడానికి ప్రారంభించారు కాని దీనికి ఒక క్రమమైనటువంటి విధానాన్ని ప్రభుత్వము నిర్ణయించి, అర్హమైనటువంటి భూములను పేదలకు పట్టాలుఇచ్చి ఉంటే ఈ వేళ ఆంధ్రదేశములో అట్టే వివాదమైన విషయాలు ఉండెవికావు కాని ఈ విషయములో ప్రభుత్వము కాలయాపన చేసింది ఈ కాలయాపన చేయడంలో ముఖ్యంగా కరణాలు, Revenue officers చాలావరకు కారణమనే విషయం మీదృష్టికి తీసుకొని వస్తున్నాను. ఎందుకనగా, ఈ భూములు పేదవాళ్ళు సేద్యంచేస్తున్నారా, లేదా అనే నిర్ధారణకు ఒక B. Form కావాలి ఈ B Forms అన్నీ కరణాలు తమ ఇండ్లలోనే కూర్చొని తయారుచేస్తూ ఉంటారు అందువల్ల వివాదాలు రావడానికి అవకాశము ఏర్పడుతున్నది కాని, ఆ ప్రాంతానికి సంబంధించిన Deputy Tahsildar, Revenue Inspector, కరణము, వీరు ఒక రోజున tom tom వేసి, బంజరు భూములను సాగుచేసుకొంటున్నవాళ్ళ పొలాలు పరిశీలించి B forms ఇవ్వబడునని ప్రకటించి, ఆ విధానాన్ని అవలంబించివుంటే అప్పుడు తగాదాలు రావడానికి అవకాశాలు ఉండేవికావు

ఇప్పటివరకు అట్లాంటివిధానము అమలులో లేకపోయినప్పటికినీ, యికముందు అయినా యీబంజర్లు సాగుచేసుకుంటున్న సందర్భములో బి ఫారములు వ్రాసేటప్పుడు కరణములు వారి యిళ్లలో కూర్చొని వ్రాసేవిధానము కాకుండా, ఆగ్రామానికి సంబంధించిన బంజర్ల విషయములో ఒకటి, రెండు, మూడు రోజులు వాయిదాలపద్ధతిపై, రెవిన్యూ యినస్పెక్టరు, డిప్యూటీ తహశీలుదారు, కరణము ఆసాగుచేసే రైతులను వారిఎదుటకు పిలువనంపి, విచారించి, వారి ఎదుటనే బి ఫారములు నమోదుచేస్తే, బహుశ చాలావివాదములు తగ్గిపోవటానికి అవకాశం వుంటుందని మనవిచేస్తున్నాను మరొకవిషయము యేమిటంటే, ప్రతి గ్రామంలో కూడా అచ్చంగా ధనవంతులు వుండరు, చాలామటుకు పేదవారే వుంటారు గనుక పేదవాళ్ళుగూడా ఒకటి, రెండు పశువులు పెట్టుకొంటారు గనుక ఆ గ్రామానికి ప్రక్కగా యీ పశువుల నన్నిటిని మంద వేసుకొనటానికి కొంత ఖాళీస్థలము, grazing ground ప్రతిగ్రామానికి అవసరమయియున్నది. ఈరోజున గ్రామాలకు వెళ్ళిచూస్తే, యీస్థలములు ఎక్కడను కనబడవు. కాని కరణము వద్దనున్న అడంగులు తీసిచూస్తే, అందులో యీ grazing ground వున్నట్లు కనబడుతుంది. దీని విషయం పూర్తిగా విచారించగా, యీ స్థలములు ఏ ధనవంతుల చేతిలోనో వుంటూవుంటవి లేదా కొంతమంది ఆక్రమించి అయినావుంటారు. లేకపోతే, అది పట్టాభూమిగా మార్పించిఅయినా వుం

టూరు కాబట్టి యిటువంటివి జరగటానికి అవకాశము లున్నప్పుడు గ్రామాలలో చాలామంది పేదవాళ్ళు వాళ్ళయొక్క పశువులు పగలంతా గంటలకొలది ఎండ లోనూ, రోడ్లమీద నిలబడవలసిందే తప్ప వాటికి ఎక్కడాగూడ నిలవటానికి చారెడు స్థలమైనా లేని పరిస్థితులు వున్నవి మనము పాడి, పంటలుకొరకు పశువు లను అభివృద్ధిచేసుకోవాలని అనుకుంటున్నాము గనుక ప్రతిగ్రామమునకున్నూ, పది, పదిహేను ఎకరాల భూమి grazing ground క్రింద ఏర్పాటు చేయవ లసిందిగాను యీ విషయములో ప్రత్యేకశ్రద్ధ తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను

తరువాత రెవిన్యూకు సంబంధించినంత వరకూ ఏదైనా ఒకకాగితము పం పితే, అది సంవత్సరాల తరబడి ఎక్కడనో ఒకచోట వుంచబడుతుంది. దానికి సమాధానమురాదు నిజానికి అదిఎక్కడ ఎవరివద్ద వున్నదనిగూడా పత్తాలేకుండా వుంటుంది ఇటువంటివి లేకుండా సర్దుబాటు చేయాలంటున్నాను ఉదాహరణకు మా గుంటూరుజిల్లా, చినగంజాము గ్రామానికి చెందిన సర్వే నెంబరు 608 గల సుమారు 12వందల ఎకరాలభూమి యింతవరకు Government of India వారి స్వాధీనములో వుండేది. ఆభూమిలో కొంతభాగం ఉప్పుపండదు. ఇందులో సుమారు 6వందల ఎకరాలభూమి సాగుకు లాయికుగావుండి, పంటలు పండించటా నికి అనువైన భూమిగావున్నది ఇదివరకు ఎప్పుడో 1952వ సంవత్సరములోనే, యీభూమిని Government of India వారి వద్దనుంచి తీసుకొని పేదవాళ్లకు పంపకముచేయమని ప్రభుత్వానికి ఒకదరఖాస్తు యిచ్చివున్నాము దానివిషయము యేమి అయినదిన్నీ తెలియదు దానికి యిప్పటికి 10, 12 reminders కూడా యిచ్చాను ఈవిషయము యిప్పుడు ఏ stage లో వున్నదో గూడా తెలియదు. కాబట్టి యిలాంటివి చిన్నచిన్న సమస్యలేకావచ్చు ప్రభుత్వము యీనాడు పేద వారికి భూములను పంపకము చేయటానికి వుద్దేశిస్తున్నది గనుక, కనీసము పేద ప్రజానీకము కొరకైనా ప్రభుత్వము ప్రత్యేకశ్రద్ధవహించి యీభూమిని త్వరలో పంపకము చేయమని కోరుతున్నాను

ఇవిగాక మాప్రాంతాలలో, రాయలసీమలో వుండే మాదిరి, సొనలు అని వున్నవి. వీటిని spring channels అని అంటారు ఊపూట నీటితో ఆప్రాంతా లలో రైతులు మాగాణీ వ్యవసాయము చేస్తారు రైతులు వారంతట వారే యీ నీటికొరకు దొరువులు సొనలు త్రవ్వుకుని, యీనీటిని వుపయోగించు కుంటారు. ఇటువంటి భూమి బాపట్ల తాలూకాలో సుమారు అయిదువేల ఎకరాల వరకూ వున్నది. రైతులలో ఒక్కొక్కరికి అరఎకరం, ఒకఎకరం, రెండు ఎకరాలు యీమాదిరిగా వుండినవారు చాలామంది వున్నారు ఇటువంటి రైతులనుండి గూడా విధిగా నీటితీరువ ప్రభుత్వానికి కట్టిం చుకుంటున్నారు ప్రభుత్వమువల్ల పసహాయము పొందకనే రైతులు నీరు సమ కూర్చుకునే సదుపాయములు శరీరకష్టముతో చేసుకుంటూంటే, యిటువంటి వారినుంచి కూడా నీటితీరువ నిర్భంధంగా వసూలుచేస్తున్నారు కాబట్టి కనీసము యీ నీటితీరువ అయినను తగ్గించి, ప్రభుత్వం యీ రైతులకు సదుపాయములు చేయాలి. గతప్రభుత్వము గూడా యీ విషయములో వుత్తరువులు యిస్తామని, చెప్పారు. అప్పటి Cabinet నిర్ణయము చేసినట్లు పత్రికలలో గూడా

చూచాను. అలాంటి నిర్ణయము యేదైనా చేసివుంటే, యిప్పుడు యీ ప్రభుత్వము దానిని ఆపివుండవచ్చును. కాబట్టి యీ పటికాలువల విషయము, దానితోబాటు మా బాపట్ల తాలూకాలో వున్న యీ సౌనల విషయము, దొరువుల విషయములో గూడా ప్రభుత్వము ప్రత్యేకశ్రద్ధ వహించి యీపేదరైతులకు నీటితీరువ లేకుండా చేయాలని ప్రభుత్వాన్ని అర్థిస్తున్నాను.

అన్నిటికంటే ముఖ్యమైన విషయము మరొకటి వున్నది బంజరు భూములకు మార్కెటు రేటు యివ్వాలని ప్రభుత్వం అంటున్నది ఎకరానికి 200, 250, 300 రూపాయలు యివ్వవలసిందని ప్రభుత్వము గెజెటులో ప్రకటించారు. తరువాత Betterment tax వేరే వేస్తున్నారు ఇదిగూడా యీ భూములమీదనే పడుతున్నది ఇదికాకుండా మామూలుగా యివ్వవలసిన భూమిశిస్తు, నీటితీరువ కూడా వుంటున్నది ఇదంతా చూస్తే, ఒక్కొక్క ఎకరానికి యివ్వవలసిన డబ్బు ఎంతఅగునో ప్రభుత్వము గుర్తించాలి యిదంతా తీరటానికి సుమారు 20 సంవత్సరాలైనా కావచ్చు నీటితీరువ, భూమిశిస్తు కలిపి ఎకరానికి సాధారణంగా పది రూపాయలైనా వుంటుంది Betterment tax ఎకరానికి మరొక 15 రూపాయలు కావచ్చు దీన్నిఅంతా లెక్కవేస్తే నలభై రూపాయలకు తగ్గదు ఈ సొమ్ము రైతు ప్రతిసంవత్సరము కట్టవలసినదే. ఈవిధంగా యేటా 40 రూపాయలు ఎకరం, ఎకరంన్నర సాగుబడిచేసే సాధారణరైతు 20 సంవత్సరాల వరకు కట్టడానికి వీలుఅవుతుందా అనేది ప్రభుత్వము గుర్తించాలి అందువల్లనే ప్రభుత్వము యీ పేదవాళ్ళయందు సానుభూతి చూపించాలని కోరుతున్నాను. కొంతమందికి యిదివరకు ఉచితంగానే భూములు యిచ్చారుగనుక, మిగతావారికి గూడా ఉచితంగానే యివ్వమని కోరుతున్నాను భూములపై మార్కెట్టు రేటు వేయక Betterment తోటే ప్రభుత్వము తృప్తిపడితే యీసమస్య సామరస్యంగా పరిష్కారము చేయడానికి అవకాశము వుంటుందని ప్రభుత్వానికి విన్నవిస్తున్నాను ప్రభుత్వము వుత్తరువులలో యింకొక ప్రధానమైన మార్పు చేశారు. ఈమార్పువల్ల చాలాచిక్కులు ఏర్పడే అవకాశము వున్నది 1954 వ సంవత్సరం జూన్ 7వ తేదీన ప్రభుత్వంవారు యిచ్చిన జి. ఒ లో రాజకీయబాధితులకు సంబంధించి యీక్రిందివిధంగా చెప్పారు

"In the case of political sufferers where permanent pattas have been granted, no interference on the part of the Government will lie. Where, however, lands have been only provisionally assigned to political sufferers, the assignment shall be confirmed, provided that the lands were not in possession of Sivaijamadars at the time of provisional assignment."

ఈరోంపేరు భూములలో 530 మంది రాజకీయ బాధితులకు ఒక్కొక్కరికి అయిదు ఎకరాలు చొప్పున 2,600 ఎకరాల భూమిని యిచ్చేటట్లుగా మంజూరు చేశామని మొన్ననే మంత్రిగారు చెప్పారు దీనిలో 200 నుంచి 250 మందికి **temporary** పట్టాలు పొందారు కాని మిగతావారు ఆ విధంగా పట్టాలు పొందలేక పోయారు, దీనికంతటికి కారణము బహుశః యీ భూమిని మంజూరు చేసే

## VOTING OF DEMANDS FOR GRANTS—(Contd.)

### DEMAND I – LAND REVENUE.

(Sri Pragada Kotaiah) [19th July 1955

టప్పటికి యీ భూములు ఆక్రమణలో వుండి వుండవచ్చును బహుశ అప్పుడు ఆక్రమణలో వున్నవారికి eviction notices కూడా జారీచేసి వుండవచ్చు కాని వారుఆ భూములనుండి వెళ్ళిపోలేదు అప్పటినుంచి యిప్పటి వరకూ (అంటే, అది జరిగింది 1948-1950 సంవత్సరముల మధ్య) వేలాదిగావున్న యీ ఆక్రమణదార్లు అందరు, ఆ భూములలోనే వున్నారు అందుకనే ప్రకాశం మంత్రివర్గమువారు, గత మూడు సంవత్సరాలుగా ఆ విషయాన్ని గురించి ఆందోళన జరుగుతూ వుండడంబట్టి, దాన్ని జాగ్రత్తగా పరిశీలించి రాజకీయ బాధితులకు తాత్కాలికంగా భూములిచ్చి నప్పటికి, ఆ భూములు యిచ్చేనాటికి వాటిమీద శివాయి జమాదార్లు వుంటే వారందరిని మాత్రం తొలగించవద్దు, వారికే ఆ భూములు యివ్వవలసిందిగా చెప్పారు రాజకీయ బాధితులకు అవకాశమున్నప్పుడు వారికి యితర చోట్లలో భూములు యివ్వవచ్చునని చెప్పారు కాని యీ ప్రభుత్వము వారి కారణములు ఏమిటో తెలియదు గాని మే నెల 2 వ తేదీన జారీచేసిన వుత్తరువులో —

"Regarding assignment of lands to political sufferers, the Government direct that provisional assignment to political sufferers will also be confirmed in all cases, in which the Sivaijamadar was actually evicted for the purpose of provisional assignment, even though such Sivaijamadar might have subsequently come into possession of these lands" అని వున్నది అంటే, Political sufferers కు భూములు మంజూరుచేసే నిమిత్తం ఆక్రమణదారులు ఎవరైనాసరే తాను అప్పటి నుంచి యిప్పటివరకు భూమిని స్వాధీనములో వుంచుకున్నప్పటికిని, అట్టివారందరిని తొలగించాలని అర్థము దానివల్ల 2734 మందిని భూములనుంచి వెళ్లగొట్టవలసిన పరిస్థితి ఏర్పడుతుందని మొన్న మంత్రిగారు యిచ్చిన లెక్కలవల్ల తేలుతున్నది రాజకీయ బాధితులకు భూములు యివ్వకూడదు అని నేను చెప్పడము లేదు వారికి గూడా యివ్వవలసిందనే నేను చెబుతున్నాను కాని నేను మనవి చేసేది ఏమిటంటే, దేశము కొరకు సర్వస్వము ఒడ్డిన దేశభక్తులకు తినటానికి తిండి, కట్టడానికి గుడ్డ లేనివారికి భూములు యివ్వడములో ఏ ప్రభుత్వము అయినను వెనుకంజ వేయగూడదనే అంటున్నాను అటువంటి రాజకీయ బాధితులకు సహాయము చేయవలసిందే, కాని రాజకీయ బాధితుడు అనే పేరుతో వచ్చిన వారందరికోసం 2734 పేదలకు అపకారము జరిగేటప్పుడు, ప్రభుత్వము వారికి సహాయము చేయటానికి మరొక మార్గము ఆలోచించగూడదా? మరల వీరికి యింకొక విధంగా భూములు యివ్వటానికి ప్రభుత్వము ఆలోచించాలని అర్థిస్తున్నాను.

* Sri A. BAPINEEDU — అధ్యక్షా! ఈ బడ్జెట్టులో జిల్లా పరిపాలనలో ఎస్టేట్సు taken over నాటి విషయంలో నేను కొన్ని సూచనలు, అక్కడ జరిగేవిషయాలు ప్రభుత్వానికి మనవిచేసుకొంటాను. ఈ ఎస్టేట్లను ప్రభుత్వంవారు తీసుకొన్న తరువాత కలెక్టర్లక్రింద ఎస్టేట్సు మానేజర్లు అంటూ సీనియరు తహసీల్దారులను వేశారు. వాళ్ళు చేసే అక్రమాలను వారి [illegible] పెట్టినప్పటికి, ఏవిధమైన చర్యలు తీసుకొనకుండా రైతులపై

పెనాలిటీలు వేసి ఎస్టేట్లలోని ప్రజలను అనేకబాధలు పెట్టుతున్నారు జమీందారీ గ్రామాలల్లో పట్టాలు యిచ్చేప్పుడు కూడా ఒకపరిమితి వుండదు, సర్వే జరగని ఎస్టేట్లుకూడా చాలావున్నాయి పట్టాలో వుదహరించిన దానికంటే రైతుల వద్ద యింకా ఎక్కువభూములు వున్నసంగతి అందరకు తెలిసిందే Resurvey, Resettlement కానిదే భూమిని హెచ్చుగా పరిగణించకుండా సరియైన రేట్లు వసూలు చేయాలనిచెప్పి మేము కలెక్టర్లు అందరికి తెలియచేసుకున్నామని ఏమీజరగడానికిలేదు. ముఖ్యంగా ఎస్టేటు తహసీల్దార్లు, సీనియరు తహసీల్దార్లు, క్రిందవుండే రైతులను చాలాబాధలు పెట్టుతున్నారు మైనరు ఇరిగేషనుక్రింద కలెక్టర్లు చెఱువుల మరమ్మతు ఇంతవరకు ఏమిచేసినారన్న విషయం మనం పరిశీలించినట్లయితే, అందులో ఏవో అక్రమము, అన్యాయము జరుగుతోంది అన్నవిషయం ప్రభుత్వ నోటీసులోకి తీసుకురావలసిన అవసరం వుంది చాలా సంవత్సరాలనుంచి ఎస్టేట్లలో వున్న చెఱువుల మరమ్మతులు చేయనిమాటనిజమే ఏమీ పనిచేయకుండానే అక్కడ వున్నటువంటిమైనరు ఇరిగేషను స్టాఫ్, రెవిన్యూ staff, కంట్రాక్టర్లుకలసి పంచుకోవడమేతప్ప వేరు ఏమీలేదు West Godavari లో upland ఏరియాల్లో స్వయంగాచూపించగలను. అందులో ముఖ్యంగా ఈ మైనరు ఇరిగేషను ఓవర్సీయర్లు, సూపర్వైజర్లు కంట్రాక్టర్లు కలిసి 10 తట్టలు మట్టిపోసి చెఱువు ఆయకట్టలు మరమ్మతు చేయాలని 5 వేలో, 6 వేలో, 10 వేలో, ఎస్టిమేట్లువేసి డబ్బు కాజేస్తున్నారు ప్రతి సంవత్సరమునకు రెండు మూడు పర్యాయాలు మరమ్మతులు చేయడానికి బదులు ఎస్టేట్లు తీసుకొన్న 5 సం॥లకు రెండు పర్యాయాలు చెఱువులను మరమ్మత్తుచేసింది ఈ ఎస్టేట్లలో రైతులందరిని కూడా resurvey resettlement కు పెనాలిటీలు వేయకూడదు పెనాలిటీ వేసినప్పటికి సింగిలురేటు వేయవలసింది కాబట్టి జనరలు ఆర్డర్సు జారీచేస్తే చాలా అక్రమాలు జరుగుతున్నాయని ప్రభుత్వానికి రెవెన్యూ మంత్రిగారికి ఇదివరకు మనవిచేశాను 10 రూ॥ల శిస్తువుండే రైతుకు పన్ను తగ్గించాలనే విషయంలో కూడా జనరలుగా agitation వుండవచ్చును అది ఎంతవరకు జరుగుతున్నది అన్న విషయాన్ని మన సోదరులు కనిపెట్టలేదు. భూమికి పన్ను, ఇంటికి పన్ను వున్నదేగాని మనిషికి పన్నులేదు మన వెంకటేశ్వర్లుగారు చెప్పినట్లు తలకాయికి పన్ను వేస్తే తీసివేయవచ్చు. ప్రతి సంవత్సరము రిమిషను ఇవ్వవచ్చును. ప్రతి భూమికి పన్నులేనిదే ఆ భూమి ఎవరి స్వాధీనములో వున్నదో ఎవరుసాగు చేసుకొంటున్నారు అన్న విషయాలు తెలియవు. ప్రస్తుతం ఈనాందార్లు కూడా రాజాల దగ్గర భూములు తీసుకొని బేడో, అణో, అర్ధణో వాళ్లకు చెల్లిస్తారు. బీదలకు పన్నులు తీసివేయండి, గొప్పవాళ్లపైన వేయండి అన్న విషయం సరియైనదికాదు ప్రతి భూమికి, ప్రతి ఎకరానికి, ప్రతి సెంటుకు పన్నువుండ వలసినదే బీద రైతులకు యింకా ఎక్కువ సౌకర్యాలు కలుగ చేయమనండి మెన్యూర్సుగాని, అప్పులుగాని, వాళ్లకు సబ్సిడీలు యివ్వమనడము భావ్యం సోషలిష్టు పార్టీవారు శ్రేయోరాజ్యం స్థాపించ మంటున్నారు శ్రేయోరాజ్యం స్థాపిస్తున్నాము. గొప్పవాళ్లమీద అధికమైన పన్నులు వేస్తే కొన్నాళ్లకు అంతా బీదవాళ్లు అవుతారు అప్పుడు అందరిమీద పన్నులు తీసివేస్తారా అని అడుగు తున్నాను. ప్రతి రాష్ట్రంలోను అన్ని భూములమీద పన్నులు వున్నాయి. రేపు శ్రేయో

రాజ్యంవస్తే 2 ఎకరాలు, 5 ఎకరాలు వచ్చినటువంటి భూమికి ఫలాన ఆసామి పన్ను చెల్లిస్తున్నాడు, ఆయనే అధిపతి అన్న విషయాన్ని గుర్తించడానికి ఈ పన్నులు పెట్టారు ఆదాయం కూడా వస్తున్నది ఆదాయము లేనిచో ఏ ప్రభుత్వము అయినా సరే గొప్పవాళ్లకు పన్నులు వేయాలి. శ్రేయోరాజ్యం 5 ఎకరాలు వచ్చినప్పుడుగాని 20 ఎకరాలు వచ్చినప్పుడుగాని economic theory ప్రకారము మార్పు చేసినప్పటికి 10 ఎకరాలు గాని, 50 ఎకరాలు గాని, 100 ఎకరాలు గాని, 1000 ఎకరాలుగాని మీరు వ్యవసాయము చేసినట్లయితే 5 వేల ఎకరాల్లో వచ్చే ఆదాయము 5 ఎకరాల కంటే ప్రపోర్షనేటుగా చాలా తక్కువగా వుంటుంది ఈ భూమి పంచి పెట్టడము అనే శ్రేయోరాజ్యమును భూదానయజ్ఞం తెస్తున్నది అందులో ఎంతమంది కొట్టుకుపోతారో. కొట్టుకుపోగా మిగిలినవాళ్ల కమిటీ రేపువస్తున్నది Revenue Department లో district administration లో సామాన్యమైన వాళ్లమీద పన్నులు తీసివేయాలనే విషయాలు చాలా వున్నాయి ముఖ్యంగా రైతు Registration officer గా, వాళ్లే తాలూకా ఆఫీసరుగా, వాళ్లే ఎస్టేటు ఆఫీసరుగా వుండాలని ఒత్తిడి చేస్తున్నది త్వరగా ఎస్టేట్లు అన్నీ రీసర్వేచేసి, రీసెటిల్మెంటు చేసి ఒక బాటలోకి తీసుకువస్తే చాలా బాగుంటుంది ఒక అన్యాయము కూడా బాగా జరుగుతోంది ఒక గ్రామంలో ఎక్కువ శిస్తు రూ 7 లు వుంటుంది. ఆజుబాజు రేట్లు కట్టమని రెవెన్యూ department వాళ్లు అన్యాయము చేస్తున్నారు. Taken over ఎస్టేట్లలో ఆజుబాజు రేటు ఎంతవుందో గవర్నమెంటులో కూడా అంతేవుంది, కట్టామంటున్నారు అప్పుడు ఆ గ్రామంలో కట్టుబడి ఈనాము వున్నట్లయితే 7 రూపాయలు, 8 రూపాయలు ఒక్క ఈనాముకే వున్నట్లయితే ఒక లాండుకు, మిగతా భూమి అంతకు ఆ రేటును రెవిన్యూబోర్డు కట్టుతుంది దానిని రెవెన్యూమంత్రిగారి నోటీసులోకి తీసుకు రావాలని చెబుతున్నాను ఆజుబాజు రేటును మన ప్రక్క గవర్నమెంటు రేటుగానే కట్టవలసిందే తప్ప ఈ జమీందారి గ్రామాల్లో ఒక ఎకరానికి 9 రూపాయిలు వుంటే ఈ మొత్తము గ్రామానికే 9 రూ॥లు కట్టవలసిందని రెవెన్యూబోర్డు హుకుము జారీ చేస్తున్నారు అది చాలా అన్యాయము. అది కూడా ఈ ఎస్టేట్లలో సరిగా చేయవలసిందని మనవి చేస్తున్నాను.

Mr. SPEAKER — మీ ఉపన్యాసం త్వరగా ముగించండి.

Sri P SUNDARAYYA — అవసరమైతే యింకా మిగిలిన డిమాండులను తగ్గించుకో వచ్చును, కాని 5 నిముషాలు మాట్లాడ్డానికి చాలదు కావలయునంటే ఇంకొక రోజు పెంచుకోవచ్చును

Mr. SPEAKER —I shall consider individual cases.

Sri G. RAMI REDDI:— అధ్యక్షా, నా అదృష్టమేమోగాని ఎప్పుడు వచ్చినా ఈ అయిదు నిముషాల కాలపరిమితినాకే తగులుతున్నది కేవలం ఇది రైతుకు సంబంధించిన సమస్యకాబట్టి కొంచము ఎక్కువకాలము ఇవ్వాలని కోరుతున్నాను. [illegible]

**Land Revenue** విషయమై మనకు బడ్జటులోటుగావుంది కావున కొన్ని పన్నులనువేసి భర్తీచేయడము మంచిదే భర్తీచేయాలనే విషయంలో ఎవరికి ఎలాంటిపేచీ వుండదు భర్తీచేసే పన్నులలో వుండే విశిష్టతనుగురించి మాత్రమే పేచి వుండవచ్చును 10 రూపాయల శిస్తుకు రిమిషను యిచ్చి పెద్దరైతులపై మాత్రమే సర్‌చార్జి విధించాలి విశిష్టతమాత్రమే ప్రాధాన్యము విధానము యొక్క ప్రాధాన్యవిశిష్టతను తీసుకొనకపోయినట్లయితే ఎక్కువ ఆదాయము వచ్చేటటువంటి, కోట్లరూపాయలు ఆదాయము వచ్చునట్టి మద్యనిషేధాన్ని అమలు జరుపడములో అర్థమేమైనా వున్నదా అని అడుగుతాను

ఇప్పుడు ఆదాయమువచ్చే మద్యపానమును నిషేధించుతాము అంటే ఆదాయము ప్రాధాన్యము కాదనేభావము, ఆ సంప్రదాయాన్ని అవలంబించితే ఒక్కరైతుమీద పన్నువేసి లోటుబడ్జెటును పూర్తిచేయుట మనేది మాత్రము మంచిదికాదని అది కాంగ్రెసు లక్ష్యములకు విరుద్ధమని మనవిచేయుచున్నాను కాంగ్రెసుపార్టీ లక్ష్యము కేవలము రైతుయొక్క శ్రేయోదాయకమని ఏవిధమైన లోటువచ్చినప్పటికి రైతుమీద భారమువేస్తే దానిని భరించ లేక వాడు అరణ్యరోదనగా ఏడుస్తున్నప్పటికి ఆలకించకుండా ఉండుటమంచిది కాదని మనవిచేసుకుంటున్నాను **Land reform** విషయములో నామిత్రులు కొందరు **'B' Form** భూముల సాగువిషయం చెప్పినారు ఈ **'B' Form** భూములను బంజరుభూములను సాగుచేసే విషయములో కర్ణంగారి నిర్బంధ ములు చెప్పుకోడానికి వీలు లేకుండా ఉన్నవి అనేక సంవత్సరముల నుంచి ఒక బీద రైతు **'B' Form** భూములు సాగుచేస్తుంటాడు కాని కరణముల లెక్కలలో మాత్రము వీనిపేరు ఉండదు ఎప్పుడైనా కరణమునకు పేద రైతుకు సరిపోక పోయినప్పుడు వాడికి బదులు ఇంకొకరు రావడము, వీడు పోవడం జరుగుచున్నది కనుక యీ కరణములు చాలా ఘోరములు చేయుట జరుగుచున్నది కాబట్టి అటువంటి గ్రామ కక్షలకు ఆధారమైన కరణం గారుఈ **'B' Form** భూములసాగు విషయంలో ఏమైన సరియైన పద్ధతిని అమలుపరిస్తే బాగుం టుందని మనవి చేస్తున్నాను ఇక అధికాహారోత్పత్తి విషయం వచ్చినప్పుడు కలెక్టర్లు మొదలైనవారు రైతులదగ్గరకు పోయి "ఇప్పుడు అధికముగా ఆహారము పండిం చుటయే మనకు ప్రధాన విషయము ఏ కొద్ది భూమి కనపడినప్పటికి మాకు అభ్యం తరంలేదు. వాటిని మీరు వశపర్చుకొనండి మేము పట్టాలు యిస్తాము" అని హామీ యిచ్చారు అందువల్ల చాలామంది పేద ప్రజానీకము తనకున్న సర్వస్వం ఒడ్డి అందులో బావులు త్రవ్వించుకొని నానా అవస్థలుపడి నేల చదును చేసుకుంటే యీనాడు **eviction** నోటీసులు యిస్తున్నారు వారి బాధ విచారించడములేదు. ముఖ్యముగా యీ చెరువు తట్టు భూముల విషయంలో హరిజనులకు చాలా బాధగా ఉన్నది. కారణం కరణముగారి మహాత్మ్యంవల్ల లోతట్టు భూములు అనేక రైతు లకు పట్టాలు వచ్చినవి హరిజనులు సాగుచేసే భూములు పైపైవు ఉన్నా, వారికి **eviction** నోటీసులు యిచ్చి పంపుతూ ఉన్నారు "ఇదేమి అన్యా యము" అని వారు అడుగుచుండగా "వారికి పట్టాలులేవు" అని అంటు న్నారు మాబద్వేలు తాలూకాలో ఇటువంటి విషయాలు నేను **P. W. D.** వాళ్ళవద్దకు తీసుకుపోయినాను. రెవిన్యూ మంత్రిగారైన కోటిరెడ్డిగారికి

కగా చెప్పాను ఆపన్ను ఆపుచేస్తాము, అది మాగవర్నమెంటు దృష్టిలో ఉన్నదన్నారు కాని గవర్నమెంటు పోయి గవర్నరు పరిపాలన వచ్చినవెంటనే ఆ ఉత్తరువును రద్దుచేసి పన్నులు వసూలుచేయడము కాకుండా పైరుసు వేలము వేసి వారి డబ్బును జమకట్టుకున్నారు. ఇదిచాలా ఘోరమైన విషయము కాబట్టి చెరువు తట్టు భూములు చెరువు పూర్తిగా నిండినప్పుడు నీటి మొలకలేని భూములనైనా హరిజనులకు యివ్వవలెనని కోరుచున్నాను నీటి తీరువ పన్ను హెచ్చింపు చేశారు ఈ పన్నును కట్టలేక రైతులు చాలా బాధపడుచున్నారు ఉదాహరణకు K. C. Canal క్రింద ఒక ఎకరము సాగుచేయవలెనన్న రు 150/- వరకు అగుచున్నది. కాని వారిమీద మరల పన్ను వేసినట్లయిన అదివారు భరించలేక దివాళా తీయుటకు సిద్ధముగా నున్నారు కాని యీ నాటి తీరువ విషయంలో అందరూ ఏకగ్రీవంగా (ఒకపార్టీ అని కాకుండా) తగ్గించమని అడిగినప్పుడు ప్రభుత్వము మరల ఆలోచనను విరమించు కొనవలెననియు, రేటును తగ్గించవలెననియు కోరుతున్నాను.

Sri P. VENKATARAVANAPPA :— అధ్యక్షా! ముఖ్యమంత్రిగారు ప్రసాదించిన బడ్జెట్టులో కొంత లోటుఉన్నదని వెల్లడిచేసినారు అయితే యీ లోటును పూడ్చుటకు కొన్నిపన్నులను వృద్ధిచేయవలసినదిగా సలహాయిచ్చినారు. Fine and super fine cloth మీద, వజ్రవైఢూర్యములు మొదలైన వాటిమీద పన్ను వేయుట సమంజసముగానే ఉన్నదిగాని ఎక్కువగా బీదరైతులను బాధించునది నీటితీరువ 25% ఎక్కువచేయుటయే కాబట్టి రైతు శ్రేయస్సు కోరి యీ పన్నును తగ్గించవలసినదిగా కోరుచున్నాను. మనదేశము వ్యవసాయదేశము. వ్యవసాయము వృద్ధికావలెనన్న పశుసంపద పెరగవలెను పశుసంపద పెరుగుటకు వాటికితగిన grazing fields, pastures ఉండవలెను అందుకొరకు ప్రభుత్వము వారుప్రతి గ్రామములోను 50, లేక 100 ఎకరములు కేటాయించి దానిలో సాగుచేయుటకు వీలులేదని దానిమీద పన్ను వసూలు చేయకుండునట్లు చేయుదురని ఆశిస్తున్నాను

పది రూపాయలు శిస్తు మినహాయింపును గురించి నాసోదరసభ్యులు కొంతమంది చెప్పిఉన్నారు. కాని ఇదివరకు మేము election canvass కు వెళ్ళినప్పుడు 10 రూపాయలు శిస్తును కాంగ్రెసు ప్రభుత్వము తప్పక తగ్గించునని చెప్పి ఉన్నాము కాని అట్లు తగ్గించలేదు నేనుముఖ్యముగా కోరునదేమనగా శిస్తు రేటు తగ్గించుటయు, రైతులకు ఎరువుల విత్తనములు ఉచితముగా ఇచ్చి తగు ప్రోత్సాహమిచ్చెదరని నేను నమ్ముచున్నాను. మనప్రభుత్వమునకు మంచిపేరు ప్రతిష్టలు రావలెనినచో మనము పేదరైతులకు తగు ప్రోత్సాహ మివ్వవలెను. ప్రతీచిన్నపల్లెలోను క్రొత్త scheme లను ఏర్పాటుచేసి రైతులకు తగువసతులు కల్పించవలెనని కోరుచున్నాను ఈఅవకాశము యిచ్చినందులకు Speaker గారిని అభినందించుచున్నాను.

Sri B. VENKATASIVAYYA :— అధ్యక్షా, ఈ రివెన్యూ డిమాండు సమయంలో నాకు ఇచ్చినకొద్ది అవకాశంలో గ్రామ అకౌంట్ల విషయమై మంత్రిగారి దృష్టికి తీసుకు రాదలుచుకున్నాను. ప్రతివాడు కూడా

రు 10 లోపుగా ఉండే శిస్తు మినహాయించాలని 10 ఎకరాల శిస్తు మినహాయించాలని graded tax వేయాలని, income tax, betterment tax వేయాలని సూచనలు చేస్తున్నారు కాని ఈ రోజున గ్రామాలలో విచారించి చూస్తే ఏ రైతుకు నాకు ఇంతపొలం వున్నది, నాకు వున్నటువంటి పొలానికి ఇంత శిస్తు కడుతున్నాను, నీటి తీరువ ఇంత కడుతున్నాను, education cess ఇంత కడుతున్నాను, local board cess ఇంత కడుతున్నాను అని తెలుసుకోలేక పోతున్నాడు రివెన్యూ డిపార్టుమెంటు వారు 18 వ నెం రసీదులో వివరాలు లేకుండా కరణం గారి ఇష్టం వచ్చినట్లు, జాయంటు పట్టాలు ఒక రైతు పొందడానికి వీలు వుండేట్లు కృత్రిమ మార్గాలను అనుసరించడానికి వీలుగా నమోదై వున్నాయి ఈ విషయంలో composite మద్రాసు రాష్ట్రంలో తంజావూరు జిల్లాలో కుంభకోణం తాలూకాలో తెలివిగల ఒక రైతు కోర్టుకు వెళ్లి నేను ఇవ్వాల్సిన పన్ను ఎంతకు ఇవ్వాలో చెప్పవలసిందిగా గవర్నమెంటు మీద suit వేయగా, కోర్టువారు రైతుకు demand చేయబోయేముందు ఏపద్దుల క్రింద ఎంతపన్ను ఇవ్వాలో తెలుపవలసిందని తీర్పు ఇచ్చివున్నారు ఆ తీర్పును అనుసరించి composite మద్రాసు రాష్ట్రంలో రివెన్యూ బోర్డు, గవర్నమెంటు వారు కూడా 18 వ నెంబరు శిస్తు రసీదును భూమి వివరాలు తెలుపుతూ రైతు ఏఏ పద్దు క్రింద ఏఏ assessment ఎంత కట్టాలో తెలుపుతూ వివరాలతో ఇవ్వాలని ఒక modified form prescribe చేశారు ఈ form ను composite Madras State లోనే గవర్నమెంటు వారు రివెన్యూ బోర్డువారు approve చేసారు తహసీల్దార్లకు ఆ form లోనే రసీదులు ఇవ్వాలని instructions పంపారు ఈ విషయంలో విద్యావంతుడైన రైతు అనండి, ప్రభుత్వ యంత్రాంగం తెలిసిన రైతు అనండి, గుంటూరు తాలూకాలో లామ్ గ్రామంలో ఎందుకు నేను పన్ను ఇవ్వాలో revenue authorities చెప్పలేదని ఒక notice ఇచ్చా. అతనికి డిమాండు నోటీసు serve చేస్తే, నాకు ఉన్న భూమికి వివరాలతో ఎంత పన్ను కట్టాలో 18 వ నెంబరు modified form లో రసీదు యిస్తేనే పన్నుకడతాను అని Tahsildar కు, R. D O. కు ఎన్నోసార్లు రిజిష్టరు నోటీసు ద్వారా పంపినా ఆ విషయం ఆలోచించకుండా ఇటీవల జూన్ నెలలో ఆరుగురు రైతులు పట్టు పట్టిన విషయాన్ని గమనించి రివెన్యూ అధికారులు—రెండు సంవత్సరాలు నుంచి శిస్తు వసూలు చేయని రివెన్యూ అధికారులు—వారికివున్న ఆహార ధాన్యాలు గుంటూరులో జప్తు చేసారు ఆ రైతు జడియ లేదు G. O. వున్నది. ఏ న్యాయస్థానానికి పోయినా నేను శిస్తు ఎందుకు ఇవ్వాలో, నాకు ఎంత భూమివున్నదో చెప్పకుండా ఏ గవర్నమెంటుగాని న్యాయ స్థానంగాని శిస్తు అడుగలేరని కలెక్టరుగారికి civil notice ఇచ్చాడు. ఈ విషయం ప్రభుత్వం వారికి, శాసన సభ్యులకు కూడా తెలియచేసివున్నాను ఇంతవరకు ఆ ధాన్యాన్ని విడుదలచేసి వుండలేదు. మనం భూసంస్కరణలు తీసుకురావాలని ఎంత అభిలాష పడుతున్నా, గ్రామాల్లో వుండేపరిస్థితులు చూస్తే ప్రతి రైతుకు ఎంత భూమి వున్నదో తెలియచేసే లెక్కలుకూడా లేవు. ఈ స్థితిలో సంస్కరణలు రావాలనుకోడం, తొందర చేయడం అంత సబబు కాదని అనుకుంటున్నాను. ఇక గ్రామ accounts లో No. II Accounts అని వున్నాయి. వీటిలో అడంగలు లెక్కలు

## VOTING OF DEMANDS FOR GRANTS—(Contd )

### DEMAND NO. I — LAND REVENUE.

(Sri B Venkatasivayya) [19th July 1955

ఏటిలో 1897, 1910 Resettlement జరిగినప్పుడు పట్టా పేర్లు తప్ప యీలోపుగా వచ్చిన వారివిగాని కొనుక్కున్న వారివి కాని భాగాలు పంచుకున్న వారివిగాని పేర్లుఇందు నమోదై వుండలేదు ఈ విధంగా నమోదు అవడానికి ఖుక్తదారుల column కూడా లేదు ఖుక్తదారుల column కూడా వుంటే గవర్నమెంటువారు R D. O ల మీద ఒత్తిడిపెట్టి ఖుక్తదారుల పేర్లు చేర్పించడానికి వీలువుంటుంది. ఈ పరిస్థితులలో village accounts reform చేయడానికి ఏ గ్రామంలో ఏ రైతుకు ఎంతభూమి వున్నదో, ఎంతశిస్తు, surcharge betterment tax ఇవ్వాలో వుండేట్లు ఒక pass book system introduce చేయడానికి ప్రభుత్వంవారికి మీ ద్వారా మనవి చేసుకుంటున్నాను దాని ఖరీదు ఒక రూపాయిగాని రెండు రూపాయలుగాని పెట్టి, రైతుకు వున్నభూమి వివరాలు అందులో enter చేసేటట్లు చేయాలి ఆ విధంగా enter చేస్తే రైతుకు తనకువున్న భూమిగురించి తన దగ్గర వుంచుకోడానికి ఒక document వుంటుంది ఈ విషయాలన్నీ గ్రామోద్యోగులు రు 10, 13 లకే చేయలేరు, ఈ పుస్తకానికి ఒకటి, రెండు రూపాయలుపెట్టి గ్రామ ఉద్యోగులు ఈ వివరాలన్నీ శ్రమపడి ప్రతిరైతుకు సేకరించి లెక్కలు ఇచ్చినందుకు రు 100 లు, రు 150 లు allowance వారికి ఇస్తే లెక్కలు సక్రమంగా తేలుతాయి ఈవిధంగా చేయకుండా ప్రభుత్వంవారు ఎన్ని ఉత్తరువులు ఇచ్చినా వారు చేయడంలేదు. ఇదేవిధంగా land cess లెక్కలు తయారు చేయాలని orders పంపాలి ఇప్పుడు గ్రామాల్లో నిజమైన లెక్కలు రావడంలేదు. ఆ కాకుల లెక్కకూడా కొన్ని గ్రామాలనుంచి రావడంలేదు. village accounts ను reform చేయడానికి ఒక కమిటీని నియమించాలని మంత్రివర్గంవారిని ప్రార్థిస్తూ విరమిస్తున్నాను.

* Sri P BAPAYYA — అధ్యక్షా, రివెన్యూ మంత్రిగారు ఈడిమాండు మీద చేసిన ఉపన్యాసంలో సర్వే 1958 వ సంవత్సరంతో పూర్తిఅవుతుందని, సెటిల్‌మెంటు 1961 వ సంవత్సరంతో పూర్తి అవుతుందని సెలవిచ్చారు ఇది వారు బయటపెట్టకపోతే చాలాబాగుండేది దీనిని బయటపెట్టడంవల్ల వచ్చే సంవత్సరానికి సర్వేసెటిల్మెంటు పూర్తిఅవుతుంది, మనకష్టాలుపోతాయి అని ఆశించిఉండగా ప్రభుత్వం స్వాధీనపరచుకున్న ఎస్టేటు గ్రామాలలోని రైతులకు నిరాశ, నిస్పృహ కలగడానికి చాలాఅవకాశం వున్నది ముఖ్యంగా ప్రభుత్వం స్వాధీనపరచుకున్న ఎస్టేటు గ్రామాలవిషయం చూస్తే జమీందారుల ఎస్టేట్లు స్వాధీనపరచుకొన్నప్పుడు, ఏకొద్దిమంది పెద్దపెద్ద జమీందారులలో తప్ప చాలామంది చిన్న జమీందారులు, మొఖాసాదారులు సరియైన లెక్కలు ఇవ్వలేదు కొందరు ఆసామీవారి జాబితా మాత్రం ఇచ్చారు, "ఫలానా ఆసామీకి ఇన్ని ఎకరాలు వున్నది, ఇంత శిస్తు వున్నది' అని. దీనిలో సర్వే నెంబర్లుగాని పట్టానెంబర్లుగాని లేవు ఈజాబితాలు ఇచ్చినప్పుడు వారి ఇష్టంవచ్చినట్లుగా జాబితాలు తయారుచేయించి ఇచ్చారు భూముల స్వాధీనంలోయుండి 20 సంవత్సరాలబట్టి అనుభవిస్తున్న కొందరిపేరులు జాబితాలో లేకుండా కేవలం ఆస్థానంలో వారి బంధువుల పేర్లు యెన్నో వుండిపోయాయి. ఇప్పుడు శిస్తులు వసూలుచేసేటప్పుడు అక్కడ వుండే గ్రామకరణాలమీద ఆధారపడాలి కరణాలు విషయంచూస్తే చాలామంది జమీందారుల అనుయాయులుగా వుంటూ వారి చెప్పుచేతల్లో వుంటున్నవారుగా

వున్నారు. అనేకమంది వారి ఇష్టంవచ్చినట్లుగా నడుస్తున్నారు. వారు ఈ సెటిల్మెంటు అయిపోతే ఈచిక్కులు పోతాయని ఆశిస్తున్నారు స్వాధీనంలో భూములువున్న వారందరికి ఇది చాలాఅన్యాయం చేస్తుంది. జమీందారీలలో సర్వే సెటిల్మెంటులు ఎట్లాగా ఆలస్యం అవుతాయి కాబట్టి చిక్కులు తొలగించడానికి వీలుగా ప్రభుత్వానికి సహాయంచేయడానికి ప్రత్యేక అనధికార కమిటీలు వేసి ఇటువంటి రైతుల చిక్కులు తొలగించడానికి ప్రయత్నాలు చేయాలని తమ ద్వారా మనవిచేస్తున్నా ట్రిబ్యూనలు వ్యవహారంకూడా కొంచెం మనవిచేస్తాను ఇందులో చాలా జాగు అవుతోంది దీనివల్ల రైతులకు గవర్నమెంటువారికి కూడా నష్టంగావున్నది జమీందారులు ఏమిచేశారంటే గ్రామానికి సాముదాయిక సంబంధమైన భూములకుకూడా మాకు పట్టాలు ఇవ్వాలని సెటిల్మెంటు ఆఫీసరు దగ్గర దరఖాస్తుపెట్టారు సెటిల్మెంటు ఆఫీసరు కొన్నిభూములు జమీందారులకు పట్టాలు ఇవ్వాలని చెప్పారు కొన్ని గవర్నమెంటుకు చెందాలని తీర్పుచెప్పారు ఇటువంటి స్థితిలో జమీందారులు ట్రిబ్యూనలుకు అప్పీలుచేసారు ట్రిబ్యూనల్సులో సంవత్సరాలు పొడుగునా తేలకుండావుంది ఇంతకాలం ఈ జమీందారులు ఈ భూములను దానిమీదవచ్చే ఆదాయాన్ని అనుభవిస్తూనే వున్నారు ట్రిబ్యూనల్సులో వారికి వ్యతిరేకం అయినా ఇంతకాలం అనుభవించడానికి అవకాశంవుంది కాబట్టి జాగుచేయడానికి కావలసిన మార్గాలు వారు చూస్తున్నారు. ఇది చాలా అన్యాయం. ట్రిబ్యూనల్సు తొందరగా పూర్తిచేయాలని వారికి ఉత్తరువులు ఇవ్వాలని మనవిచేస్తున్నాను.

అదికాకుండా ఇంకో చిన్న విషయం ఏమిటంటే ఇప్పుడు సెటల్మెంటు ఆఫీసులలో జమీందారులకు వ్యతిరేకమైనపుడు వారు ట్రిబ్యూనల్సుకు appeal చేసుకోడానికి అధికారం వున్నది కాని జమీందార్లకు అనుకూలమై ప్రభుత్వానికి వ్యతిరేకమైనపుడు ప్రభుత్వం ట్రిబ్యూనలుకు appeal చేయడానికి ఏమాత్రంకూడా అధికారంలేదు. ఈ విషయంలో ఆందోళన చేస్తే 1954 May లో గవర్నమెంటు ఒక బిల్లును ప్రకటించింది ఇంతవరకు ఆ బిల్లు ఏమయినదీ తెలియదు. దానిని retrospective effect తో అమలయ్యే విధంగా తీసుకురావాలి అట్లాచేస్తే ప్రభుత్వానికి లాభంగా వుంటుంది గ్రామాలలోని ప్రజలకు కూడా సాముదాయకంగా లాభాలున్నాయి కాబట్టి మంత్రిగారు ఆలోచించి ఈ బిల్లువచ్చే ప్రయత్నం చేయవలసినదిగా ప్రార్థిస్తూ సెలవు తీసుకుంటున్నాను

* Sri VAVILALA GOPALAKRISHNAYYA:— అధ్యక్షా, మనం వ్యవసాయదేశంలో వున్నాం కాంగ్రెసు తన ఎన్నికల ప్రణాళికలో మన ఆంధ్రరాష్ట్రం వ్యవసాయ ప్రదేశమని ఇక్కడ భూసంస్కరణావశ్యకత హెచ్చని అందులకు ప్లానింగు కమీషను ఒకప్రణాళిక తయారుచేసినదని చెప్పారు. జమీందారీలను రద్దుచేశాము అది మొదటిమెట్టు అన్నారు దానిప్రకారం ఆ చట్టంలో 3 సెక్షను క్లాజు(2)ప్రకారం అగ్రహారాల విషయంవచ్చినపుడు యినాంపదంసవరించి యినాం గ్రామానికి వర్తించునట్లు చేయడానికి ప్రయత్నం చేస్తాం అని చెప్పారు. మీరు ప్రయత్నించేలోగా సత్తెనపల్లి తాలూకా గరికపాడు అగ్రహారానికి హసన్ బాదు అగ్రహారం రెండింటికి సంబంధించిన రైతులు 20 మంది సంతకాలు చేసి తమకు అందజేయమని నాద్వారా కోరినారు అది చదువుతున్నాను.

Mr SPEAKER :—The hon. Member may read a few sentences and pass it on to me.

Sri VAVILALA GOPALAKRISHNAYYA:—దీంట్లో ఈవిధంగా వున్నది "ఎన్నాళ్లనుంచో పొలంచేసు కుంటున్నాం కాని శాసనం చేసినప్పుడు దానిని అమలు జరుపకుండా జిరాయితీహక్కు తేలకుండా కూడా evict చేసి మెడపట్టి గెంటేస్తున్నారు కనుక మాకు వెంటనే రక్షణ యివ్వాలని' చెప్పి వున్నది అందువల్ల నేను మనవిచేసేది యేమిటంటే యివ్వాళ భూములు ఖాళీ అయిపోవడం అనేది చాల ప్రధానంగా వున్నది నేను యిప్పుడు చదువు తున్నది Second Five Year Plan లో Basic consideration relating to the plan framed by a memorandum of the Panel of Economists అనేదానిలో "The operation of ceiling and redistribution of land to the landless poor will bring out considerable lessening of inequality in rural society." అని చెప్పబడింది దానికోసం వెంటనే యీ inequalities తొలగించి ceiling ఏర్పరచాలని చెప్పారు Ceiling విషయం వచ్చినపుడు ఇంతకు ముందు హైదరాబాదు గవర్నమెంటు చేసింది అనుకున్నాం దానికి ముందు అడ్వాన్సుగాబొంబాయి గవర్నమెంటు యీ నడుమనే ఒక ప్రకటన చేసింది. దాంట్లో 45 ఎకరాలని నిర్ణయించింది.

"Ceiling area–45 acres of jirayat land and 24 acres seasonally irrigated land of paddy or rice or 12 acres of perinneally irrigated land".

"Economic holding–16 acres of jirayat land or 8 acres of seasonally irrigated land of paddy or rice or 4 acres of perennially irrigated land".

ఇది ఎవరో చెప్పిందికాదు మన ప్రక్కనున్న ప్రభుత్వం చెప్పినదే ఇది యిప్పుడు చేయడములేదా అనే విషయంలో అనుమానంవచ్చి నట్టయితే యీ విషయంలో మద్రాసు ప్రొవిన్షియలు కాంగ్రెసు కమిటీవారు చేసినటువంటి, Tamilnad Provincial Congress Committee వారి agrarian కమిటీ సంబంధించిన ఒక memorandum చదువుతున్నాను.

All India Congress Economic Review July 1 సంచిక దీంట్లో ఏమి చెప్పారంటే—

"The ceiling on personal cultivation, at least for the next four or five years, would have to be viewed only as a device for making lands available for the evicted cultivators and this is, therefore, even more necessary than a possible ownership ceiling. It should be remembered in this connection that resumption of large extents of land that were always cultivated by tenants has continued relentlessly since the publication of the Kumarappa

Committee Report in 1949 and of the Subramaniam Committee Report in 1951, to the utter sorrow of tens of thousands of cultivators. It should also be remembered that this spate of resumption has not been caused by any sudden realisation on the part of non-cultivating ryotwari pattadars and *iruwaram* land-holders in inam villages of the superior value of personal cultivation. The need of the hour is how to halt or restrain this trend, and this clearly calls for some healthy restrictions in the interests of agrarian peace. At the same time, restoration of tenants evicted since July 1, 1951,—the date of publication of the Report of the Subramaniam Committee—is also rendered necessary. This latter thing can be done only by a still lower ceiling on personal cultivation than that recommended by the Sub-Committee which was led into a position of compromise on this vital question."

Compromising గా వున్న పరిస్థితులలో కూడా యీ విషయంలో వెంటనే పొలాలనుండి eviction చేయకుండా రక్షించక పోయినట్టయితే అసలు రేపు చేయబోయే శాసనం అమలుకు అవకాశం లేకుండా పోతుంది ఇంకొక విషయం కూడా మనవిచేస్తున్నాను, దేశంలో వున్నటువంటి ఆర్థిక విధానం గురించి. Land cultivate చేసుకునే వారిలో చాలా జనం అప్పుల పాలై పోయినారు. మన ప్రక్కనున్న మదరాసు గవర్నమెంటు ఒక మారటోరియం బిల్లు declare చేసింది నేను non-official గా ఒక Bill యిచ్చాను. దాని statement of objects and reasons లో యిట్లా చెప్పాను—

"Even during the days of inflation the people belonging to the lower strata of the society have borrowed or added to their previous debts in order to tide over the crisis. Now, by the increasing unemployment, decline in the agricultural prices and on the top of it lack of credit facilities the position of those people have become worse It is in the interests of general public, at the present time. steps are taken to see that they are spared from the harassment and expenditure involved in litigation launched by the creditors So a temporary relief like the moratorium is felt necessary at least for three years. Hence this bill."

అందువల్ల నేను మనవిచేసేది ఏమిటంటే ప్రభుత్వం యీ బిల్లును తీసుకు రావలసిన అవసరం చూపించడానికి argument గా ఉపపాదిస్తున్నాను.

అది అయిపోయిన తరువాత వెంటనే గ్రామాల్లో యిండ్లు కట్టుకోడానికి భూములివ్వాల్సినదిగా శాసనసభ చేసిన తీర్మానం వెంటనే అమలు జరుపకపోతే యిండ్ల విషయంలో చాలాకష్టం అయిపోతుంది శివయ్యగారు చెప్పినదాంట్లో ఒక point వున్నది. ఎవరికెంత భూమివున్నదో తెలియకుండా వున్నది. దీనినిపునర్విమర్శ

చేసి మనం అమలుజరుపకపోయినట్లయితే agrarian country లో agricultural life నడపాలన్నట్లయితే production ఎక్కువ నడవకుండా పోతుంది వెంటనే land reforms చేయాలి తప్పకుండా చేస్తాంఅని కాంగ్రెసువారు ఎలక్షన్లలో చెప్పారు. ఎన్నికల ప్రణాళిక నుంచి 4 వ పేజీ చదువుకున్నాను.

"పది రూపాయలలోపు భూమిశిస్తు చెల్లించే రైతు అసలు శిస్తు చెల్లించ నక్కర లేకుండా ఆంధ్ర ప్రభుత్వం నిర్ణయించింది. అందువల్ల వచ్చేలోటును యితర పన్నుల వల్ల భర్తీచేయడానికి ఏర్పాటు చేయబడినది."

Sri RAJA SAGI SURYANARAYANA RAJU :— Point of order, Sir, ఐక్య కాంగ్రెసు ప్రణాళిక వీరు చిత్తగించ లేనట్టున్నది కాంగ్రెసు ప్రణాళిక ఒకటే చదువుతున్నారు.

Sri VAVILALA GOPALAKRISHNAYYA :— "ఐతే యింతలో మంత్రివర్గం రాజీనామా యివ్వవలసివచ్చి అసెంబ్లీ రద్దు చేయబడింది. అందుచే శాసనం చేయవీలులేక పోయింది" మరల కాంగ్రెసు ప్రభుత్వం వస్తే ఆ విధానం అవలంబించగలదని ఆరోజు చెప్పారు అందుచేత పన్నులు మాత్రం వేయవద్దని కోరుతూ విరమిస్తున్నాను.

* Sri N. VENKAYYA :- అధ్యక్షా, ఇనాం రైతుల గురించిన బిల్లు యింతవరకు తీసుకు రానందువల్ల రైతులు అగ్రహారందార్లు ఇల్లువదలి కోర్టుల ఆవరణలోని చెట్లక్రింద ఉంటూ బాధలు పడుతున్నారు భూమిహక్కు ఉన్నదా, లేదా, ఇనాం గ్రామం అవునా కాదా, శిస్తు తగ్గింపు చట్టం వర్తించునా, లేదా ఇట్లా ప్రతి ప్రశ్నకు కోర్టుచుట్టు తిరగ వలసివస్తున్నది ఇదివెంటనే రెవెన్యూ మంత్రిగారి దృష్టికి తీసుకవచ్చి యినాంలను రద్దుచేయవలసినదిగా కోరుతున్నాను. భూసంస్కరణ విషయంలో ఎన్నెన్నో వాదనలు ఆలోచనలు జరుగుచున్నవి. ఐతే యిది జాగ్రత్తగా ఆలోచించ వలసిన ప్రశ్న ఉద్యోగస్తుల ఆదాయ పరిమితి, ఫాక్టరీ యజమానుల ఆదాయపరిమితి పెట్టకుండా ఒక్క వ్యవసాయదారుల ఆదాయం తగ్గించ పూనుకుంటున్నారు అది యోచించవలసిన అవసరం వున్నది. అందరి ఆధాయమునకు పరిమితిచేయకుండ వ్యవసాయదారుల ఆదాయమే పరిమితి చేయడానికి పూనుకుంటే తీవ్రమయిన ఆందోళనకు అవకాశాలున్నవి వ్యవసాయ విషయంలో సంస్కరణలు తీసుకువచ్చేముందు అనేకం ఆలోచించ వలసివుంది. వుత్పత్తి పడిపోకుండ చూడవలెను ముందు ముందు స్టేటు ఏ జీవన ప్రమాణాన్ని వ్యక్తికి ప్రసాదిస్తుందో ఆలోచించకుండా చేస్తే అశాంతి గందరగోళ పరిస్థితులు ఏర్పడుతవి అందుచేత సమగ్రంగా అన్ని విషయాలు ఆలోచించి ప్రతివ్యక్తి ఆదాయానికి కూడా గరిష్ట కనిష్ట ప్రమాణాలు పెట్టవలసి వున్నదని మనవి చేస్తున్నాను నావుద్దేశంలో ఏ వ్యక్తికి నెలకు 100 రూపాయలకు తక్కువ ఆదాయం వుండకూడదు అదే మాదిరిగా ప్రతి వ్యక్తికి అంతకు 10 రెట్లకు మించి ఆదాయం వుండరాదని నా అభిప్రాయం. ప్రభుత్వం యివన్నీ సమగ్రంగా అన్ని విషయాలు ఆలోచించి బిల్లు తీసుకు రావాలిగా ఏ ఆందోళనకో లొంగిపోవడం చాల ప్రమాదకరమని నేను మనవి చేస్తున్నాను. [illegible] పెట్టుబడితో బావులు చేయు

VOTING OF DEMANDS FOR GRANTS—(Contd.)

DEMAND I – LAND REVENUE

(Sri N Venkayya) [19th July 1955

వులు సౌనలు దొరువులు త్రివ్వుకొని నదులలో నీరు పారించుకొను నపుడు గవర్న మెంటు పెట్టుబడి ఏమి పెట్టనపుడు యీ ఆధారాలకు నీటితీరువ ఏమీ విధించరాదు అనేకచోట్ల చిన్నవాగులవల్ల, నదులవల్ల, సౌనలవల్ల, దొరువులవల్ల ప్రభుత్వం ఏమీ ఖర్చుపెట్టకుండానే రైతులు తమస్వంత ఖర్చులతోనే నీరు తీసుకొంటూ ఉన్నారు భావులు వగైరాలు నిర్మాణం చేసుకొంటే, పన్నులు మాత్రం వాండ్లనెత్తిన పడుతూఉన్నవి ఇటు వాటి మరమత్తులకు, వాటి నిర్మాణం కోసం, ఎంతో ఖర్చుపెట్టుకొని పన్ను నీటితీరువను భరించడం చాలాబాధ కరమైన విషయం కాబట్టి Revenue మంత్రిగారు ఆ విషయం దృష్టిలో ఉంచుకొని, నీటితీరువలు, ఆలాంటి పన్నులు తీసివేయ వలసినదిగ కోరుచూ సైమములేదు కాబట్టి ఇంతటితో ముగిస్తున్నాను

Sri R B RAMAKRISHNA RAJU —May I know, Sir, if I can have a few minutes.

Mr SPEAKER —You will have 5 minutes The Hon. Minister will have to commence his speech at 5 P. M Also we have to see 60 cut motions. There are still about dozen members desiring to speak I am also trying to give opportunity to as many members as possible

Sri R B. RAMAKRISHNA RAJU .—Hon. Speaker knows that I don't take time unnecessarily. I request you to give me ten minutes

Mr SPEAKER —I am afraid it may not be possible. Sri P. Sundarayya and Sri G Nageswara Rao want to speak Then Sri K. V. S Padmanabha Raju says that he has some members of his party yet to speak.

Sri R. B. RAMAKRISHNA RAJU .—You don't make any difference between Sri P. Sundarayya and myself.

* Sri K. APPARAO·— అధ్యక్షా, ఈశాసనసభలో నేను మాట్లాడుట ఇదే మొదటిసారి ఇదే ఆఖరుసారిగా కూడ చేయవలసినదిగ నా నియోజక వర్గం లోని ప్రజలు ఈమధ్య ఒత్తిడి చాలాచేస్తున్నారు దీనికి ముఖ్యకారణం నీటితీరువ మాగాణిశిస్తు రేట్లపెంపకం ఈవిషయమై నానియోజకవర్గ ప్రజలు ఆందోళన చెంది ఉన్నారు ఇది కొల్లేటిప్రాంతం మన రాష్ట్రంలోకల్లా కొల్లేరు పెద్దసరస్సు. దానిపరిసర ప్రదేశాలలో అనేక సమస్యలు ఉన్నవి అనేకఏర్లువచ్చి ఆసర స్సులో పడుతున్నాయి. ఒక బుడమేరు పెద్దసమస్యగా మెరక ప్రదేశంలో వారు అనుకొంటారు. అటువంటి బుడమేరు, ఇంకా ఎన్నో ఏర్లువచ్చి ఈ కొల్లేటి సరస్సులో పడుతూ కొల్లేరును ముంచి ఎత్తి, ఆకొల్లేరు పరిసరప్రాంతాల మీదపడి, కొన్నివేల ఎకరములను ప్రతిసంవత్సరం రెమిషన్ వచ్చేటటువంటి సంద ర్భాన్ని కలుగచేసేటటువంటి సమస్య అది. దానినుంచి నీరు సముద్రములోనికి తీసుకొనిపొయ్యే ఉప్పుటేరు కూడ సరిఅయిన పరిస్థితిలో లేదు. ఆనీరు లాగలేక

## VOTING OF DEMANDS FOR GRANTS—(Contd.)

### DEMAND I – LAND REVENUE

(Sri K. Apparao) [19th July 1955

పోవడం, పోటు సమయాలలో సముద్రములోని నీరు ఎదురుమళ్లి ఈప్రాంతాల లోనికి రావడం ఇటు ఏరులోని నీరు, అటు సముద్రములోని నీరు అనేకవేల ఎకరములను ముంచివేస్తూ అనేక సమస్యలను తీసుకొనివచ్చి పెట్టుతుంది సన్నకారురైతులు ఎక్కువయిపోయారు Land holdings అన్నీ రానురాను శిథిలమైపోతున్నాయి ఏటా రెమిషనులు వచ్చాయన్న సంతుష్టితప్ప, వ్యవసాయం మీద చాలపెట్టుబడిపెట్టి అనేకఎకరాలను కోల్పోతూ రానురాను రైతుల యొక్క స్థితి దీనస్థితికి మారిపోయిన ప్రదేశం అది ముఖ్యంగా ఈనాడు ధాన్యాదుల ధరలు తగ్గిపోతున్నాయి వాటినిఅరికట్టుటకు ప్రభుత్వం ధరల స్థిరీకరణ ఏమీచేయలేకుండా ఉన్నది సకాలంలో చేయుటంలేదు ఏమో ప్రయత్నాలు చేస్తున్నాము అంటున్నారేగాని అది సన్నకారురైతులకు ఎంతమాత్రం ఉపయోగంలేకుండా ఉన్నాయి వారు సాధారణంగా కుప్పలు నూర్చగానే ధాన్యాన్ని అమ్మివేస్తుంటారు తరువాత ఎప్పుడో చేయబోయేటటువంటి ధరల స్థిరీకరణ benefit వారు ఎంతమాత్రం. ఏనాడుకూడ పొందలేరు అదికూడ సకాలంలో జరగటంలేదు ఇక కూలిరేట్లు చూస్తే, బస్తా 30 రూపాయల ధరలో ఉన్నప్పటికన్న ఈనాడు ఎంతో పెరిగిందిగాని తరగలేదు కొన్ని ప్రాంతములలో ఊడ్పుకూలి ఆడమనిషికి 1 3/4 రూ నుంచి 2 1/4 రూ వరకు వెళ్ళిన చోట్లున్నాయి ఎరువుల రేట్లు ఎంతమాత్రం తగ్గలేదు. ధాన్యాదుల ధరలు పడిపోవడం, దానిని ప్రభుత్వం అరికట్టలేకపోవడం, ఇటువంటి పరిస్థితులలో ఈనాడు మాగాణీశిస్తు, నీటితీరువను పెంచడం ఎంతమాత్రం సమంజసం కాదని నేను తీవ్రంగా ఖండిస్తున్నాను తరువాత దీనికి కొంత background ఉంది. గత ప్రభుత్వం సాహసంతోటో లేక పేదప్రజానీకంమీద ఉన్న మక్కువతోటో పది రూపాయల లోపలిశిస్తును పూర్తిగ రద్దుచేస్తామని చెప్పి ఒక ప్రకటన చేసి ఉన్నారు. కాని కొత్తప్రభుత్వం వచ్చినతర్వాత, ఆ పదిరూపాయలు శిస్తు రద్దులేకుండా పోతుంది, అని అనుకునే పరిస్థితులు ఏర్పడ్డాయి ఆ పదిరూపాయలు రద్దులేకుండా పోవడానికి సరియైన సంజాయిషీ చెప్పుకోలేకుండా ఉన్నాము అది అట్టేపెట్టినందుకు ప్రజల ముఖాలను చూడడానికి చాలా కష్టంగా ఉన్నది. ఈనాడు ఏవో projects నిర్మిస్తున్నారు. మైనరు irrigation పథకాలు రూపొందిస్తున్నారు. కాబట్టి ఏలాగో దానిని మీరు భరించండి అని సరిచేసి చెప్పుదామంటే అదికూడా కష్టతరంగా ఉండే పరిస్థితులలో, ఈ పదిరూపాయలు, $11\frac{1}{2}$ లేక 12 రూపాయలో అయ్యే పరిస్థితి వచ్చింది, అంటే కేవలం హాస్యాస్పదంగాను, బాధాకరంగాను ఉంది రాజ్యానికి రైతే వెన్నెముక. అందులో సన్నకారు రైతులు ఉన్న మా పేద తాలూకాలోని ప్రజలు ఎంతమాత్రం భరించలేకుండా ఉన్నారు. మెరకప్రాంతాలవారు కొన్ని మినహాయింపులు కోరుతున్నారు. ఎందుచేతనంటే గవర్నమెంటువారు నీరు ఇవ్వటంలేదు. ఏవో బావులతో నోనలతో మేము సాగుచేస్తున్నాం. కాబట్టి మా area ను మినహాయింపు చేయ్యాలని అంటున్నారు. మేముచెప్పేది ఏమంటే నీరు ఇస్తున్నారు కాని మాకు పైరులు దక్కడంలేదు. వరదలు మాపొలాలను ముంచివేస్తున్నాయి. నీరు ఇచ్చినా అదిమాకు నిరుపయోగంగా ఉంది ములకనివారణ స్కీములు అమలుజరిగేవరకయినా, ఈసమస్యను ఇప్పుడు తీసుకొని ఆలోచించడానికి వీలులేదని చెప్పి కోరు

తున్నాం ముఖ్యంగా నేను impress చేసేది ఏమంటే, పదిరూపాయల లోపు శిస్తు చెల్లించే మనిషి శిస్తు ఏమిలేకుండాపోతుంది, ఈ ప్రభుత్వం వచ్చినతరువాత, అని ఒక అపేక్ష పెట్టుకున్నాడు అది ఎందుచేతనైనా కానివ్వండి, గత ప్రభుత్వ ప్రకటనవల్ల కానివ్వండి, కాంగ్రెసు manifesto లో ఉండటంవల్ల కానివ్వండి, ఏదో ఒకఆశ పెట్టుకున్నాడు, ఈ పదిరూపాయలు లేకుండా పోతుందని అది అట్లుండటమే గాకుండా, 11½, 12 రూపాయలు చెల్లించమనడం ఏమాత్రం సమర్థనీయంగా లేదు వాండ్ల ముఖాలను చూడడం బాధాకరంగాను కష్టతరంగాను ఉంది ఈసన్నకారు రైతులు, మధ్యతరగతి రైతులయొక్క విశ్వాసాన్ని కలకాలం చూరగొనవలెనంటే, వాండ్లకు బాధకరమైన ఈ proposals ను ప్రస్తుతానికి వెనుకకుపెట్టి, minor irrigation schemes, భారీ project లు, ఇవిఅన్నీ నిర్మాణం అయినతరువాత, అప్పటికి ధరలు పడిపోకుండా సక్రమంగా ఉండేటట్లయితే, అప్పుడు ఏమైనా ఆలోచిస్తే ఆలోచించుకోవాలిగాని, ప్రస్తుత పరిస్థితులలో ఎంతమాత్రం సమంజసం కాదని నేను మనవిచేస్తున్నాను. ఈప్రకారం నిర్ణయం తీసుకొంటారని, నేను మధ్యమార్గంగా నా అసమ్మతిని తెలియజేస్తూ నా cut motion ను ఉపసంహరించుకొంటున్నాను ఇంకొక చిన్నవిషయం ఏవో ఇతరరాష్ట్రాలలో ఈనీటితీరువలు పెంచారని చెప్పుచున్నారు. ఆరాష్ట్రాల పరిస్థితులు వేరు ఆరాష్ట్రాలలో పార్టీలమధ్య యింత పోరాటంలేదు ఇక్కడ అనేక వాగ్దానాలు చేశాం అనేక పరిస్థితులున్నాయి. ఆరాష్ట్రాలలో గవర్నమెంటు పడటంగాని, క్రొత్తది రావటంగాని, మధ్యకాలంలో ఏప్రణాళికో కానివ్వండి, ఈరకమైన ప్రకటనలు చేయడంగాని జరుగలేదు. పైగా electricity, sales tax రేట్ల పెరుగుదలతో పోలుస్తున్నారు Electricity ఒక luxury item అని ప్రజలలో ఒక అభిప్రాయం ఉంది. అది urban area కుగాని industrial areaకు గాని సంబంధించి ఉంటుందేగాని, సన్నకారు పేదలకు ఈ electricity పెంపుదలతో నిమిత్తం లేదు

Sri G. NAGESWARA RAO.—అధ్యక్షా, ఈరోజున ఆంధ్రరాష్ట్రంలో ముఖ్యంగా పేదరైతాంగం, వ్యవసాయ కూలీలు, మన ప్రభుత్వం అవలంబించిన విధానానికి చాల అసంతృప్తిచెంది ఎంతో నిరాశతో ఉన్నారనే విషయం మన సభ్యులందరి ఉపన్యాసములను బట్టి మనము వింటున్నాము ముఖ్యంగా మన రాష్ట్రంలో బంజరు భూముల సమస్యమీద మన ప్రభుత్వం అవలంబించిన విధానం చాల విచిత్రంగానూ ఆశ్చర్యకరంగానూ ఉన్నదని వేరే చెప్పనక్కరలేదు.

1942 వ సంవత్సరంలో grow more food scheme క్రింద అనేక చోట్ల పోరంబోకులుగా ఉండే భూములన్నీకూడ సాగులోకి తీసుకువచ్చారు. 1942 నుంచి 1946 వరకు objection లేకుండా గవర్నమెంటువారు వాటిని ఇచ్చేశారు. కాని 1946 లో వాటికి objection పెట్టారు. ఆ భూములు ఇదివరకు కూడ ఆయా వ్యవసాయ కూలీలుగాని, పేదరైతులుగాని విడిచిపెట్టకుండ, penalties చెల్లించుకొంటూ అనేకకష్టాలుపడి వాటిని సాగులోకితెచ్చి వాటిని అభివృద్ధిచేస్తూ ఉన్నారు ఇప్పుడు ఆ భూములకు పట్టాలు ఇవ్వవలసిందని, గ్రామాలలో ఉన్న రైతాంగానికి ఆ భూములకొరకు objection లేదని, వారు petition పెట్టుకొన్న

ప్పటికినీ, ఆ భూములకు పట్టాలు ఇవ్వడం జరుగలేదు పైగా వారికి eviction నోటీసులు ఇస్తూ, వారిమీద 20 రెట్లు penalties కూడ వేయడం జరుగుతున్నది గత అసెంబ్లీలో, objection లేనటువంటి బంజరు భూములను పోరంబోకు భూములను పేద వ్యవసాయకూలీలకు ఇవ్వాలని తీర్మానంచేసినా కూడ, శివాయి జమాదారులను తొలగించకూడదు అని వుండగాకూడ, ఒక G O pass చేసి శివాయి జమాదార్లను తొలగించి వేస్తున్నారు అయితే community పోరంబోకులు, objectionable గా ఉన్నవి రాజకీయ బాధితులకు మంజూరు చేశారు ఉదాహరణకు తూర్పుగోదావరి జిల్లాలో, కొత్తపేట తాలూకా గొంచె గ్రామంలో హరిజనులు 20 ఎకరాలు సాగుచేసుకొంటూయుంటే అందులో 10 ఎకరాలు రాజకీయ బాధితులకు ఇచ్చారు దానిని తహశీల్దారు అదివరకే inspect చేసి దానికి objection ఏమిలేదు అది వారికే ఇవ్వవచ్చునని వ్రాశారు అది డిప్యూటీ కలెక్టరుకుపోయి, ఆ తరువాత కలెక్టరుకు పోయింది కలెక్టరు కూడా 1-12-50 న, దానికి objection లేదుగనుక, ఇవ్వవచ్చునని recommend చేశారు. కాని ఆ recommendationను cancel చేయవలసినదిగా అప్పుడు All India Congress Secretary గా ఉన్న కళా వెంకట్రావుగారు ఒక ఉత్తరువు Revenue Board కు పంపించడం జరిగింది దాన్ని వారు జారీచేస్తూ ఆ recommendationను cancel చేశారు. కనుక ఈ రోజున వారిని ఆ భూములనుంచి తొలగిపొమ్మని తొలగించారు. వారిని తొలగించి, అందులో కొంత భాగాన్ని రాజకీయ బాధితులకు మంజూరు చేశారు. అదేవిధంగా తూర్పుగోదావరి జిల్లాలో అనేకగ్రామాలలో కమ్యూనిటీ పోరంబోకులలో హరిజనులను తొలగించి రాజకీయ బాధితులకు ఇచ్చారు. ఇదిచాలా విచారకరమైనది అందుచేత, 1942 నుంచికూడ సాగుచేసు కొంటున్న శివాయి జమాదార్లకు, ఆ పోరంబోకులకు పట్టాలు ఇవ్వవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఇకరొంపేరు భూములకు సంబంధించి ఈరోజునచూస్తే మూడువేలఎకరాల బంజలు భూములు ఉన్నాయి ఈ శివాయి జమాదార్లను తొలగించడానికి గవర్నమెంటు ఉత్తరువుచేసింది. దీనివల్ల అక్కడ ఉన్నటువంటి వ్యవసాయకూలీలు, పేదరైతాంగం ఎంతోఅసంతృప్తి చెందుతున్నారు. ఈవిషయంలో రెవెన్యూమంత్రిగారు సమాధానమిస్తూ వారు మర్యాదగా తప్పుకుంటే మంచిది, వారు తప్పకుండా మర్యాదగా తప్పుకోవాలని చెప్పారు. నిజంగా వారు మర్యాదగా తప్పుకోవాలి అంటే, ఈనాడు ఈ ప్రభుత్వము మర్యాదను చూపిస్తున్నారా అంటున్నాను. 10, 12 సంవత్సరాలనుంచి, ఎంతోకష్టపడి, పెట్టుబడిపెట్టి సాగుచేసుకొన్నారు, penalties చెల్లించుకొన్నారు అటువంటి పేద రైతాంగాన్ని ఆ భూములనుంచి తొలగిస్తున్నదంటే, ఇది ప్రజాస్వామిక ప్రభుత్వమేనా? రేపు socialism తీసుకు రావలెనను కొంటున్నారు అటువంటి ప్రభుత్వము ఈనాడు పేద రైతాంగాన్ని వ్యవసాయకూలీలను బలవంతముగా ఆ భూములనుంచి తొలగిస్తున్నది మీరు మర్యాదగా తొలగిపోండి లేకపోతే, పోలీసులను పంపించి, మిలిటరీని పంపించి ఏమిచేస్తామో చూడండి అనిఅంటే ప్రజల్ని ఈ విధంగా challenge చేస్తున్నారా అని అడుగుతున్నాను. లక్షలాది పేద ప్రజానీకానికి ఈ రోజున అధిక పన్నుల వేస్తూ, ఎంతో కాలమునుంచి సాగుచేసుకొంటున్న భూములనుంచి వేలకొలది ప్రజానీకాన్ని తొలగిస్తున్నారంటే ఇది ఏవిధంగా ప్రజాస్వామిక ప్రభుత్వమో

నాకు అర్థంకాలేదు. వేలకొలది ప్రజానీకం ఈనాడు ఎంతో అసంతృప్తితో బాధ పడుతున్నారు. లక్షలాది ప్రజానీకం యొక్క మన్ననలను లెక్కచేయకుండా, మీరు మర్యాదగా ప్రవర్తించండి లేకపోతే బలవంతంగా తొలగిస్తామని అంటే, ఇది ప్రజా స్వామికంకాదు ఇది ఒక నిరంకుశ విధానమని మనవి చేస్తున్నాను లేకపోతే ఈనాడు రొంపేరు భూముల విషయంలో చేసినటువంటి G O ను తప్పకుండా సవరించి ఆభూములను, వ్యవసాయ కూలీలకు పేద ప్రజానీకానికి ఇవ్వవలసి యుంటుంది. రాష్ట్రములోని 12 జిల్లాల్లో ఉన్న అంతమందిలో, నూటికి 99 మంది ఈ బంజరు భూములను పేదవారికే ఉచితంగా ఇవ్వవలెనని కోరుతున్నారు అటు వంటప్పుడు, 2 వందలు మొదలుకొని 3 వందల వరకు ఈ బంజరు భూములకు ధర పెట్టారు అయితే, 3 వందల రూపాయలు చెల్లించవలసిన ఈ వ్యవసాయ కూలీ గాని, పేద రైతుగాని, ఈ 3 వందలలో ఏటా 15 రూపాయలు, దానిమీద interest 18 రూపాయలు కట్టాలి, Betterment tax, 2 వందల రూపాయలకు సంవత్స రానికి 10 రూపాయలు కట్టాలి దీనిమీదవడ్డీ 6% అంటే 12 రూపాయలు కట్టాలి నీటితీరువా 15 రూపాయలు కట్టాలి ఇతర సెస్సులు 5 రూపాయలు కట్టాలి ఇదంతా లెక్కవేస్తే 75 రూపాయలు అవుతుంది ఈ 75 రూపా యలు వ్యవసాయకూలీ ఎక్కడనుంచి తెచ్చికడతాడు ? మళ్ళీ ఈ భూములనే ఏ వడ్డీవ్యాపారస్థుని వద్దనో తాకట్టుపెట్టి డబ్బుతెచ్చి ఇవ్వవలసి యుంటుంది కనుక ప్రభుత్వానికి ఈనాడు పేదవాళ్లకు ఉచితంగా భూములిచ్చి వాళ్ళను బాగు చేశామని చెప్పుకోడానికి ఎక్కడా అవకాశంలేదు అందుచేత ప్రభుత్వం వాళ్లకు ఉచితంగా భూములివ్వాలని కోరుతున్నాను. అదేవిధముగా ఈవేళ కొల్లేరు భూముల విషయం తీసుకొంటే, West Godavari కి సంబంధించి నంతవరకు, వ్యవసాయ కూలీలకు వ్యవసాయ పరికరాలు ఉన్నప్పుడే వారికి ఆ భూములు మంజూరు చేస్తామని క్రొత్త ఉత్తరువులో ఉన్నది. అది అవ కాశంగా తీసుకొని, స్థానికంగాఉండే భూస్వాములు, వ్యవసాయకూలీలకు ఆ భూములు దక్కకుండా చేస్తారనేది యదార్థము అందుచేత, వ్యవసాయకూలీలకు భూమిలేని పేదవారికి preference ఇచ్చి, ఆపరికరాల విషయంలోకూడ ప్రభుత్వమే సహాయంచేసి వ్యవసాయ కూలీలచేత భూమి దున్నించాలేతప్ప, ఈవ్యవసాయ పరికరాలులేవనే కారణంచేత వారికి ఇవ్వకపోవడం జరుగకూడదని మనవి చేస్తున్నాను

అదేవిధంగా, కృష్ణాజిల్లాకు సంబంధించి నంతవరకు, కొల్లేరు రైతులకు, అసలు ఇజ్జన్దార్లుకు ఒకసంవత్సరముకంటె ఎక్కువ కౌలుకు అవకాశం ఇస్తామని, పేదవారికిగాని, సొసైటీలకుగాని, ఏకసాలుకే ఇస్తామనిచెప్పి, క్రొత్తఉత్తరువులో ఉన్నది ఇదికూడ సరిఅయినది కాదని మనవిచేస్తున్నాను ఈసొసైటీలకుగాని, పేదవారికిగాని, ఒకసంవత్సరంకంటె ఎక్కువగా, అనగా 3 సంవత్సరములుగాని, 5 సంవత్సరములుగాని కౌలుకు ఇవ్వాలని, ఒకే సంవత్సరం ఇవ్వకూడదని, అందులో preference వీరికే ఇవ్వాలేతప్ప ఇజ్జన్దార్లుకు ఇవ్వకూడదని మనవిచేస్తున్నాను.

* Sri R. B. RAMAKRISHNA RAJU.— అధ్యక్ష మహాశయా, నేను, పూర్వము గవర్నమెంటువారు స్వాధీనము చేసుకున్న Estates కు చెందిన

## VOTING OF DEMANDS FOR GRANTS—(Contd.)

### DEMAND I – LAND REVENUE.

(Sri R. B. Ramakrishna Raju) [19th July 1955

వాణ్ణి ప్రభుత్వమువారు తీసుకున్న Estates లో, అందులో ప్రత్యేకంగా మా కార్వేటినగర సంస్థానంలో ఒకపెద్దసమస్య బయలుదేరింది. మా కార్వేటినగర్ సంస్థానంలో రైతుకు ఎంతభూమి వుండినాసరే, తానుఎంతవరకు పైరుచేస్తే, దానిమీదనే తీరువగాని, పైరుచేయకపోతే తీరువలేదు. ఆపద్ధతిలో తరతరాలుగా, సంప్రదాయబడి జరుగుతూ వుండేది. అందువల్ల రైతులు తమపట్టా భూములలో బావులు త్రవ్వుకొని, ఆబావులక్రింద పైరు చేసుకుంటే, తీరువ తగ్గించుకోవాలని, అయిదుసెంట్లో, ఆరుసెంట్లో, పదిసెంట్లో బావి విస్తీర్ణమునుబట్టి దానిని పోరంబోకుగా లెక్కలలో వ్రాయించేవారు. ఆప్రకారముగా పోరంబోకు అని వ్రాయించింది అంతా యిప్పుడు ప్రభుత్వం సర్వేచేయడములో యిప్పుడు ఆ పోరంబోకు అంతాగూడా గవర్నమెంటు భూములనిన్నీ, ఆభూములలో వున్న బావులు గవర్నమెంటుకు సంబంధించిన బావులనిన్నీ, ఆబావులలోనుంచి నీరు తీసుకొని పైరు పెట్టుకున్నందువల్ల, దానికి నీటితీరువ కట్టాలనిన్నీ, ప్రభుత్వము వేసినతీరువకు అదనంగా యీబావులలోని నీరుతోడుకొని ఉపయోగించుకున్నందుకుగాను నీటితీరువవేసి, నిర్బంధముగా వసూలుచేస్తూ వచ్చారు దీనివిషయములో సుమారు మూడు సంవత్సరాలుగా ప్రభుత్వమువారికి అనేక దరఖాస్తులు పంపుకున్నాము మంత్రులు మాజిల్లాకు వచ్చినప్పుడు యీవిషయము వారికి నివేదించాము అటుపిమ్మట వసూలు చేయకుండా నిలుపవలసిందిగా గవర్నమెంటు వుత్తరువుచేసింది ఇదిసంతోషమైన విషయమే. కానిఅది final ఉత్తరువుకాదు. అది యేదో తాత్కాలికంగా ఉత్తరువుచేశారు ఇప్పుడు ఆ ఆర్డరును యేమిచేయాలి అనేది చూస్తే, అది గవర్నమెంటువారికి ఒకపెద్ద పెనుభూతముగా యేర్పడుతున్నది. అది పోరంబోకు అని వ్రాసివున్నదే, దాన్ని ఎట్లా వదలుకునేది? మేము వారికిచెప్పింది యేమిటంటే, అది పోరంబోకు అని వ్రాసివున్నప్పటికినీ, అది రైతుయొక్క భూమియేగాని ప్రభుత్వముదికాదు. హైకోర్టువరకుపోయి అక్కడ తీర్పులోకూడా, యీభూమి రైతుదేనని, యీబావి రైతు త్రవ్వుకున్నాడని, దానికి గవర్నమెంటుగాని, జమీందార్లుగాని ఏవిధమైన సహాయము చేయలేదని తీర్పులుకూడా వున్నవి కాబట్టి ప్రభుత్వమువారిని ప్రజలు యేమి అడుగుతున్నారంటే,దీనికి శిస్తు నిలిపినదానిలో ప్రయోజనములేదు, ఈభూమి మీకు ఏదైనా ఒకచట్టము ప్రకారము అడ్డువుంటే, యీబావులువున్న కొన్ని సెంట్లుభూమి,దానిని మాకే పట్టాకు యిప్పించండి, ఇప్పుడు కావలసివుంటే కూడా దానిని మేము పట్టాకు తీసుకుంటామని చెబుతున్నారు ఈ విషయము గవర్నమెంటు ఆలోచనలో వున్నది, అని వింటున్నాము దీన్ని అతిత్వరలో ప్రభుత్వంవారు ఆలోచించి యిటువంటి బావులువున్న భూమి అంతా పట్టాలకు రైతులకు యిస్తే చాలా బాగా వుంటుంది. లేకపోతే మా జిల్లాలో మా సంస్థానములో విపరీతంగా ఆందోళన పెరిగిపోతుంది కాబట్టి, దీని విషయములో త్వరగా ఆలోచించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను రెండవది, మా సంస్థానములో చాలా చెరువులు వున్నవి (interruption)అవునండి. మేము యింతవరకు మా సంస్థానమనే అంటున్నాము- మా సంస్థానములో సుమారు ఎకరం ఒకటింటికి, 50 నుంచి 150 రూపాయల వరకు తీరువలు వున్నవి ఇటువంటి తీరువలు యిప్పుడు Rent Reduction Act [illegible] రూపాయలవరకు తాత్కా

ధికంగా వేసివున్నాము. దాన్ని తగ్గించడానికి Survey settlement కావాలి. సర్వే అవుతున్నది. Settlement అవుతున్నది, దాన్ని త్వరగా పూర్తిచేయడానికి ప్రయత్నిస్తున్నామని ప్రభుత్వంవారు చెబుతున్నారు అయినప్పటికి కూడా యిప్పుడు ఎకరానికి పది రూపాయలు, దానిమీద శిస్తులు రూపాయికి అయిదు అణాలు, ఇదిగాక మంత్రిగారి కటాక్షమువల్ల ఇంకను దానిమీద రూపాయికి నాల్గు అణాలు, మూడు అణాలు ఎక్కువచేస్తే అదిఎంత అవుతుందో నాకు చెప్పటానికి కష్టంగావున్నది ఇటువంటి సందర్భములో యీ సర్వే సెటిల్‌మెంటు ఎంత త్వరగా పూర్తిచేస్తే, జమీందార్లకు రైతులకు అనుకూలంగా వుంటుందని, అంటునాను జమీందార్లకు రావలసిన compensation రాలేదని వారు ఒకవైపు, రైతులకు రావలసిన మా భూమిఎంత, మా శిస్తుఎంత అని వీరు యింకొక తట్టు, యీ ప్రకారము ఇద్దరూకూడా చాలా ఆందోళన చేస్తున్నారు. ఈ సందర్భములో గవర్నమెంటువారు యీ survey and settlement ను ఎంతత్వరగా పూర్తిచేస్తే ఉభయులకు అంతక్షేమమని మనవి చేస్తున్నాను. కాబట్టి దీన్ని త్వరగా పూర్తి చేయడానికి Survey and Settlement Parties ఒకటో, రెండో, యింకా ఎన్ని అవసరమో అన్ని parties ను ఏర్పాటుచేసి త్వరలో పూర్తిచేయాలని మనవి చేస్తున్నాను.

మూడవ విషయము. ఇప్పుడు మనసోదర సభ్యుడు వెంకటేశ్వర్లుగారు చెప్పినట్లు 1360 వ Fasliలో ఎస్టేట్సు ప్రభుత్వంవారు తీసుకున్నారు అంతవరకు Rent Reduction Act ప్రకారము యీ సొమ్ము అంతా ప్రభుత్వమువారే వసూలుచేస్తున్నారు. దాన్ని జమీందార్లకు యిస్తున్నారు ఇంతవరకు జరిగిందేమిటంటే ప్రభుత్వమువారు వసూలు చేయకముందే జమీందార్లు కొంత కొంత వసూలు చేసుకున్నారు ఆ విధంగా వసూలుచేసింది చాలావరకూ పాతరేట్ల ప్రకారమే ఇప్పుడు యీ Rent Reduction Act వచ్చిన తరువాత లెక్కలువేసి చూస్తే Rent Reduction Act ప్రకారం రైతులు చెల్లించవలసిన దానికంటే జమీందార్లు యిదివరకే ఎక్కువగా వసూలు చేసుకున్నారు అటువంటి సందర్భములో రెండు మూడు సంవత్సరములు అయినతరువాత ప్రభుత్వంవారు రైతులకు ఏమిచెప్పారంటే, "మీరు జాస్తిగాయిచ్చిన సొమ్ము అంతా జమీందార్ల నుంచి మీరేవసూలు చేసుకోవాలేకాని, ప్రభుత్వము మీకు పరిహారము యిచ్చేది యేమీలేదు, యాక్టులోదానికి provision యేమీలేదు" అనిచెప్పారు. అందుచేత్ల యీ రైతులు, జమీందార్లవద్దనుంచి వసూలు చేసుకునేందుకు విధిలేకుండా వసే పరిస్థితిఏర్పడి, అక్కడక్కడ పంచాయితీ కోర్టులలో జమీందార్లమీద దావాలుచేసి, వారు జాస్తిగా యిచ్చిన మొత్తాలను వాపసు తీసుకోవటానికి ప్రయత్నము చేస్తున్నారు ఇటీవల మద్రాసు గవర్నమెంటులో దీనికి ఒక సవరణచట్టము చేశారు. Zamindari Abolition Act 55 వ సెక్షను ప్రకారము జమీందార్లకు చేరవలసిన మొత్తములను జాస్తిగా వసూలు చేసుకొనివుంటే, వాటినన్నిటిని యికముందు జమీందార్లకు యివ్వవలసిన compensation లోనో, లేక 55 వ సెక్షను ప్రకారము వారికి యివ్వవలసిన మొత్తములోనో చెల్లుపెట్టుకో వలసిందే కాని, రైతులు జమీందార్లను కోర్టులకు ఎక్కించగూడదు అని మద్రాసు గవర్న

మెంటువారు యాక్టుప్యాసుచేసి వున్నారు ఆ చట్టాన్ని అనుసరించే మన ప్రభుత్వం గూడాఅటువంటి చట్టాన్నిచేసి రైతులు జమీందార్లను కోర్టులకు ఎక్కించకుండా చేయవలసిందిగా ప్రార్థిస్తున్నాను

ఇంకొక విషయము వున్నది. జమీందారీలలో వున్నటువంటి చెరువులుచాలా మటుకు చెడిపోయి వున్నవి అవి యిదివరకు ఎప్పుడు రిపేరుచేశారో ఎవరికీతెలియదు ఇప్పుడుగవర్నమెంటువారు యీఎస్టేట్లను తీసుకొన్నతరువాతనైనా వాటిని ఎప్పుడు రిపేరుచేయబోతారో, అదిఎప్పుడు మనముచూడబోతామో తెలియడంలేదు. ఇటువంటి సందర్భాలలో గవర్నమెంటు యిలాకాలో వున్నభూములన్నిటినీ ప్రతి సంవత్సరము అవిఒక పద్ధతిగా మైనరు ఇరిగేషన్ డిపార్టుమెంటువారు రిపేరుచేస్తారు కాబట్టి వారు అక్షణంగా దానివల్ల లాభము పొందుతున్నారు ఇప్పుడు గవర్నమెంటువారు జమీందారీ యిలాకాలోవున్న చెరువులకు గవర్నమెంటువారి కన్నజాస్తీగా యిస్తున్నాగూడా వాటికిరిపేర్పుకానందువల్ల చాలాబాధలు కలుగుతున్నవి ఇంతవరకుఅవిరిపేరులేకుండా ఉన్నందువల్లరైతులుచాలాబాధపడుతున్నారు. ఈ విషయములో slow process లో కాకుండా అతిత్వరలో అంటే ఒక సంవత్సరము లోపలనే యీ జమీందారీయిలాకాలో వున్న చెరువులు అన్నీ చక్కబరిస్తే, దానికి గవర్నమెంటువారు పన్ను అడగటానికి ఒక న్యాయమైన పద్ధతి ఏర్పడుతుంది. కాబట్టి యీ చెరువులు త్వరలో రిపేరు చేయించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మరొక విషయం చెబుతున్నాను అది చాలా ముఖ్యమైన విషయమని తోస్తున్నది జమీందారీ యిలాకాలో వున్నప్పుడు మాకు పట్టాలువున్న భూమి ఎంతో, దానికి తీరువ, సెస్సులుఎంతో, అంతాకూడా మాకు తెలుస్తూవచ్చింది. అప్పుడుయింతభూమి వున్నట్లుగా అదిఒక Titledeedగాపరగణించేవారు ప్రతిరైతు గూడా పట్టాలు భద్రపరచుకునేవారు ఎవరైనా వచ్చి మీకు ఎంత భూమివున్నది అంటే, దాన్ని చూపించేవారు, ఎవరికైనా అప్పుకావాలంటే, యింతభూమి వున్నది కనుక, దానిమీద యింతఅప్పు అని తీసుకోటానికి గూడా వీలుండేది కాని యిప్పుడు ఆవిధంగా తీసుకోటానికి వీలులేదు ఇంత భూమి వున్నదని నిర్ధారణచేసుకోటానికి గూడా వీలులేకుండా వున్నది అలాంటప్పుడు యిప్పుడు ఎవరికి ఎంత భూమి వుందని చెప్పటానికి ప్రభుత్వంనుంచి మాకుఒక కాగితము రాలేదు కావాలంటే మా అడంగులలోనుంచి extract తీసుకోటానికి ఒక application వేసి తీసుకోవచ్చు అది ఎప్పుడు మారుతుందో, ఏవిధంగా మారుతుందోగూడా తెలుసుకోటానికి సాధ్యంకాకుండావున్నది అంతేకాకుండా తీరువలు చెల్లించే విషయములో కూడా ముందు జమీందారీ పద్ధతి ఎట్లావుండేది అంటే, ఒక తీరువ పుస్తకము పెట్టడం తీరువచెల్లించిన దానికి ఒక రశీదుయివ్వడం, ఆ రశీదులకు ఒక counterfoil పెట్టుకోవడం, అది check చేసినట్లు జమీందారు సంతకము చేయడం, యిటువంటి పద్ధతివుండేది. ఇప్పుడు అటువంటి పద్ధతి గవర్నమెంటులో లేకుండావున్నది. కాబట్టి యిప్పుడు మన శివయ్యగారు చెప్పినట్లు, ఏదోఒక pass book మాదిరిగా ఒకటిపెట్టి, యీ రైతుకు యింతభూమి వున్నది, యీ సంవత్సరం యీ మార్పులు జరిగినవి, దానికి తీరువయింత, సెస్సులుయింత, అని యిటువంటి details అన్నీ

వుండడం ముఖ్యమై నాకు తోచుచున్నది ఆ పద్ధతినే ప్రభుత్వంవారు గూడా అవలంబించాలి

తరువాత Estate Tribunals విషయములో గూడా చాలామంది చెబుతున్నారు నేనుగూడా Tribunal ముందు కొంతవరకు practice చేస్తున్నాను ఇందులో నాఅనుభవము యేమిటంటే, Tribunal అనే దానిలో ముగ్గురు వుండపనిలేదు చట్టము అనేది పెట్టినప్పుడు ప్రభుత్వమువారు ఏదో అందులో ఒకరు Revenue Department సంగతి తెలిసినవారు, ఒకరు Civil సందర్భాలు తెలిసినవారు, యింకొకరు ఒక గొప్ప అధికారి, అంటే District Judge rank లో వుండేవారు ఈ ముగ్గురితో ప్రభుత్వము Tribunal ను ఏర్పాటుచేశారు నిజానికి యీ Tribunal చేసే పనికి ముగ్గురు అవసరమేలేదు అందులో అంత పెద్దసమస్యలు యేవీగూడా రావు. ఒక్క District Judge గాని, ఒక Senior Sub-Judge ని గాని వేస్తేచాలు. అందులో వీరుచేసేపని గూడ సామాన్యంగా దినమునకు అరగంటపని గూడా వుండదు వీరికిగాను 1½ లక్షరూపాయలు ఖరుపెట్టుతున్నారు ఇందులో సాధారణ సమస్యలే వస్తవికాని, ఎవరికినీ గోచరించనివి, ఒక పెద్ద High Court Judge తీర్చవలసిన సమస్యలేవీవుండవు ఇందులోవచ్చే విషయాలు సామాన్యంగా అన్నీ తీర్మానాలు అయిపోయినవి జమీందార్లకు యివ్వవలసిన compensationగూడా చాలామటుకు యిచ్చివేశారు కావలసిన సమస్యలు అన్నీ యిదివరకే వచ్చేశాయి. అన్ని తీర్మానాలు అయిపోయినవి ఈ Tribunal క్రింద యింతసొమ్ము శెలవుచేసే బదులు, వీరుచేసేపని ప్రతిజిల్లాలోను వున్న ఆయా District Judges కు ఒప్పగించినట్లయితే, యికమీదట కానున్న పనిఅంతా సులభంగా నెరవేర్చవచ్చును ప్రభుత్వము వారు యీవిషయాలన్నీ గమనిస్తే, ప్రభుత్వమునకు దీనిక్రింద ఖర్చుచేసేది మిగిలిపోతుంది మేముగూడా సిఫార్సుచేశాము Tribunalsగూడా సిఫార్సుచేశారు ప్రభుత్వము ఆప్రకారము చేస్తారని ఆశిస్తున్నాను మరొకవిషయం జ్ఞాపకమునకు వచ్చింది.మంత్రి చంద్రమౌళిగారు మద్రాసులో మంత్రిగా వున్నప్పుడు ప్రభుత్వము వారి రెవిన్యూలోనుంచి 12½% యిచ్చేటట్లు Panchayat Actలో పెట్టారు ఆతరువాత అప్పటి,గవర్నమెంటువారు దానిని అమలులోకి తీసుకొనిరాకుండా నిలిపివేశారు. ఇప్పుడుమనకు రానురాను గ్రామాలలో పంచాయితీ రాజ్యము ఏర్పాటు చేయాలని ప్రభుత్వము ఉద్దేశించుచున్నారు గనుక, ఆవిధంగా జరిగితే మంచిదేనని నా అభిప్రాయము. దీనికికావలసిన నిధిని ఏర్పాటుచేయడం ప్రభుత్వముయొక్క బాధ్యతగా వున్నది కాబట్టి, యీవిషయము అప్పుడు ఎందువల్ల నిలిపివేశారో తెలియదుగాని, యిప్పుడు మనకువేరే రాష్ట్రము వచ్చిందిగనక ప్రభుత్వమువారు యీ విషయము మరల ఆలోచించి పంచాయితీ యాక్టు ప్రకారము యీ పంచాయితీలకు యివ్వవలసిన యీ 12½% వీరికియిచ్చే యేర్పాటుచేస్తే బాగుంటుందని మనవిచేస్తూ విరమిస్తున్నాను.

* **Sri S. NARAYANAPPA**:— అధ్యక్షా! గౌరవనీయులైన చంద్రమౌళిగారు రివెన్యూ డిమాండును ప్రతిపాదిస్తూ ప్రభుత్వవిధానాన్ని, ఉద్దేశ్యాన్ని స్పష్టపరిచారు. నేను ఈడిమాండును బలపరుస్తున్నాను. చంద్రమౌళిగారు రైతు

కుటుంబానికి చెందినవారు వారు రైతులకష్టాలు బాగా అవగాహన చేసుకొనగలరు వారికి ఈశాఖ తగినదనే నాతలంపు శాసనసభ్యులుగాని, ప్రజాసంఘాలుగాని, బయట పనిచేయు ప్రజాసేవకులుగాని ఇచ్చిన సలహాలను 3, 4 సంవత్సరాలుగా Revenue Department వారు జాగుచేయడం బట్టి ప్రజలలో చాల కలవరము యేర్పడినది బంజరుభూముల పంపకము, పోరంబోకు భూముల assessment చేసే విధానము గ్రామాల్లో వున్నటువంటి ఇంటిదరఖాస్తుల సమస్యలు నిత్యజీవనానికి రైతుకు సామాన్య కుటుంబీకునికి సంబంధించిన సమస్యలు పరిష్కరింపబడక ఈడిపార్టుమెంటులో అట్టేవున్నాయి ప్రభుత్వశాఖ లన్నింటిలోకి ఈరెవిన్యూశాఖ చాల ప్రధానమైనటువంటిది ఇందులో జిల్లాకలెక్టరు, డిప్యూటీ కలెక్టరు, తహశీలుదార్లు, రివెన్యూబోర్డు, ప్రభుత్వమునకు అంగములుగ వున్నవి. రివెన్యూబోర్డు జిల్లాకలెక్టర్లకు ప్రభుత్వానికి మధ్య వ్యవహారము నడుపుతున్నది. ఈశాఖను రద్దుచేయాలని చాలాకాలము నుండి ఆందోళన జరుగుచున్నది. ప్రభుత్వం యీ రివెన్యూబోర్డు రద్దుచేయడము అవసరము ఆలస్యం తగ్గిపోతుంది. ప్రభుత్వం యీవిషయంలో తుదినిర్ణయం చేయలేదు తాలూకాలు, జిల్లాలు, independent sub తాలూకాలు వున్నాయి. తాలూకాల్లోను, మునిసిపాలిటీలలోను జిల్లాల్లోను పనిచేయు రివెన్యూ శాఖోద్యోగులకు ఇంటిఅలవెన్సులు యిస్తున్నారు కాని independent సబ్ తాలూకాలు కర్నూలు జిల్లాలో ఎమ్మిగనూరు, అనంతపురం జిల్లాలో ఉరవకొండ తాలూకా ఆఫీసుల్లో పనిచేయు వుద్యోగులకు ఇంటి అలవెన్సులు ఇవ్వడములేదు. అక్కడ నాన్ గెజిటెడ్ గుమాస్తాలుగాని రాదగిన ఉద్యోగులుగాని వెంటనే రాకుండా, వచ్చినా మెడికలు leave అప్లయిచేసి వెళ్ళిపోతున్నారు. అందువల్ల అక్కడపని కుంటుపడుతున్నది. వెంటనేవారికి ఇంటిఅలవెన్సులు ఇచ్చేవిధానాన్ని అమలు చేయాలని ఇదివరలోనే ప్రభుత్వానికి విజ్ఞప్తులు పంపుకున్నాము. ఆలోచిస్తున్నాము అన్నారు. ఇంతవరకు ఏమీజరుగలేదు వెంటనే ప్రభుత్వమువారు ఒకనిర్ణయానికి వచ్చి వారికి తగినటువంటి ఇంటి ఎలవెన్సులు ఇవ్వాలి ఆంధ్రరాష్ట్రము ఏర్పడిన తరువాత కూడా రివెన్యూ డిపార్టుమెంటులో కొన్నిశాఖలలో నిర్బంధంగా తెలుగు పరీక్షలు ప్యాసుకావాలి అనే పద్ధతి అమల్లో వున్నట్లు తెలుస్తున్నది. ముఖ్యంగా సర్వే department లో వున్నదని నాకు తెలుసు. ఉద్యోగులందరూ తెలుగు మాట్లాడుతారు, తెలుగు మీడియంలో ప్యాసు అయివుంటారు. కాబట్టి తిరిగి తెలుగులో పరీక్షలు ప్యాసుకావాలని నిర్బంధన తొలగిస్తే న్యాయంగా వుంటుంది ఇదియుగాక గృహవసతికిగాను, తాటి, వగైరా చెట్లుకు పేదరైతులుగాని, వ్యవసాయ కూలీలుగాని ఉపయోగించుటకు దరఖాస్తు పెట్టితే చెట్టు ఒకటికి 2½ రూపాయలు ఖరీదుకు యిదివరలో యిచ్చేవారు. దానిని ఇప్పుడు 7½ రూపాయల వరకు ప్రభుత్వం హెచ్చించారు. దీనిని తొలగిస్తే పేద రైతులకు సహాయముచేసినట్లు అవుతుంది. పొలాలలో పైరు నాశనము అయింది అనికాని లేక గ్రామాలలో రైతులకు తమతోటలో పెంచిన ఫలవృక్షాలకుగాని అపాయము జరిగిందని పొలాలలో పెద్దపశువులను బందీలుగా వేస్తున్నారు. అటువంటి బందిరేట్లుకూడా హెచ్చించినారు. దానిని తగ్గింపుచేయాలి,

శివాయజమ, బంజరు పోరంబోకు భూముల పంపకము విషయములో ప్రాజెక్టులు వచ్చుప్రాంతాల్లో ఈ assignment నిలుపుదల చేసేవుత్తరువులు పంపించారు ఇది నిర్దుష్టంగా లేదు తుంగభద్ర ఎగువకాలువ వస్తోందని చెప్పి అనంతపురం జిల్లాలో కొన్నితాలూకాలకు, కొన్నిప్రాంతాలకు ఈకాలువకు సంబంధించినటు వంటి ప్రాంతములలోకూడా అధికారులు ఈవుత్తరువును అన్వయముచేసి అక్కడ వున్న బంజరుభూములు పంపకవిషయాన్ని నిలుపుదలచేసినారు పేదరైతుల్లో చాలాఆందోళన కలిగింది ఈ అలజడిని రూపుమాపుటకు ఆప్రాంతాల్లో ముఖ్యముగ ఉరవకొండ, గుత్తి, తాడిపత్రి, అనంతపురముప్రాంతాల్లో వెంటనే బంజరు భూముల పంపక సమస్య పరిష్కారానికి వెంటనే ఉత్తరువులు పంపించి ఈ అలజడిని ఆందోళనను ప్రభుత్వము తగ్గించాలి కొన్ని తాలూకాలలో జాయింటు పట్టాలు వున్నాయి ఈవిషయాన్ని జనరలు discussion లో ప్రభుత్వానికి సలహారూపంగా అభిప్రాయము యిచ్చినాము. ఈ జాయింటు పట్టాలవల్ల చాలా మంది రైతులు కుమిలిపోతున్నారు ప్రభుత్వం తగిన సహాయంచేయాలి ఈ జాయింటు పట్టాలను వెంటనే సబ్ డివిజను చేయించుటకు సర్వేదార్లను ఎక్కువవేసి ఈసమస్యను పరిష్కారముచేసి రైతుకు నెమ్మది కలిగించే ప్రయత్నం ప్రభుత్వం వెంటనేచేయాలి గ్రామాధికారులు, గ్రామమునసబు, కరణాలు, గ్రామనౌకరులు, వెట్టి, తలారిప్రతిగ్రామానికి వున్నారు వారిజీతబత్తెములు తప్పక పెంచవలయునని కోరుచున్నాను గ్రామాలలో గౌరవసభ్యులు కొందరు ఈ గ్రామాధికారుల వల్ల గ్రామకక్షలు ప్రబలుచున్నవని చెప్పినారు. ఇది పూర్తిగ నమ్ముటకు వీలులేదు గ్రామాధికారుల సేవను ప్రభుత్వము గుర్తించి వారికి తగిన జీతములు బత్తెములు ఎక్కువచేసి వారిని ప్రోత్సాహ పరచవలయునని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

* Sri B SUBBA RAO :— అధ్యక్షా! స్వరాజ్యము వచ్చినతరువాత ప్రజా ప్రభుత్వపాలనలో దున్నేవానికే భూమి అనే ప్రాతిపాదికపై భూసంస్కరణల బిల్లును తీసుకొనివచ్చి అమలు జరిపెదరనే ఆశపడుతున్న ఈ రోజుల్లో అదితీసుకురా లేదు సరిగదా, ఎంతకాలమునుంచో ఎంతోకష్టపడి సాగుచేసుకొంటున్న పోరంబోకు భూములను పేదప్రజలకు నేటివరకు పట్టాలు ఇవ్వకుండా అధికమైన పెనాలిటీలు విధిస్తూ, సదరు భూములనుండి వారిని తొలగించడానికి ప్రభుత్వము ప్రయత్నము చేస్తోందని చెప్పడానికి నేనుచాలా విచారిస్తున్నాను యీ విషయములో పేదప్రజలు ప్రభుత్వము ఎడల చాలా అసంతృప్తి కలిగివున్నారని మనవి చేస్తున్నాను ఎంతోకష్టపడి సాగుచేసుకుంటున్న పేద హరిజనులకు పట్టాలు యివ్వకుండా పెనాల్టీలు విధించి బాధలు పెట్టుట ఏమీ న్యాయంగాలేదు. కనుక వెంటనే వారికి పెనాలిటీలు రద్దుచేసి హరిజనులకు పోరంబోకు భూములు పట్టాల మీద ఇప్పించే ఏర్పాట్లు వెంటనే చేయాలి.

లంకభూముల విషయంలో field labour societies కు ప్రస్తుతము 3 సంవత్సరముల దామాషా రేటుమీద లీజుకు యిస్తున్నారు. యీపద్ధతిలో చాలా హెచ్చురేట్లుఅవడమువల్ల సొసైటీలు హెచ్చునష్టాలకు గురిఅవుతున్నాయి. మూడు సంవత్సరముల ఏవరేజి రేటుమీదలీజుకు యిచ్చేపద్ధతిలో యీఫీల్డు లేబరుసొసైటీలు 11

అ అవడానికి బదులుగా వాళ్ళకొంపలు వేలమువరకు తీసుకువస్తున్నది కనుక, యీఫీల్డు లేబరు సొసైటీలను ప్రభుత్వము ఏమైనా అభివృద్ధిచేయదలచు కుంటే, ఈమూడు సంవత్సరాల దామాషా రేటు పద్ధతి రద్దుపరచి, జిరాయితీ రేట్లమీద ఈసొసైటీలకు లంకలను లీజుకిచ్చే పద్ధతిని వెంటనే అమలుచేయాలి హరిజనులకు ఇండ్లస్థలాలు ఎక్వైర్ చేసే విషయంలో చాలా జాప్యము జరుగు తున్నది అందువలన ఈఇండ్లు సమస్య విషయంలో హరిజనులు చాలా బాధపడు తున్నారు కాబట్టి ప్రస్తుతం అమలులో వున్నటువంటి Land Acquisition Act ను వెంటనే సవరించి త్వరగా ఇండ్లస్థలాలు ఇచ్చే ఏర్పాటు చేయవలసిందిగా కోరుతున్నాను

వరదబాధితులకు యిండ్లనిమిత్తం అప్పులు యిచ్చివున్నారు ఈవరదబాధి తులు సమస్తము కోల్పోయి ఏమియులేని పరిస్థితుల్లో యున్నారు అందువలన సదరు అప్పులు తీర్చడము చాలా కష్టతరంగా వున్నది కాబట్టి వరదబాధితులకు యిండ్లు కట్టుకొనుటకు యిచ్చిన అప్పులను right off చేయవలసిందిగా ప్రభు త్వాన్ని కోరుతున్నాను ప్రభుత్వం ఎన్నిచేసినప్పటికి భూసంస్కరణలు అమలు జరపనిదే ప్రభుత్వము ప్రజలమెప్పు పొందలేరు అందువలన ప్రస్తుతం భూమిఅంత టినికూడా ప్రభుత్వం వశపరచుకొని కో—ఆపరేటివు బేసిస్‌మీద వ్యవసాయము చేసుకొనేపద్ధతిని వెంటనే శాసనము తీసుకురావలసిందిగా కోరుతూ యింతటితో విరమిస్తున్నాను.

**Sri P. SUNDARAYYA**:— అధ్యక్షా! నేనీరోజు ఎక్కువకాలము తీసుకొనదలచుకోలేదు. శిస్తులను గురించి మాట్లాడవలసి వచ్చినప్పుడు అనేకమంది మాట్లాడినారు. నాదగ్గరకు లోగడ తాడిపత్రి తాలూకానుంచి 10 గ్రామాలవారు షుమారు 1284 మంది సంతకాలుచేసి, ఒకవినతిపత్రమును 10 రూ॥ శిస్తును మిన హాయింపు చేయవలసినదిగా రెవిన్యూ మంత్రిగారికి అందజేయవలెనని నన్ను కోరి నారు కనుక వారికి ఈశాసనసభలోనే అందజేసిన బాగుండునని తలంపుతో అంద జేయుచుంటిని.

తరువాత బీద ప్రజానీకమునకు ఇండ్లవిషయములో ప్రభుత్వము చేసిన పని ఏమనగా ఇదివరకు నుంచి అనగా 100 సం॥ నుంచి ప్రభుత్వ పోరంబోకులలో ఇండ్లుకట్టుకొని కాపురములు చేయుచుండగా, అప్పటినుంచియు పన్ను వసూలు చేయక ఇప్పుడు పన్నులు వసూలు చేయుచున్నారు. ఉదాహరణకు బెజవాడ తాలూకా చీమలపాడు గ్రామములో అటువంటి స్థలాలపైన ground rent కూడా వసూలు చేయకూడదని ఉత్తర్వులు ఉన్నప్పటికి ఇప్పుడు పన్నులు వసూలు చేయు చున్నారు ఇకజమీందారీ ప్రాంతములలో గ్రామములు చూచినప్పుడు అక్కడ ప్రజలు బాధపడుచున్నారు జమీందారుల నష్టపరిహారమునకు ప్రతి సం॥ కొంత సొమ్మును బడ్జెటులో కేటాయించడము జరుగుచున్నది గాని ఆ జమీందారీ ప్రాం తాలలో అక్కడి ప్రజలకు సౌకర్యము చేయవలెనన్న డబ్బులేదని చాలా ఆలస్యము చేయుచున్నారు. జమీందారీలలో రైతులకు పట్టాలు యిచ్చుటలేదు పైగా వాళ్ళకు penalties వేస్తున్నారు. అదీగాక Tribunals ను ప్రభుత్వమువారు వేశారు. ఆ Tribunal లో చాలాజాగు జరుగుచున్నది. ఒకవేళ ఆ Tribunals

జమీందారులకు వ్యతిరేకముగా తీర్పు ఇచ్చినచో మరల పై Tribunal కు లేక High Court కు appeal చేసుకుంటున్నారు ఈలోపల వేలకొలది ఎకరములను తమ స్వాధీనములో పెట్టుకొని దాని ఆదాయమును అనుభవించుచున్నారు. ఉదాహరణకు మునగాల జమీందారుకు 400 ఎకరములు తనకు చెల్లదని తీర్పు ఇచ్చినప్పటికి ఇప్పటికి ఆ ఆస్తిఅంతయు తన స్వాధీనములో నున్నది. అదేవిధముగా చల్లపల్లి జమీందారుకు లంకలు చెందవు అని తీర్పు ఇచ్చినప్పుడు ప్రభుత్వముస్వాధీనము చేసుకొనలేదు ఈవిధముగా పెద్దపెద్ద భూస్వాముల సమస్యవచ్చినప్పుడు High Court తీర్పులుగాని, Tribunals తీర్పులుగాని వర్తించుటలేదు. ఈవిధముగా బీదప్రజల సంగతిపై ప్రభుత్వము తగుశ్రద్ధ తీసుకొనడములేదు. పైగా కమిటీలు వేశామంటారు

భూసంస్కరణలు తీసుకురావాలంటున్నారు కాని అవి ఎప్పటికి వచ్చునో తెలియడములేదు కాంగ్రెసు మంత్రివర్గము 1947 April లో వచ్చినది అప్పటినుంచి భూసంస్కరణలు అమలు జరుగవలెనని ఆరంభించారు కానిఈనాడు 1955 పూర్తి అవుచున్నది ఇంతవరకు భూసంస్కరణలు స్వరూపము కాగితాలమీద రిపోర్టులమీద sub committee లలో ఉంటున్నది. కాని అమలులోకి రాలేదు. 10, 15 సం॥లనుంచి సాగుచేసుకొంటున్న రైతులను పొలములనుంచి వెళ్లగొట్టుచున్నారు. ఉదాహరణకు బంజరు భూములనుంచి రాజకీయబాధితులకు పొలములు ఇస్తున్నారు. మీపార్టీసభ్యులలో ఒకరు, రాజకీయ బాధితులు అన్నమాట కటువుగావున్నది అందువల్ల రాజకీయ యోధులు అనిపేరుపెట్టినారన్నారు రాజకీయబాధితులకు భూములు ఇచ్చేటప్పుడు తిండిలేక నానా అవస్థలు పడుచున్న ఆబాధితుల దగ్గరనుంచి పొలములు తీసుకొనవలసిన అవుసరమున్నదా? పెద్దపెద్ద భూస్వాములదగ్గరనుంచి, పెద్దరైతుల దగ్గరనుంచి భూములను తీసికొని వారికి (రాజకీయ బాధితులకు) యివ్వండికాని పేద ప్రజానీకము సాగుచేసుకుంటున్న వారిదగ్గరనుండి ఇచ్చుట మంచిదికాదని మనవి చేస్తున్నాను

చెఱువు లోతట్టుభూములనుంచికూడా రైతులను తొలగిస్తున్నారు నెల్లూరు జిల్లా, కొవ్వూరుతాలూకా స్వర్ణ కామయ్యగారు ఇచ్చిన కోతతీర్మానములో ఒకజాబితాగలదు షుమారు 10 వేలఎకరములను, 10, 15 సం॥లనుంచి సాగుచేసుకొంటున్న వ్యవసాయ కూలీలను భూములనుంచి తొలగించవలసినదిగా orders పంపినారు దేవాలయ భూములనుంచికూడా రైతులను వెళ్ళగొట్టుచున్నారు పెద్దపెద్ద భూస్వాములు trustee లుగా ఉండి దేవుని భూములను సాగుచేసి దానిని అనుభవిస్తున్నారు.

అడవి భూములనుగురించి అనేకమంది చెప్పారు. ఇంకా ముంపుభూములను తీసుకొనండి కొల్లేరు ముంపులో 40 వేలఎకరములు ఉన్నవి ఈముంపుభూములను రెండవ పంటకాలములో వ్యవసాయకూలీలకు యివ్వమంటే, ఇంజనుదారులకు పెద్దపెద్ద భూస్వాములకు యిస్తున్నారు పెద్ద భూస్వాములదగ్గర ఇంజనులు ఉండును నీరుతోడుకోగలరు అటువంటి సందర్భములలో వాళ్లకు పొలములివ్వడములో అర్థములేదు. కాబట్టి ప్రభుత్వమువారే ఇంజనులను పెట్టి నీరుతోడించి

నీటితీరువ తీసుకుంటున్నారు గనుక వ్యవసాయ కూలీలకు ఆ 40 వేల ఎకరములు యివ్వమని కోరుచున్నాను.

కౌలుభూములనుంచికూడా రైతులను వెళ్ళగొట్టుచున్నారు కౌలుదారీ చట్టము వచ్చునను భయముతో అనేకమంది రైతులను వెళ్ళగొట్టుచున్నారు

ఇంకా అప్పులు భూములు, వారికిపట్టాలు ఇవ్వరు తక్కావీఅప్పులు యిచ్చే వరకు joint భూములను విడదీయకుంటున్నారు గవర్నమెంటువారు తక్కావీ అప్పులను సకాలములో కట్టలేదని వేలముపేసి జమకట్టుకొనుటకు కూడా తయారగు చున్నారు.

ఈనాం భూముల విషయం తీసుకుంటే, సర్వీసు ఈనాం భూములు తీసుకున్నా, ఈనాం రైతులను రక్షించడానికి చట్టంలేదు వారు అప్పులు తెచ్చుకుంటే భూములు వ్రాయించుకుంటారు అవి చెల్లవు అని జిరాయితీ కవులు దస్తావేజు వ్రాసుకుంటే అన్యాక్రాంతం అవుతుంటే వాటినిగురించి ప్రభుత్వం ఏమీశ్రద్ధ తీసుకోడం లేదు. ఇంతటితో భూస్వాముల రథచక్రం ఆగిందా అంటే లేదు అడవీ ప్రాంతాల్లో వెనుకబడిన కోయ జాతి ప్రజల భూములను కూడా ఆక్రమించుకుంటున్నారు. 1917 లో ఒక చట్టం వున్నది కోయ ప్రజల భూములను ఎవరూ స్వాధీనం చేసుకోడానికి వీలులేదని. నాకు పోలవరం తాలూకా నుంచి ఒక జాబితా వచ్చింది, 32 గ్రామాల నుంచి 1072 ఎకరాల నుంచి 93 కోయ రైతుల భూములను బయట వారు ఆక్రమించు కున్నారు అని వచ్చింది ఎన్ని పిటీషన్లు ఎంత కాలం నుంచి పెట్టినా ప్రభుత్వం ఏమి చర్య తీసుకోవడం లేదని అన్నారు మంత్రిగారు ఈ లిస్టు ఎప్పుడైనా చూడడానికి వుంటుందని అందచేస్తున్నాను, దీనిని బట్టి చూస్తే ఏమి అర్థం అవుతోంది ? బంజరు భూములనుంచి, చెరువు లోతట్టు భూములనుంచి, దేవాలయ భూములనుంచి, జమీందారీ భూములనుంచి, అడవీ భూములనుంచి, ఈనాం భూములనుంచి, కవులు భూములనుంచి, అప్పుల భూములనుంచి ఎక్కడ చూసినా భూములనుంచి తొలగించే కార్యక్రమమే కనిపిస్తోంది దీనికి సమర్థనీయంగా మాత్రమే ప్రభుత్వం వున్నది. ఏ జమీందారు మీదనైనా ప్రభుత్వం 144 వ సెక్షను ఇచ్చిందా అంటే లేదు భూములు సాగుచేసుకునే పేద ప్రజానీకానికి వ్యతిరేకంగా నూజివీడులో దిగవల్లిలో అనేక ఖండ్రికలలో అనేక ప్రాంతాల్లో భూములనుంచి వారిని తొలగించే దానికి 144 వ సెక్షను జారిచేస్తున్నారు. భూముల సాగుచేసుకునే పేదలకు అనుకూలంగా భూస్వాముల దౌర్జన్యాన్ని అరికట్టడానికి 144 వ సెక్షను ఉపయోగించారా ? మలయప్పన్ అనే కలక్టరు తిరుచునాపల్లిలో భూస్వాములతో క్రిందామీదపడలేక ఉదయం నుంచి రాత్రి 9 గంటల వరకు రాజీ కుదర్చడానికి ప్రయత్నం చేసి భూస్వాముల మొండి తనానికి విసుగుచెంది పేద ప్రజానీకానికి ఏమి చెప్పారంటే గత సంవత్సరం మీరు సాగుచేసుకున్న భూములనే సాగుచేసుకోండి, మిమ్మలిని తొలగించడానికి ఎవరైనా వస్తే పోలీసు సహాయం ఇస్తాము అన్నారు మలయప్పన్ ప్రభుత్వ ఉద్యోగి అటువంటి వారు ఎంతమంది వుంటే అంత మంచిది అటువంటి ఉద్యోగులు వస్తే ప్రభుత్వం చిక్కులలో పెడుతుందని వారు రావడం లేదు. మేము ఏమి చెప్పినా మీరు నేర్చుకోదలుచుకోలేదు. పోనీ మీ పార్టీనుంచే అనేక మంది కమ్యూనిస్టులకు వ్యతిరేకులైన వారు

చెప్పారు. వారు చెప్పింద్రైనా నేర్చుకోండి, వారు చెప్పినా నేర్చుకోరు, ఎవరు చెప్పినా మీరు నేర్చుకోరని నాకు అర్థం అవుతోంది నేర్చుకోక పోవడమే కాదు వినుపించుకోడానికి కూడా తయారుగా లేరని తెలుస్తుంది. భూస్వాములకు అనుకూలంగా చేసేది అయితేనే మీకు మంచి పనిగా కనిపిస్తుంది. పేదలకు భూమిలేని వ్యవసాయ కూలీలకు ఏమిచేయాలన్నా మహా కంటకంగా వుంటుంది, విష ప్రాయంగా వుంటుంది గత 15 దినాలనుంచి శాసనసభను మేము చూస్తున్నాం కంఠ శోష చేసుకుని చెబుతున్నాం మీ పార్టీవాళ్లే చెబుతున్నారు బంజరు భూముల విషయంలో రాజకీయ బాధితుల పేరుపెట్టి సాగుచేసుకునే వాళ్లను తొలగించకూడదని అనేక మంది చెబుతున్నారు ప్రతిపర్యాయం మీరు ఇచ్చేసమాధానం ఏమిటి? ఎంత భూమివున్నా సరే ఒకప్పుడు జైలుకు వెళ్ళారు కాబట్టి వాళ్లకు ఇచ్చితీర వలసిందే? ఇచ్చితీరుతాం, ఆ భూములనుంచి మర్యాదగా తొలగకపోతే మాబలాన్ని ఉపయోగించి తొలగిస్తాము అంటున్నారు. 15 రోజులుగా చెబుతున్నారు ఇది ప్రజల ఎన్నుకున్న శాసనసభ ప్రజల అభిప్రాయాన్ని మీరు ఎంతగౌరవిస్తారో అని పదే పదే చెబుతున్నాను. మీరు వినుపించుకోకుండా మొండి పట్టుదలతో మీ భూస్వాముల లాభాల్కై బంజరు భూములనుంచి ఇదివరకే వ్యవసాయం చేసుకునే కూలీలను తొలగించ దలచుకుంటే అందువల్ల ప్రతిఫలానికి అంతకు మీదే బాధ్యత, మీరేకారకులు అని చెబుతున్నాను,

The Hon. Sri K. VENKATA RAO — ఏమీ భయంలేదు.

Sri P. SUNDARAYYA :— నాకు తెలుసు, మీకు ఏమి భయంలేదు, మీ వెనకాల 170 మంది శాసన సభ్యులున్నారని.

The Hon. Sri K. VENKATA RAO :—ఎలా వచ్చారు?

Sri P. SUNDARAYYA .—ఎలావచ్చారా? మీ దౌర్జన్యాలవల్ల, మీ అన్యాయాలవల్ల వచ్చారు ఎలావచ్చారని రెట్టిస్తే మీ దౌర్జన్యాల వల్లనని నేనూ చెప్పగలను.

The Hon. Sri K. VENKATA RAO .— సుందరయ్య గారి దౌర్జన్యాల విషయం——

Sri P. SUNDARAYYA .—సుందరయ్యగారి దౌర్జన్యం గురించి మాట్లాడాలంటే మాట్లాడండి. మీ పద్ధతులు అందరికి తెలుసు. మీరు ఎట్లావచ్చారో మీ సభ్యులే చెప్పారు. ఎన్నికలలో అనేక అబద్ధాలు చెప్పామని మీ వారే చెప్పారు. అబద్ధాలు చెప్పి రు. 10 లు శిస్తు మినహాయింపు చేయిస్తాం అని చెప్పి ఈ రోజున 170 మంది వచ్చారని ఈ రోజున వడ్డీతోసహా పన్నులు వేస్తామని అంటున్నారు. ఏ ప్రజలయితే ఒక పర్యాయం 1951 లో మీకు ఒక సారి బుద్ధి చెప్పారో ఆ ప్రజలే అచిరేకాలంగా మరొక పర్యాయం మీకు బుద్ధి చెబుతారని మనవి చేస్తున్నాను. మీకూ చెబుతారు; మాకు చెబుతారు. ఎవరు తప్పుచేస్తే వారికి చెబుతారు.

Mr. SPEAKER :—Order order.

The Hon. Sri K. VENKATA RAO :—'బుద్ధి' అంటే ఊరుకోడం ఎట్లా ?

Sri P. SUNDARAYYA :—మీరూ దేనికీ ఊరుకోవద్దు. మేమూ ఊరుకోము. అందుచేత పేద ప్రజలను భూములనుంచి తొలగించే కార్యక్రమం నుంచి విరమించుకోవాలని మరొక పర్యాయం కోరుతున్నాను.

The Hon. Sri K. CHANDRAMOULI :—అధ్యక్షా, ఈనాడు ప్రవేశపెట్టబడిన ఈ land revenue demand మీద గౌరవనీయులైన సభ్యులు 20 మంది మాట్లాడారు చాలా విషయాలు చెప్పారు. అన్ని విషయాలలో వారికి ఉన్న సంశయాలను తొలగించడానికి, లేక ఇప్పటి విధానంలో వున్న పద్ధతిని విస్పష్టంగా వివరించడానికి నాకు వున్న కాలంలో ప్రయత్నం చేస్తాను. మొదటి విషయం, land reforms గురించి ఈ ప్రభుత్వం ఏదో జాప్యం చేస్తోందని, తప్పించుకోడానికి వ్యవహారాలు నడుపుతోందని, ఏదో ఒక కమిటీ కళ్ల నీళ్లు తుడవడానికి వేసారని చెప్పడం చాలా హాస్యాస్పదమైన విషయం అని మనవి చేస్తున్నాను Land reforms విషయంలో మాట్లాడిన సభ్యులందరి కన్న మేము ఎక్కువ ఉత్సాహంగానే వున్నామని మనవి చేస్తున్నాను. కమిటీని ఎందుకు వేసారు అంటే కమిటీలు లేకుండా ఆలోచన లేకుండా ఏపని కాదు. కమిటీ లేకుండా ఆలోచన లేకుండా చేస్తే నిరంకుశత్వం అంటారు. రెండు విధాలా మాట్లాడడం న్యాయంకాదు మనం పెద్ద సంస్కరణ తీసుకోవలసి వున్నపుడు ఒక విషయాన్ని గురించి ఆలోచించాలంటే కమిటీని వేయాలి ఒక బిల్లు శాసనసభకు వచ్చినప్పుడు అవసరమయితే ఇక్కడ మాత్రం కమిటీని వేయమా ? ఎందుకు వేసావు అంటే మేము ఆలోచన లేకుండా గ్రుడ్డిగా ఎవరో ఒకరు చెప్పింది చేయాలనడమా? ఇక్కడ అనేక మంది పరస్పర విరుద్ధంగా కూడా మాట్లాడారు ఎవరిని standard గా తీసుకోవాలి ? ఊరికే ఆవేశంతో మాట్లాడితే అంత మంచిదికాదు. ప్రభుత్వం కూడా ఈ land reforms విషయంలో చాలా ఆదుర్దాగావుంది అందువల్ల కొంత ఓపికపట్టితే ఆ రిపోర్టు రాగానే చేయవలసింది చేస్తాము పిల్లలమర్రి వెంకటేశ్వర్లు గారు మార్చిలోపుగా వస్తే చాలా సంతోషము అన్నారు. కమిటీ రిపోర్టు రెండు, మూడు మాసాల్లో వస్తుంది ప్రభుత్వం ఆలోచన చాలా తొందరగా చేస్తుంది ఒక బిల్లు రూపంగా తేవడానికి మార్చిలోపుగా ప్రయత్నం చేస్తామని చెబుతున్నాను ఏ విషయం వచ్చినా భూస్వాముల రక్షణ, భాగ్యవంతుల రక్షణ, కాంగ్రెసు వారి ఉద్దేశ్యమైనట్లు, పేదవారిపై దయలేనట్లు కమ్యూనిస్టులు పేదలకొరకే పుట్టినట్లు కాంగ్రెస్ వారు భాగ్యవంతుల కొరకు పుట్టినట్లు మాట్లాడకూడదు. పేదలకు సహాయం చేసే విషయంలో కాంగ్రెసు పార్టీ ఈ పార్టీలేవీ పుట్టకముందునుంచి ఆలోచిస్తోంది, కృషిచేస్తోంది అయితే కాంగ్రెసు పార్టీకి కొన్నిసిద్ధాంతాలు, కొన్ని నియమాలు, కట్టుబాట్లు వున్నాయి. కట్టుబాట్లు లేకుండా నియమాలు లేకుండా సిద్ధాంతాలు లేకుండా ఎటుపడితే అటుచేసే విధానం కాంగ్రెసుపార్టీ అవలంబించదు. కేవలం ప్రతిపక్షంకూడ వారు పేదవారి పేరు తీసుకుని పేదవారిని ఉద్ధరిస్తున్నామనేటట్లు ఉపన్యాసాలు చెప్పడంవల్ల ఎక్కువగా వారిని రెచ్చగొట్టడానికి, ఆవేశపరచడానికి, వారెవరి

కైతే ఉపకారం చేయాలనుకున్నారో వారి అపకారానికి తోడ్పడతారని మాత్రం మనవిచేస్తున్నాను జమీందారీ విధానం విషయంలో జమీందారీవిధానం రద్దుపడాలని చెప్పి యిదివరకు కాంగ్రెసువారు, ప్రభుత్వంలో లేనప్పటినుంచీ కూడ, నిర్ణయం చేసినటువంటి విషయం. ఈవిషయంలో అందరూ అప్పుడు కావాలన్నారు. జమీందారీ విధానం రద్దుపడ్డది రద్దుపడినతరువాత వాటిని త్వరగా రైత్వారీ విధానం క్రిందికి తేవడానికి ప్రయత్నాలు జరిగినాయి ఈమధ్యలో కొన్నికొన్ని చిక్కులు లేవని అనను వాటిని పదేపదే ఎత్తి చిన్నచిన్న విషయాలుంటే చూపించి జరిగిన మేళ్లు చూపించకుండా అక్కడక్కడ జరుగుతున్న కొద్ది అపకారాలు మాత్రమే సూచిస్తూ యీప్రభుత్వం అపకారాలు చేయడానికే వున్నదని యీ ప్రభుత్వంవారు రోజూ అపకారాలే చేస్తున్నారని చెప్పడం న్యాయంకాదు. జమీందారీ విధానం రద్దుపరిచినపుడు, కొన్ని సంస్కరణలు తీసుకువచ్చినప్పుడు చిక్కులుంటాయి సక్రమంగా కట్టుబాటుతో సరైనవిధానంలోనికి తేవడానికి ప్రయత్నం చేసినపుడు మధ్యకాలంలో కొన్నిచిక్కులుండవని అనను కొంతమంది వ్యక్తులకు నష్టంలేకుండా ఏ సంస్కరణా రాదు. అది general గా చేసేటప్పుడు జనబాహుళ్యానికి ఎక్కువసౌకర్యం వుండేవిషయం చూడాలి. సర్వే, సెటిల్మెంటు జరగాలి. సర్వే, సెటిల్మెంటు వ్యవహారాల్లో ఒకభూమి హక్కు నిర్ణయించాలంటే సక్రమంగా ప్లానువేయాలి. సర్వేచేయాలి. నంబర్లువేయాలి. సక్రమంగా సెటిల్మెంటు చేయాలి దీనికి ఆలస్యం జరుగుతుంది ఈప్రభుత్వం వచ్చి ఎక్కువకాలం కాలేదు. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే ఇవన్నీ ఒకనాడే కావాలంటారు సభ్యులందరూ మేముకూడా సాధ్యమైనంత తొందరలో యీరైతుల హక్కులను settle చేస్తాం Survey Officers యొక్క batches ఎక్కువ చేశాము తరువాత ఈ సందర్భంలో ఒకవిషయం చెప్పాలి ట్రిబ్యునల్సు గురించి కొంతమంది గౌరవనీయులైన సభ్యులు ఒక్కడే ట్రిబ్యునల్ లో వుంటే చాల బాగుంటుంది అని, ముగ్గురుంటే జాప్యం జరుగుతుందని యిది అనవసరం అని అన్నారు మరి యిదిభూముల హక్కులకు సంబంధించిన విషయం ఇందులో జిల్లా జడ్జీగ్రేడుకు చెందినవారైన ఒకరు, ఒకసబ్ జడ్జి, మూడవవారు రెవిన్యూ డివిజనల్ ఆఫీసరువుంటారు. వారుభూములకు సంబంధించినవిషయంలో అనుభవమున్నవారు. లెక్కలను చక్కగాఅందించి తోడ్పడాలనే వుద్దేశంతో యిప్పుడు ముగ్గురు అనివేసియున్నాము ఇల్లాంటివే రెండు ట్రిబ్యునల్సు యిప్పుడున్నవి. ఈ విధానంవల్ల కలిగే ఆలస్యం తగ్గించడానికి యింకో ట్రిబ్యునలును వేయడానికి ప్రభుత్వం నిర్ణయించింది. ఇదికొంతమంది ఉద్యోగులకు చోటివ్వడానికే వేశారని చెప్పారు కొంతమంది గౌరవనీయులైన సభ్యులు నేనువ్రాసుకున్నాను వారుచెప్పిన విషయాలు కూడా. దీంట్లో అటువంటిదేమీలేదు. అతితొందరగా పనులుజరగాలని మీరందరూ కూడా ఎట్లా అనుకుంటారో మేముకూడా ఆదృష్టితోనే చాలతొందరగా జరపాలి అనేటటువంటి భావంతో పనులు జరుపుతున్నాము పోతేఒకటిరెండు విషయాల్లో ముఖ్యంగా చిత్తూరు జిల్లాలో, యితర ప్రాంతాల్లో ఎస్టేట్లు స్వాధీనం చేసుకున్నపుడు estate wells వున్నాయి. బావులవిషయం రామకృష్ణరాజుగారు, చిత్తూరు జిల్లాలోని గౌరవ సభ్యులు, రైతులు చాలమంది దీనినిగురించి ఆందోళనగా వున్నారని, వారు ప్రభుత్వానికి represent చేయమని చెప్పారని,

తెలియజేశారు ముఖ్యమంత్రి గోపాలరెడ్డిగారు తిరుపతిలో ఈవిషయమై కొంత
వరకు చెప్పారు తరువాత నేనువెళ్ళినపుడు నాకుకూడా కొంతమంది చెప్పారు
తరువాత యిప్పుడున్నటువంటి సభ్యులుకూడాచెప్పారు దానివల్ల నేప్రస్తుతం బావుల
క్రింద సాగవుతున్న భూములశిస్తులు మీరు వసూలుచేయవద్దని ఒక stay order
యిచ్చాము దీంట్లో బావులహక్కులు కొంతమంది వ్యక్తులవని ఒకఅభిప్రాయం
వున్నది ఆహక్కులు రైతులవనే భావానికి ఆధారాలు ఎక్కువగా వున్నాయని
కొంతమంది కారణాలుచూపించారు చూపించలేదని నేనుఅనను నేనుఅన్నీ విచా
రణచేయలేదు Stay order యిచ్చినందువల్ల రైతులకు నష్టంరాలేదు డబ్బువసూ
లు చేయవద్దన్నాము కొన్నిబావులక్రింద ముగ్గురు జాయింటుగా సాగుచేస్తు
న్నారు ముగ్గురిహక్కులు ఎట్లానిలబెట్టాలి, సాగుఎట్లాచేయాలి అనేవిషయం
కూడాఆలోచనచేయాలి అదిప్రస్తుతం ఆలోచనలో వున్నది సాధ్యమైనంత త్వ
రలో ఈవ్యవహారాన్ని పరిష్కరించి శిస్తువిషయం instalments లో వసూలు
చేసే వ్యవహారంకూడా గవర్నమెంటు ఆలోచనలో వున్నది. సాధ్యమైనంత
త్వరలో యీవ్యవహారం పరిష్కరించడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నది అని
మాత్రం మనవిచేస్తున్నాను Inam abolition వ్యవహారాల్లో కొన్నిచిక్కులు
వచ్చినాయనికూడా కొంతమంది సభ్యులు చెప్పారు.

దానినిగురించి యీప్రభుత్వం రావడంతోటే ఆలోచన జరిగింది మీరుఅంత
మదికూడా యిదివరకున్నటివంటి యీనాములలో రైతుల రక్షణ కోరకనిచెప్పి
గతప్రభుత్వంలో ఒక ఆర్డినెన్సు యివ్వడం జరిగింది, ఆరోజున మీరంతా కావలంటే.
ఆరక్షణ యివ్వడం, తరువాత దానిని ప్రెసిడెంటురూలు క్రింద చట్టంచేయ
డం జరిగింది రైతులకు యిబ్బందులు వున్నాయి ప్రతివ్యవహారానికి కో
ర్టులకు పోవలసివచ్చిందని, అనుభవం వల్ల ఆనాడున్న సభ్యులకు కొన్నివిషయాలు
తెలిసివచ్చినవి అందువల్ల ఇప్పుడు యీబిల్లుకు సంబంధించినంతవరకు చెబుతున్నా
ను. ఈఅసెంబ్లీ ఏర్పాటైన తరువాత ఒకసారి సమావేశమైనాం ఏవో కొన్ని
విషయాలు మాట్లాడినాం ఇప్పుడుబడ్జెటు సెషనులో ఏదీతేవడానికి వీలులేదాయె.
బిల్లు ఎప్పుడుతేవాలి, ఏదిసమయం అనిచూడకుండా విమర్శచేయడం మంచిది
కాదు. ఈలోపల మేముదేమయినా వూరుకున్నామా అనేవిషయం గమనిం
చండి ఇదివరకు ప్రకటనలు జరిగినాయి తీర్మానాలుజరిగినాయి. అవిబిల్లురూ
పంగావస్తున్నాయి కాబట్టి వేగిరపాటుతో విమర్శనచేస్తే దానివల్లచాలాచిక్కులు
న్నాయి. వెంకటేశ్వర్లుగారు ఎవరికైతే వుపకారం చేయాలనుకున్నారో వారికి
అపకారాలు జరుగుతాయని మరొకసారి మనవి చేస్తున్నాను. తరువాత
**taxation proposals** గురించి, కొంత నీటితీరువ ఎక్కువ చేయడం గురించి,
కొంతమంది సభ్యులు మాట్లాడారు ఇప్పుడు పన్నులు ఎక్కువచేస్తే కష్టమని
యీవిధంగా మాట్లాడారు నేనుకూడా డెల్టాప్రాంతంనుంచి వచ్చినటువంటి వా
డినే పన్నులు తీసివేయాలి ఏమీవుండకూడదు, ఎవరిమీదకూడా పన్నులుండకూ
డదని చెప్పడం చాలా తేలికైనది. Cheap popularity కావాలంటే చెప్పవచ్చు
కాని బాధ్యత నిర్వహించాలనుకున్నవారు, ప్రజలకుపకారం చేయాలనుకున్నవారు.

Sri P. SUNDARAYYA :—అచౌకబారు పలుకుబడి సంపాదించుకోవాల
నేనా ఎన్నికలముందు మీపార్టీవారు చెప్పింది?

19th July 1955]

The Hon Sri K. CHANDRAMOULI —చౌకబారు పలుకబడిమాకు అక్కరలేదు మాకునిర్మాణవంతమైన కార్యక్రమం వున్నది ప్రజలకు ఉపకారాలు చేయాలనికొన్ని programme లు వేసుకున్నాం కొన్నికార్యక్రమాలున్నవి ఆకార్యక్రమాలక్రింద కొంత పన్నుల రూపంగా రావాలి ప్రజలుశ్రమరూపంగా యివ్వండి అంటే వెట్టిచాకిరీ చేయిస్తున్నారు అంటారు వెట్టిచాకిరికాదు-ప్రేమతోనే చేయమంటున్నాం ఈదేశం చాలా బీదదేశం అనిఒకవంక అంటున్నాం చాలమంది గౌరవసభ్యులు మాగాణీ భూములకు బుడమేరు ముంపుపోవాలని, మురుగులు పోవాలని, సాగుసౌకర్యాలు కావాలని అంటున్నారు ఇవన్నీ కలగాలంటే ఒకస్థితిలో కొంతవరకైనా పన్నులు వేయకతప్పదు

పన్నువేయాలి వేయకుండా మీరందరు సౌకర్యాలు కలుగవలెనంటే అవికలగడం అసంభవం నేను ఇదివరకు కూడ మొదట ఒకప్పుడు నా ఉపన్యాసంలో పోయిన అసెంబ్లీలో స్పష్టంగా చెప్పాను ఈ విషయం ప్రతి పేదవాడి దగ్గరనుంచి కూడ దమ్మిడీ పన్ను అయినా సరే, వసూలు చేయాలి భాగ్యవంతుల మీద ఎక్కువ graded taxes వేసే దానికి నాకు అభ్యంతరం లేదు అది నేను వద్దనడం లేదు అంతేకాని అసలు పన్నులు వేయనక్కర లేదంటే పనులు జరగడం కష్టం మెట్ట ప్రాంతాల వారంతా ఏమీలేకుండా బాధలు పడుతున్నారు, క్షామానికి గురి అవుతున్నారు, మాగాణి ప్రాంతం వారు కొంత సౌకర్యంలో ఉన్నారని ఒకవంక వాదిస్తారు రెండవ వంక మాగాణి వారిపై ఏదైనా పన్నువేస్తే, ఆమెట్టవారే మళ్లావచ్చి ఈ పన్నులు వేయడం అన్యాయం, అది అంతా వేయబాకండి అని చెప్పుతూ ఉంటే ఇది న్యాయం కాదని నేను చెపుతున్నాను ఇటువంటి విషయాలు వచ్చినపుడు అన్నిప్రక్కల చక్కగా ఆలోచించి సక్రమమైన నిర్ణయానికి రావడానికి, ఎక్కువ డబ్బు రావడానికి సౌకర్యాలు చూపిస్తే,—వెంకటేశ్వర్లు వంటివారు మంచి సౌకర్యాలు చూపిస్తే—మేము వాటిని ఒప్పుకోకుండా పోము వాటిని చక్కగా హృదయపూర్వకంగా ఆమోదించి వాటిని అమలుపెట్టడానికి ప్రయత్నం చేస్తామని మనవిచేస్తున్నాను. తరువాత ఇంకొక విషయం ''మైనరు ఇరిగేషన్ పరిపాలన గురించి కొంత విమర్శ వచ్చింది''. ఇది అంతా ఎందుకు, వాండ్లకేమీ technical knowledge లేదే, technical knowledge లేని వారిని పెట్టడం ఎందుకు, లేక P. W. Dept. క్రిందే ఉంచరాదా, వారంతా technical knowledge ఉన్నవారేకదా, అని చెప్పారు. అదే కారణం వల్ల minor irrigation వచ్చిందని నేను మనవిచేస్తున్నాను. P. W. D వారు ఎక్కువ highly technical knowledge గలవారు. పెద్ద పెద్దస్కీములు వేయడానికి పనికివస్తారు ఒకచెరువు రిపేరుచేయాలంటే P.W D. వారి క్రింద పెట్టితే వారి ఆలోచనతోనే సరిపోతుంది త్వరగా పని జరుగవలెనంటే, చిన్న చెరువులకు, మరమ్మత్తులకు, ఒక చిన్న కాలువ మరమ్మతుకు రెవిన్యూ డిపార్టుమెంటు వారు తొందరగా చర్య తీసుకుంటారు Irrigation శాఖ క్రింద మరికొంతమంది overseers ఉంటున్నారు ఇపుడు కొంతమందిని ఎక్కువగా వేశారు. Estate area లో, చెరువులు అన్ని చాలా కాలమునుంచి neglect చేయబడ్డాయి. వాటిని మరమ్మతు చేయడానికి ఈ ఏర్పాట్లు చేయబడ్డాయి. అందువల్ల ఈ చిన్నచిన్న వాగులకు, చిన్నచిన్న Dam లు కట్టడానికి,

పెద్ద highly technical knowledge గల people ను వేయవలెననే వాదన సమంజసమైనది కాదని నేను మనవి చేస్తున్నాను పోతే project lands ను ఎందుకు వేలం వేస్తారన్నమాట గౌరవనీయులగు సభ్యులు కొందరు చెప్పారు ఇదివరకే ప్రభుత్వం తరఫున మాఅభిప్రాయం చెప్పాము ఈ భూములను వేలం వేయటంలేదు వేలం అనేమాట ఎక్కడనుంచి తెచ్చారో, దానిని పదేపదే వాడుతున్నారు ఒక project కట్టేటప్పుడు దానిక్రింద కొంతభూమి సౌకర్యంపొంది, ఎక్కువ రక్షణపొంది నీటివసతి పొందుతూవున్నప్పుడు ఆభూమికి సరసమైన విలువకట్టి వాయిదాలమీద డబ్బుతీసుకొంటామని చెప్పాముగాని వేలాలువేస్తామని ఎక్కడా చెప్పలేదు అందువల్ల ఈభూముల విషయంలో, ఇటువంటి సౌకర్యాలు కలిగేదాంట్లో కూడా ఏమిఇవ్వకుండ ఊరకనే ఇవ్వండి, అంతాఊరకనే పంచిపెట్టండి, అంటే అదిన్యాయంకాదు

ఇంకొక విషయం ఇదేవిధంగా నీటి తీరువ తగ్గించవలసినదిగ కొంతమంది సభ్యులు కూడిచెప్పారు. ఈవిషయంకూడా ప్రభుత్వదృష్టిలో ఉంది ప్రభుత్వ ఆలోచనలోకూడ ఉందనిమాత్రం మనవి చేస్తున్నాను.

Political sufferers కు బంజరు భూములు ఇచ్చేవిషయం చివరకు చెప్పుదామని అనుకొన్నాను. 18వ నంబరు ఫారములవిషయంలో చాలాగ్రామాలలో, రైతులు అమాయకంగా ఉండటంవల్ల, ఈఫారాలలో ఏమివున్నదో తెలియదు. ఏమి పన్నులు కట్టుతున్నారో తెలియదు. ఇదిఅంతా చూడవలసిందని చెప్పారు. ఈ మధ్య గుంటూరులో కలెక్టర్ల conference పెట్టినప్పుడు, దీనిని గురించి ఆలోచనలు చేశాము. 18 వ నంబరు ఫారంకూడ చాలా చిక్కులతో కూడినటువంటిదిగ ఉన్నది దానిని ఏదైనా simplyfy చేసి దానిని ఇంకాతక్కువచేసి సాధ్యమైనంతవరకు రైతులకు కావలసినటువంటి information అంతాకూడా దానిలో ఉంచి, సరిచేయవలసింఏని చెప్పి తగిన instructions కూడ ఇవ్వబడినవి తరువాత ఈలోపల, "pending the issue of the simplified form receipts should be issued in the revised form No. 18 to the ryots" అనిచెప్పికూడా అక్కడతీర్మానం చేశాం కాబట్టి ఇకమీద అటువంటిది ఏమైనా జరిగేటట్లయితే వాటిని ప్రభుత్వ దృష్టికితెస్తే తప్పకుండా ఆలోచనచేస్తాము

తరువాత ఇంకొకవిషయం మనవిచేసి నాఉపన్యాసం ముగిస్తాను. ఈబంజరు భూముల విషయం ఎప్పుడుబట్టితే అప్పుడు, రాజకీయ బాధితులకు భూములు ఇచ్చేటటువంటి విధానంలో ఒకపార్టీ పక్షపాతంతో చేస్తున్నారనిగాని లేకపోతే, కొంతమందికి సౌకర్యాలు కలుగచేయడానికి, ఈదృష్టితో చేశారనిగాని అనుకోవద్దని ఇదివరకే పదేపదే గౌరవసభ్యులందరకు చెప్పాను. ఈసమస్య కేవలం ఒకజాతీయ దృష్టితోచూచిన సమస్యతప్ప ఒక రాజకీయ పార్టీ దృష్టితోగాని లేక ఏదో కొద్దిమంది వారి బంధువులనో, అటువంటి వారిని చూచిచేసేటటువంటి సమస్యకాదు. అంతా ఆలోచిస్తే రాజకీయ బాధితులు ఎంతమంది ఉన్నారు? వాండ్లకు ఎంతభూమి ఇస్తున్నాము? కేవలం రాజకీయ బాధితులకు ఇచ్చినటువంటి భూములలో భూములు లేనివారనే పేరుతో, ఇతరులను ప్రవేశపెట్టడం ఎట్లా న్యాయం? భూమిలేనివారికే భూమి ఇస్తే పదిమందివచ్చి మళ్ళీ అక్కడే

తగాదా పెట్టుతారు. అటువంటి కేసులుకూడ చాలాఉన్నాయి. ఈరాజకీయ బాధితులలో ఉన్నవారికి బంజరుభూములు ఇవ్వలేదు దానినిబట్టి మీరు చూడ వచ్చును. భూమిలేని వ్యవసాయదారులకు పట్టాలు ఇవ్వడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి చాలభాగం ఇదివరకే పట్టాలు ఇవ్వబడ్డాయి అందువల్ల కాంగ్రెసు ప్రభుత్వాలుగాని కాంగ్రెసు పార్టీగాని, అక్కడ పేదవాండ్ల నోళ్ళు కొట్టి ఏభాగ్యవంతులకో కట్టిపెట్టాలని చెప్పి, భాగ్యవంతుల భూములు తీసుకోవటం లేదని చాలారిమార్కులు వచ్చాయి. అక్రమంగా భూమి ఆక్రమించుకొన్నట్టి భాగ్యవంతుల వివరాలు ఇవ్వండి తప్పకుండా ఆవిషయాలలో చర్యతీసుకోటానికి ప్రభుత్వంఎప్పుడూ వెనుకంజవేయదు. అంతేగాని ఊరక generalise చేస్తే ఏమి ప్రయోజనం? అక్రమంగా ఆక్రమించుకొన్నవాండ్లు, తమ పట్టాభూములు కాకుండా బంజరుభూములు ఆక్రమించుకున్నటువంటి భాగ్యవంతులు ఎంతమంది ఉన్నారోచెప్పండి

**Sri P. SUNDARAYYA** — గ్రామ గ్రామాన ఉన్నారు. గ్రామ గ్రామాన భూస్వాములు ప్రక్కన ఉన్న శివాయజమ భూములను ఆక్రమించు కొన్న ఉదాహరణలు మీరెవిన్యూ డిపార్టుమెంటుకే మాకన్నఎక్కువ తెలుసు అన్న సంగతి మీకు తెలుసును.

**The Hon. Sri K. CHANDRAMOULI** :—రెవిన్యూ డిపార్టుమెంటుకు తెలుసును. గ్రామ గ్రామాన రైతుల భూముల మధ్య ఎక్కడైనా ఉంటే ఒక ఎకరంవరకు మార్కెటు రేటుకు ఆ రైతుకే ఇవ్వమని గాని, ఊరికే ఇవ్వమనిగాని, అక్రమంగా ఆక్రమించు కోమనిగాని, ఆపైన ఉన్న భూములను ఆక్రమించు కోమనిగాని ఎక్కడలేదు ఇదివరకుఆర్డర్సు లేవు. గౌరవనీయులగు సభ్యులందరికి కూడా తెలుసును. అంతర్వేదీలో ఏదో 650 ఎకరాలు ఉన్నాయి, ఆ విషయం ముందు ఆలోచించ మంటున్నారు గౌరవసభ్యులు. అందువల్ల ఆ విషయములు కూడా ఆలోచించ వచ్చును

ఎక్కడైనా భూములుఉంటే, వాటిని భాగ్యవంతులు అక్రమంగా ఆక్రమించకుండా, ఏదో తమ భూములకు ఇబ్బంది లేకుండా ఒక ఎకరంలోపుగా ఉండేది తప్ప, తక్కింది ఏదైనాఉంటే, దాన్ని తీసివేయడానికి ప్రభుత్వము ఎప్పటికి వెనుకంజ వేయదని చెపుతున్నాను ఈ విషయాలన్నీ ప్రభుత్వముయొక్క ఆలోచనలో ఉన్నాయి కనుక కేవలం ఊరికే పదే పదే పేదవాళ్లనిచెప్పిఇది అది అనిఏవో రెచ్చగొట్టేటటువంటి మాటలుచెప్పి ఈవిధంగా మరింత పేదవాళ్లకు అపకారం చేయడానికి మీరు తలపెట్టకుండా ఏదైనా సక్రమమైనపథకంగాని సక్రమమైన విధానంగాని సూచిస్తే ప్రభుత్వం కూడా బీదవాళ్లకు సహాయము చేయడానికి తప్పక కృషిచేస్తుందని మనవి చేస్తున్నాను ఈనాడు గౌరవసభ్యులు చెప్పిన విషయాలలో దేనికైన సమాధానము పొరబాటువలన రాలేకపోయినట్లయితే, ఆ విషయాలు ప్రభుత్వదృష్టికి తీసుకొనివస్తే అవి న్యాయంగా ఉన్నంతవరకు, సక్రమంగా ఉన్నంతవరకు, తీసుకోబడుతవి

... తరువాత దేవాలయాల భూములు గురించి, ఇవన్నీ co-operative societies కే ఇవ్వాలి. ఎవరు సాగు చేయకూడదు అని చెప్పారు, దేవాలయాల

భూములు co-operative societies కు ఇవ్వకూడదని ఎవరు చెప్పడంలేదు. అయితే, ఇవన్నీ బంజరు భూములుగా ఉంటున్నాయని, వీటివల్ల ఆదాయం రావడంలేదని మీరే చెప్పుతున్నారుగా! కాని వాటిని వేలం వేస్తే కొంచెము డబ్బు వస్తూఉంటుంది దేవాలయాలకు కూడా కొంచెం కావాలి సొసైటీలకు ఇవ్వకూడదని మేము అనలేదు. సాధ్యమైనంతవరకు, సొసైటీలు ఎక్కడైతే బాగా పనిచేస్తున్నవో, అక్కడ వాటికే ఇస్తున్నాము భూములు అభివృద్ధిలోకి రావాలి. సాగులోకి రావాలి అనేటటువంటిదే మా ఉద్దేశ్యము. అయితే ఈ విషయంలో కమ్యూనిస్టు సభ్యులకుకూడా దేవాలయాలమీద ఇంత అభిమానం ఉంటే ఈ దేవాలయాల అభివృద్ధికి ఇంకా ఎక్కువశ్రద్ధతో మేము కృషి చేయడానికి సిద్ధంగా ఉన్నాము. గౌరవసభ్యులు అందరు ఇచ్చినటువంటి సలహాలలో అంగీకరించ దగినవి ఏమైన ఉంటే, వాటిని అమలులో పెట్టడానికి ప్రభుత్వము కృషిచేస్తుంది కనుక గౌరవసభ్యులు తమ cut motions ను withdraw చేసుకోవలసిందని కోరుతున్నాను. (Interruption) జమీందార్లు ఇదివరకే వసూలు చేస్తున్న వాటి విషయంలో అటువంటిచోట్ల వాటికి నష్టపరిహారంగా కొంతవరకు తగ్గిస్తూనే ఉన్నాము.

Sri PILLALAMARRI VENKATESWARLU :—On a point of information, Sir, ఇప్పుడు మంత్రిగారు చెప్పుతూ, ఏదో జమీందారీ అబాలిషన్ ఆక్టు గురించి ఇదిచేస్తాము, అది చేస్తామని చెప్పారు మేము స్పష్టంగా నాలుగు సూచనలు చేశాము అందులో ముఖ్యంగా భవనాల విషయంలో ఆ Act లో కొన్ని defects ఉన్నాయి, దాన్నిగురించి ఆ Act లో కొద్దిగా మాటలు సవరిస్తే సరిపోతుంది గవర్నమెంటుకుకూడ కావలసినన్ని భవనాలు వస్తాయని చెప్పాము. అదేవిధముగా స్వంత కమతము home farms విషయంలో కొన్ని defects point out చేశాము. అట్లాంటి defects సర్దుబాటు చేయడానికి ప్రభుత్వము వెంటనే ఏదైనా బిల్లు తీసుకురావడానికి ఆలోచిస్తున్నది.

The Hon. Sri K. CHANDRAMOULI :—ఏవైనా లోపాలు వుంటే సర్దుబాటు చేయడం జరుగుతూనే వుంటుంది వాటికి amendments వస్తూనే ఉంటాయి. ఈనాముల విషయంలోగాని, estates విషయంలోగాని సవరణలు వస్తూనేఉంటాయి రాకుండా ఎందుకు ఉంటాయి?

Sri PILLALAMARRI VENKATESWARLU :—ఆ defects ఎందుకుఉన్నాయో చెప్పుతూ, వాటిని సర్దుబాటు చేస్తారా అని అడుగుతున్నాను

The Hon. Sri K. CHANDRAMOULI :—ఆ సందేహం కలగడమే అన్యాయం.

Mr. SPEAKER: Now the discussion is closed. What about the amendments, Mr. Sundarayya?

Sri P. SUNDARAYYA: 29, 50, ఈరెండు అమెండుమెంట్సును మాత్రం press చేస్తున్నాము. వీటిలో divisions కోరుతున్నాము అంటే, voice వోటు అయిన తరువాత సభ్యులను నిలబడమని చెప్పి లెక్కపెట్టితే చాలును.

Mr. SPEAKER May I take it that the others have withdrawn their amendments with the permission of the House.

(Leave was given by the House)

The other amendments, excepting 29 and 50, are withdrawn, with the leave of the House

Mr. SPEAKER I shall now put the cut motion of Sri P Sundarayya to the vote of the House The question is

> To reduce the allotment of Rs. 72,19,000 for land Revenue by Rs 100

భూమిపరిమితినిబట్టి 10 రూపాయిలలోపు శిస్తును మినహాయించి, అంతకు మించిన భూమి శిస్తులు కట్టే కుటుంబాలమీద, వారి, వారికున్న భూమిపరిమితిని బట్టి గ్రేడుపన్ను విధించకుండా నీటితీరువను అందరిమీద ఒకేదామాషాన పెంచడానికి ప్రభుత్వము నిర్ణయించనందున

The motion was declared lost. Sri P Sundarayya demanded a poll

Mr. SPEAKER I shall adopt what I suggested yesterday. I shall ask all those who are in favour of the motion to stand up in their seats, let the votes be counted and then I shall ask all those who are against the motion to stand up in their seats, and let the votes be counted

Sri P SUNDARAYYA. I have no objection.

A poll was taken and the result was Ayes 20, Noes 80 and the motion was lost.

Mr. SPEAKER: I shall now put the cut motion of Sri C V. Somayajulu (item No. 50) to the vote of the House. The question is

> To reduce the allotment of Rs 72,19,000 for Land Revenue by Rs. 100.
>
> (to discuss the feudalistic tendency of the Government in having decided to stop the distribution of banjar lands, free of cost, revoking the unanimous resolution passed by the previous Assembly.)

Almost the same number of Members stood up in favour of the motion and almost the same number against the motion.

Ayes 20, Noes 80.

The motion was lost.

Mr. SPEAKER: I shall now put the main Demand to the vote of the House The question is.

> "That Government be granted a sum not exceeding Rs. 72,19,000 under Demand No. I-Land Revenue."

The motion was carried and the Grant made.

Mr. SPEAKER: The House now stands adjourned to-morrow till 11 A. M

The House then adjourned.